ol. X
o. 6

23rd July, 1976.
(Friday)
1 Sravan, 1898 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | | PAGES |
|---|---|---|
| ral Answers to Questions | .. | 427 |
| ritten Answers to Questions (Starred). | .. | 450 |
| atters under Rule 329 : | | |
| re : 1. Death of four persons due to roof fall in Kalyani Khani, Bellampalli, on 17-7-1976. | .. | 451 |
| 2. Moratorium on loans taken by the village poor. | .. | 452 |
| alling attention to matters of urgent public importance : | | |
| re : 1. Removal of Houses belonging to Pitchigunta Community at Kattubadipalem village of Kovur Taluk, Nellore District on 17-7-1976. | .. | 454 |
| 2. Large number of failures in re-examination conducted for the Intermediate students of Rayalaseema region. | .. | 454 |
| apers laid on the Table: | | |
| 1. Notification amending the A. P. General Sales Tax Rules. | .. | 457 |
| 2. Notification amending the A. P. Entertainments Tax Rules. | .. | 457 |
| 3. Notifications issued in G.O. Ms. No. 620, Labour, Employment and Technical Education (S) Department, dated 28-6-1976 and G O. Ms. No. 621, Labour, Employment and Technical Education (S) Department, dated 28-6-1976. | .. | 457 |
| 4. Notifications issued in G. O. Ms. No. 469, Ind. & Com. dated 26-5-1976 and G. O. Ms. No, 470, Ind. & Com., dated 27-5-1976. | .. | 457 |


[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH.
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1978

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| *Speaker:* | Sri R. Dasaratharama Reddy |
| *Deputy Secretary:* | Sri Syed Rahmat Ali |
| *Panel of Chairmen:* | 1. Smt. T.E.S. Ananda Bai<br>2. Sri Gamago<br>3. Sri Y. Venkata Rao<br>4. Sri N. Venkata Ratnam<br>5. Sri M. Nagi Reddy<br>6. Dr. B. Kalavathi |
| *Secretary:* | Sri G. Ramachandra Naidu |
| *Deputy Secretaries:* | 1. Sri E. Sadasiva Reddy<br>2. Sri D.L. Narasimham |
| *Assistant Secretaries:* | 1. Sri M. Ramanadha Sastry<br>2. Sri S. Purnananda Sastry<br>3. Sri K. Satyanarayana Rao<br>4. Sri R.N. Sarma<br>5. Sri K. Kutumba Rao<br>6. Sri Md. Ghouse Khan<br>7. Sri T. L. Balaram<br>8. Sri M. Viswanatham |
| *Chief Reporter:* | Sri Habeeb Abdur Rahman |

CONTENTS (Contd.)


| | | PAGES |
|---|---|---|
| Presentation of the Report of the House Committee on the Girijan Cooperative Corporation. | .. | 457 |
| Motion under Rule 187: | | |
| re: Leave of absence to Sri Shafi-ur-Rahman, M.L.A. | .. | 458 |
| Announcement: | | |
| re: Time fixed for the receipt of Amendments to certain Bills. | .. | 458 |
| Government Bills: | | |
| 1. The A.P. (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1976. | .. | 459 |
| 2. The A.P. Marriages Validation (Repeal) Bill, 1975. | .. | 459 |
| Statutory Resolution disapproving the A. P. Gram Panchayats (Amendment) Ordinance, 1976. | .. | 459 |
| Government Bill: | | |
| 3. The A.P. Gram Panchayats (Second Amendment) Bill, 1976. | .. | 460 |
| Statutory Resolution disapproving the A.P. University Acts (Supplementary) Amendment Ordinance, 1976. | .. | 469 |
| Government Bill: | | |
| 4. The A. P. University Acts (Supplementary) Amendment Bill, 1976. | .. | 469 |
| Statutory resolution disapproving the A. P. Agricultural University (Second Amendment) Ordinance, 1976. | .. | 473 |
| Government Bill: | | |
| 5. The A. P. Agricultural University (Second Amendment) Bill, 1976 | .. | 474 |
| Non-Official Resolutions: | | |
| 1. Recommending the Government to take over and run Orphanages in the State. | .. | 476 |
| 2. Recommending the Government to extend all concessions to the Neo-Budhists on par with the Scheduled Castes. | .. | 492 |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Sixth day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 23rd July, 1976

The House met at half-past Eight of the Clock

( Mr. Speaker in the Chair )

### ORAL ANSWERS TO QUESTIONS

(Question No. 76 was not put. Answer printed as written answer after starred questions)

### Funds advanced by the Managing Director of Singareni Collieries for the Construction of Staff Quarters

77—

*7737 (E) Q.—Sri Nallapareddy Sreenivasul Reddi (Gudur):— Will the Minister for Industries be pleased to state :

(a) whether the Managing Director of Singareni Collieries has advanced three lakhs of rupees to an architect in regard to construction works of tourism complex and staff quarters before the work undertaken :

(b) whether any special audit will be conducted regarding the wasteful expenditure, advances etc., in Singareni Collieries,

(c) how many air condition plants, coolers (both air and water coolers) and dining tables were purchased since 1-1-1972, and

(d) whether it is fact that several crores of rupees of loan advanced by the Central Government has been spent on unproductive items ?

The Minister for Industries (Sri P. Basi Reddy) :—(a) No Sir. An amount of Rs. 1 lakh was paid as part payment to an Architect for the preparation of a Master Plan for Manguru Project, included service buildings, quarters for workers and staff, hospitals etc.

*An asterisk before the name indicates confirmation by the Member.

(b) No Sir,

(c) :

| | 1972 | 1973 | 1974 | 1975 | Total |
|---|---|---|---|---|---|
| Airconditioners | 2 | 4 | 12 | 31 | 49 |
| Air Coolers | .. | .. | .. | 17 | 17 |
| Water Coolers | .. | .. | .. | 27 | 27 |
| Dining Tables | .. | .. | .. | 1 | 1 |
| | 2 | 4 | 12 | 76 | 94 |

(d) No Sir,

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు ఇన్ని ఎయిర్ కూలర్స్, ఎయిర్ కండిషన్ ప్లాంట్సు తీసుకున్నారంటే వృధాగా ఖర్చుపెట్టడం కాదా? అది న్యాయంగా ఉందా? కాబట్టి దీనిపైన స్పెషల్ ఆడిట్ కండక్టు చేయించడమో లేక ఒక హౌసు కమిటీని వేసి ఎంక్వయిరీ చేయించడమో చేస్తారా?

శ్రీ పి. బసిరెడ్డి :—స్పెషల్ అడిట్ అనవసరం. ఇదంతా బోర్డువారు అంగీకరించారు. బోర్డులో సెంట్రల్ ఆఫీసర్సు 5గురు, మనవారు 6గురు ఉన్నారు. It is a small kingdam by itself having a number of hospitals, guest houses, etc. So, I think the number purchased is not excessive at all.

Sri A. Sreeramulu (Eluru) :— The hon. Minister himself is admitting that this is a small kingdom. In this kingdom we want to know who are the kings and how these 49 air-conditioners are being utilised and also 13 coolers and 27 water-coolers. The whole thing comes to 60 or 70 cooling equipment. Where are these things installed and for what purpose?

శ్రీ జె. వెంగళరావు :— సింగరేణి కాలరీసు 4, 5 చోట్ల ఉంది. It a very big company employing 50.000 employees. It has 10 guest houses. ప్రొడక్షను చూడండి. ఈ లెక్కలు వేయబోకండి. On production side it is one year ahead of the schedule of the Government of India.

Sri A. Sreeramulu :—We may appropriate and congratulate the management for greater production. At the same time it is absolutely essential that we should ensure economy coupled with efficiency. Economy cannot be ignored. At this rate there are five lakh Government employees and if govenment should adopt this system, thousands of air-conditioners will have to be provided. We must see how the Government is economically managing and how the Corporations and Companies have become extravagant. I think therefore, the hon, Minister sub-consciously feels this is a kingdom.

Sri P. Basireddy :—The hon. Member cannot take it literally. When I said; 'A small kingdom', I meant there are more than 50,000 workers, a number of guest houses, hospitals, educational institution and all that.

Sri C.V.K. Rao (Kakinada) :—who is the king of that kingdom' Sir ?

Sri P. Basireddy :— I have been reapeatedly saying that the hon. members cannot take it literally. When I say 'small kingdom' I mean it is a big organisation.

Sri A. Sreeramulu :—Metaphorically we are taking and consider that the Managing Director is the king of that kingdom.

Sri P. Basi Reddy :—If you want to know that way, the Board is the king of that kingdam.

శ్రీ సి.హెచ్. కాశయ్య (పాల్వంచ) :— అధ్యక్షా సింగరేణి కాలరీస్ పెద్ద ఆర్గనైజేషను. అందులో చాలా ఎమినెంటు ఇంజనీర్సు ఉన్నప్పుడు ఆర్కిటెక్ట్సుమీద మొత్తం 3 లక్షల రూ.లు ఖర్చుపెట్టారు. అది ఎందుకు ఖర్చు పెట్టవలసి వచ్చింది ? ఇంజనీర్సు ఆ మాత్రం ప్లాన్సు తయారు చేసుకోలేరా ? 1971-72, 1972-73 సంవత్సరాలలో లేనటువంటి అవసరం ఈ ఎయిర్ కండిషన్సు, ఎయిర్ కూలర్సు, రిఫ్రిజరేటర్సు అవసరం 1974-75, 1975-76 సంవత్సరాలలో ఎందుకు ప్రత్యేకంగా కలిగింది ?
అదనంగా పెరిగిన గెస్టు హౌసులు ఏమీలేవు. ఉన్నటువంటి రైటర్ బస్తీ అనేగెస్టు హౌసును మూసివేయడం జరిగింది. అందువల్ల వాటి అవసరమేమిటి ? తరువాత ఇంజనీర్సు ఉండగా ఆ ప్లానులు తయారు చేయడానికి మొత్తం 3 లక్షలు ఎందుకు ఖర్చు పెట్టవలసి వచ్చింది ?

శ్రీ పి. బసిరెడ్డి :— అక్కడికి చాలామంది వస్తూ ఉంటారు. వారికి చాలా గెస్టు హౌసులు ఉన్నాయి. ఎక్స్టెన్షన్ ప్రోగ్రాం తీసుకున్న తరువాత వర్కర్సు ఎక్కువ అయ్యారు. ఇదివరకు 30 వేల వర్కర్సు ఉండేవారు. ఇప్పుడు 50 వేల వర్కర్సు అయినారు. వారికి కావలసిన అవసరాలు ఏర్పాటు చేయడం అవసరం because they are all engaged in hazardous task. తరువాత ఒక టూరిజం కాంప్లెక్సు అక్కడ ఏర్పాటు చేసారు. అందులో architects were engaged to draw up a master plan for workers' staff quarters, hospital buildings, school buildings, guest houses and administrative of fices of the project at Manguru. So, it is not as if the architect has been engaged for nothing.

శ్రీ సి.హెచ్. కాశయ్య :— 50 వేల మంది కార్మికులున్న మాట వాస్తవం. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఉత్పత్తి బాగా పెరిగిన మాట వాస్తవం దానికి మేనేజిమెంటు వారిని అభినందిస్తున్నాము. దానికి తోడ్పడినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా అభినందిస్తున్నాము ఈ దుబారా ఖర్చు విషయములో గెస్టు హౌసులు పెరిగాయనే విషయం వాస్తవం కాదు. నాకు తెలిసినంతవరకు కొత్తగూడెంలో అంతకు ముందు ఉన్నటువంటి 3 గెస్టు హౌసులలో 2 గెస్టు హౌసులను రద్దు చేయడం జరిగింది.

రైటర్‌బస్తీ గెస్టు హౌసును రద్దు చేయడం జరిగింది. అలాగే హంగేరియన్ గెస్టు హౌసును రద్దు చేసి ఒక స్కూలు హాస్టలుకు ఇవ్వడం జరిగింది. కాబట్టి వాటిని ఈ గెస్టు హౌసులకు ఇవ్వడం జరగలేదు. ఆఫీసర్సుకు మాత్రమే పంచిపెట్టడం జరిగింది. ఇప్పుడు అక్కడ 50 వేల మంది కార్మికులు ఉన్నారు. వారి వసతి కోసం ఈ ఖర్చు అన్నారు. ఈ ఖర్చులో ఒక్క పైసా అయినా కార్మికునికి ఖర్చు పెట్టబడిందా ?

శ్రీ జె. వెంగళరావు :—వాటర్ కూలర్సు అన్నీకూడా కార్మికులు త్రాగడానికే మేనేజింగు డైరెక్టరు త్రాగడానికా? అది ఉన్నటువంటి వాటిలో ఒక మంచి మేనేజి. మెంటు. ఎవరో ఒర్సన్సుమీద ఏదో పెట్టుకొని క్వశ్చన్సు వేసి వారిని హరాష్ చేయడం మంచిది కాదు.

శ్రీ సిహెచ్. కాశయ్య :— మేనేజిమెంటును మేము అభినందిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం చక్కగా సూపర్‌విజను చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్నికూడా అభినందిస్తున్నాము. ఈవేళ ఉన్నటువంటి 50 వేల మంది కార్మికులలో 1/8 క్వార్టర్సు ఉన్నాయి. కార్మికులుండే పేటలలో స్ట్రీట్ లైట్లు, వాటర్ టాప్సు లేవు. వాటి విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని చేస్తే బాగుంటుంది కాబట్టి తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ పి. బసిరెడ్డి :—అవన్నీ చేయమని 6 మాసాల క్రితమే చెప్పాను. దానికి తగిన ప్లాను వేసారు. ఆ కార్యక్రమం కూడా జరుగుతూ ఉంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) :—సెంట్రల్ గవర్నమెంటునుంచి ఎన్ని కోట్ల రూపాయలు అడ్వాన్సు ఇచ్చారు? దానిలో ఎంత ఖర్చు అయింది?

శ్రీ జె వెంగళరావు :—వాళ్ల షేర్ వరకు వారు లోను మనకు ఇస్తారు.

## Printing Press at Kothagudem for Singareni Collieries Co.

78—

*7738 (K) Q.— Sri Chekuri Kasaiah (Palvancha) :— Will the Minister for Industries be pleased to state :

(a) whether it is a fact the Singareni Collieries Company has decided to establish its own printing press at Kothagudem,

(b) whether the compositors, proof readers and other workers are recruited directly without notifying the vacancies to looal Employment Exchange,

(c) who has recruited them contrary to the orders of the Government, and

(d) if so, the action proposed by the Government against the concerned officers responsible for this violation ?

Sri P. Basi Reddy :—(a) Yes, Sir.

(b) The Company notified the vacancies to the Employment Exchange, Khammam.

(c) Does not arise.

(d) Does not arise.

శ్రీ సి.హెచ్. కాశయ్య :— 500 రూపాయలు లోపు వేతనం కల్గిన వారిని ముందు వేకన్సీస్ నోటిఫై చేయాలి. అప్పాయింట్‌మెంటు చేసుకున్న తర్వాత ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో రేటిఫై చేసుకోవడం రూల్సుకు భిన్నం. ఈ సందర్భంలో ముందు ఎప్పాయింటు చేసుకున్న తర్వాత ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో రేటిఫికేషన్ తీసుకోవడం జరిగింది. దీనిని మంత్రిగారు పరిశీలించాలి. సింగరేణి కాలరీస్‌లో రిక్రూట్‌మెంట్‌కు లోకల్ అనేది వర్తిస్తుందా? వాగు 500 రూపాయలు లోపు వారిని లోకల్సును రిక్రూట్ చేయడం లేదు. కాబట్టి రిక్రూమెంట్ మీద తగిన చర్య తీసుకుంటారా? 8-40 a. m.

శ్రీ పి. బసిరెడ్డి :—అది అంతా ఒక పెద్ద సంస్థ. ఖమ్మం అంటే, లోకల్ స్టేట్‌కు అంతా వర్తిస్తుంది

శ్రీ జె. వెంగళరావు :—ఈ లోకల్ అనేది ప్రసిడెన్షియల్ ఆర్డర్‌లో గవర్నమెంటు సర్వీస్‌కే వర్తిస్తుంది. కార్పొరేషన్‌కు వర్తించదు.

శ్రీ పి. బసిరెడ్డి :—ఖమ్మం, కొత్తగూడెం ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజ్‌స్‌కు నోటిఫై చేశారు. అక్కడ సూటబుల్ కేండిడేట్స్ లేరు అన్నారు. తర్వాత హైదరాబాదులో ఎక్స్ఛేంజ్‌కు, స్టేట్‌లో అన్ని ఎక్స్ఛేంజెస్ అన్నింటికి నోటిఫై చేసినారు. But no suitable candidates were forthcoming. So, ultimately they advertised the vacancies in the Press and then they selected the candidates. There is no question of ratifying the appointments after they were made without being notified to employment exchange.

శ్రీ సి.హెచ్. కాశయ్య :—మంత్రిగారు ఖమ్మంలో, కొత్తగూడెం ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజస్‌లో ప్రూఫ్ రీడర్స్‌కు, కంపోజిజర్స్‌కు ఎవైలబుల్ కేండిడేట్స్ యెవరు లేరని అన్నారు. ఉన్నారని చెబుతున్నాను. దయచేసి విచారణ చేయిస్తారా? రెండవది 15 లక్షల రూపాయలతో పెట్టుబడి పెట్టిన సింగరేణి ప్రెస్ మేనేజ్ చేయడానికి యెవరైనా ఒక ఎఫిషియంట్ క్వాలిఫైడ్ మేన్‌ను రిక్రూట్ చేసారా? లేకపోతే అక్కడ ఉన్న నాన్ క్వాలిఫైడ్ క్లర్క్‌ను 350 నుంచి 450 గ్రేడులో ఉన్న వ్యక్తికి 750 నుంచి 1450 క్లాస్ వన్ ఆఫీసరుగా యిరెగ్యులరుగా ప్రమోషన్ యిచ్చారా ?

శ్రీ పి. బసిరెడ్డి :—గౌరవసభ్యులు చెప్పిన యిరెగ్యులారిటీస్‌ను విచారిస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా. అక్కడ సూటబుల్ కేండిడేట్స్ దొరక లేదంటే యేమీ క్వాలిఫికేషన్స్, ఆ విధంగా అక్కడసూటబుల్ కేండిడేట్స్ లేనే లేకపోయారా ? లోకల్ కేండిడేట్స్‌కు ప్రోత్సాహం యివ్వాలి

కదా. ఆ విధంగా యివ్వకుండా ఎడ్వర్‌టైజ్ చేసి వేరే వాళ్ళను ఎందుకు తీసుకోవాలి ?

(శ్రీ) పి. బసిరెడ్డి :— ఖమ్మం ఎక్స్ఛేంజ్‌కి, కొత్తగూడెం ఎక్స్ఛేంజ్‌కు నోటిపై చేశారు. అక్కడ లేరన్నారు. హైదరాబాదు ఎక్స్ఛేంజ్‌కి, స్టేట్‌లో ఎక్స్ఛేంజెస్‌కు నోటిపై చేస్తె అక్కడ క్వాలిఫైడ్ కేండిడేట్స్ లేరు అన్నారు. వారు రిజిస్టరు చేసుకున్నారో, లేదో. తర్వాత ఎడ్వర్‌టైజ్ చేశారు. తరువాత క్వాలిఫైడ్ కేండిడేట్స్ వచ్చారు. సెలెక్ట్ చేసినారు.

Sri A. Sreeramulu :—To Manage printing press costing more than Rs. 15 lakhs, is not an ordinary Job. It needs a technically qualified person such as a licenciate in printing technology. What are the qualifications prescribed by the Bord of management for the post of manager and what are the qualifications of the present incumbent working on that particular post?

Sri P. Basi Reddy :—I think the hon. Member has to put a separate question. This cannot arise out of this question.

Sri A. Sreeramulu :—This is a question relating to recruitment of staff to the printing press and manager is also a part of the staff.

Sri P. Basi Reddy :—This question is relating to workers in the press.

Sri A. Sreeramulu :—Does this question arise out of it or not, Sir ?

Mr. Speaker :—I think so. Any thing may arise out of it. But it must also be a question which can easily be answered by the Minister.

Sri A. Sreeramulu :—This relates to workers. Manager is also a worker.

Mr. Speaker :—You cannot call him 'worker',

Mr A. Sreeramulu :—Under the Industrial Disputes Act, a Manager is a workman.

Mr. Speaker :—The hon. Minister is not in a position to answer. Let us go to the next question.

Sri A. Sreeramulu:—May I make a special request in regard to these two questions? The information that has been given to the House by the hon. Minister is not enough as the way in which the air-coolers and air-conditioners have been purchased, etc. There is the public Undertakings Committee. Will the hon. Speaker be pleased to direct the public Undertakings Committee to specially examine it. Any way the Committee does it but why not this be referred to the Public Undertakings Committee ?

Mr. Speaker :—The Chairman of the public Undertakings Committee is here and he will take notice of it.

శ్రీ జె. వెంగళరావు :—పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీవారు ఎస్టిమేట్ కమిటీ వారు కూడా పోయి చూసి రావచ్చును

Stopping of the Aid to Mica Mines Welfare Hospitals in Rapur Taluk.

79—

*7856 Q.—Sri N. Venkataratnam Naidu (Rapur) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government are aware of the fact that the State Aid to the Mica Mines Welfare Hospitals in Rapur taluk, Nellore District has been stopped; and

(b) if so, the action proposed to be taken in the matter in view of the fact that the agricultural labour as well as other backward and lower income groups are suffering very much without proper medical aid though there are hospitals working in their area?

The Minister for Medical and Health (Sri K. Rajamallu) :—

(a) Yes, Sir.

(b) It is not a fact that the medical aid is denied to the Agricultural Labour as well other backward and lower income groups, as routine out-patient treatment is given to all persons free in the Hospitals/Dispensaries run by the Mica Mines Labour Welfare Organisation. For the cases of serious nature, they are being referred to Gudur or Nellore Government Hospitals for treatment.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు:— రెండవ ప్రశ్నకు సమాధానం యిస్తూ యితర లేబర్‌కు ఉచితంగా వైద్య సహాయం ఇస్తున్నాము అన్నారు. ఇది పర్వ అబద్ధం. మంత్రిగారు దీనిని ఎంక్వయిరీ చేయించాలి. 5 రూ.లు కన్సల్టేషన్ ఫీజ్ యెవరైనా యినెస్పెక్టివ్ ఆఫ్ అగ్రికల్చరల్ దగ్గర నుంచి అయినా లేబరు-ఎవరి కలక్టు చేస్తున్నారు.

శ్రీ కె. రాజమల్లు :— ఇటువంటి కంప్లయింట్స్ నాకు రాలేదు, తప్పని సరిగా ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :— లేదు. మొన్న కూడా కల్చరల్ మీటింగ్ జరిగింది. అందులో కూడా పీపుల్ రిప్రజంటేటివ్స్ కూడా రావడం జరిగింది. రఘునాధరెడ్డి గారు అక్కడ మీటింగు పెట్టినప్పుడు వారికి పిటీషన్లు అందచేశారు. ఈ విధంగా మాకు పెద్ద వైద్య సౌకర్యం లేకుండాపోయిందన్నారు. రూరల్ డిస్పెన్సరీస్ లేవు అందుచేత మన స్టేటు ఎయిడ్ యివ్వాలి. ఇప్పుడు 5 వేల రూపాయలు స్టేట్ ఎయిడ్ ఇస్తున్నారు ఇప్పుడు అది ఆపి వేశారు కదా.

శ్రీ కె రాజమల్లు :— ఆపివేయ లేదు. యుటిలైజేషన్ సర్టిఫికేట్ మేనేజ్‌మెంటువారు డి.ఎమ్.ఎస్.ఓ కు పంపిస్తారు. ఆపివేయడం జరగలేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :— ఇప్పుడు ఇవ్వడం లేదు.

శ్రీ కె. రాజమల్లు :—ఇప్పుడు ఇవ్వడం లేదంటే గతంలోనిది ఖర్చుపెట్టామని వారు ఇవ్వాలి. ఇవి మా డి.ఎమ్.ఎస్ ఓ ఆఫీసులో ఇవ్వడం లేదు

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :— ఈ ప్రశ్న వచ్చిన తర్వాత మీరు ఒకసారి తెలుసుకుంటె బాగుంటుంది.

శ్రీ కె. రాజమల్లు :— తప్పకుండా తెలుసుకుంటాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :— ఈ హాస్పిటల్‌లో గవర్నమెంటు ఇస్తున్న డబ్బు ఆపివేశారు. వర్కర్స్‌కు బయటవారికి కూడా మెడికల్ ఎయిడ్ ఇస్తున్నారని మంత్రిగారు చెబుతున్నారు. వారికి అసలు ఇవ్వడం లేదు. దీనిని పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రాజమల్లు :— తప్పకుండా ఆలోచిస్తాను.

(Qn. No. 80 was not put· Answer printed as written answer, after starred Questions.)

## Eviction of Families of Harijans and B. Cs. from Boggulakunta Land

81—

*7738-(C) Q —Sri N. Laxminarayan (Maharajgung) :—Will the Minister for Endowments be pleased to state :

(a) whether it is a fact that about 35 families of poor Harijans and Backward classes have been evicted from Bogulakunta land in Hyderabad forcibly;

(b) if so whether any permanent rehabilitation arrangements of these families has been made by the Department;

(c) whether Hon. Minister promised to pay Rs. 200.00 per family as temporary relief at the time of eviction;

(d) If so, the reasons for not paying the amount so far; and

(e) the date by which the amount will be paid?

The Minister for Endowments (Sri Sagi Suryanarayana Raju):—

(a) 31 families, who were occupying the premises belonging to the Endowments Department at Boggulakunta, Hyderabad City, were evicted, as the site was required for construction of office building of the Endowments Department.

(b) The Endowments Department is not concerned with the question of permanent rehabilitation of the evicted families. However, some of the evicted families were temporarily provided shelter for two or three days in Tuljabhavan, Hyderabad.

(c) No, Sir.

(d) Does not arise.

(e) Does not arise.

ఎ. హైదరాబాదులో బొగ్గులకుంట దేవాలయశాఖకు చెందిన భూమిని ఆక్రమించు కొన్న 31 కుటుంబాలను ఖాళీ చేయించడం జరిగింది. అంతే కాకుండా ఆ స్థలాలలో దేవాదాయశాఖ భవనం నిర్మించవలసి ఉంది.

బి. ఈ కుటుంబాలకు శాశ్వత పునరావాసం కల్పించేది దేవాదాయశాఖకు లేదు. అయినా కొంతిమందికి తుల్జా భవనంలో 2, 3 రోజులు వారికి తాత్కాలికంగా ఆశ్రయం కల్పించబడింది.

సి. లేదు.

డి. ఈ ప్రశ్నకు తావు లేదు.

ఇ. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ :— చాలా శోచనీయమైన విషయం, ఎందుచేత నంటే మన మంత్రిగారు రెండువందల రూపాయలు వారి యింటిలో మేము కూర్చున్నప్పుడు కమీషనర్‌గారిని పిలిచి ప్రతి కుటుంబానికి 200 రూ:లు ఇస్తామని ఒప్పుకున్నారు. అంతేకాకుండా వారికి పునరావాసం గురించి కూడా ఒప్పుకున్నారు. అప్పుడు ఒత్తిడి చేస్తే తుల్జా భవనంలో పెట్టడం జరిగింది. ఈ కుటుంబాల వారి భవిష్యత్తు యేమిటి? గవర్నమెంటుకు బాధ్యత లేదా? వారికి బాధ్యత లేదంటున్నారు. అదే విధంగా బొగ్గులకుంటలో 20 మందికి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇది ఆఫీసు గురించి అన్నారు. అది ఆఫీసు లేదు యేమీలేదు. వేరే ఒక కందస్వామి సమాధి వారల గురించి ఇది ఎవిక్షన్ చేయడం జరుగుతోంది. ఒక ప్రక్కన 20 పాయింట్ ఫార్ములా ప్రోగ్రాము గురించి మనము యీ గుడెసల వారికి సహాయం చేస్తున్నప్పుడు యీ డిపార్టుమెంటు యేవిధంగా దౌర్జన్యం చేయడం జరుగుతోంది. దానిని గురించి అయినా కట్టుదిట్టాలు చేస్తారని మనవి చేస్తున్నాను.

*శ్రీ సాగిసూర్యనారాయణరాజు:— వారికి తెలుసును, తమకు తెలుసును. నేను చెప్పేదేమిటంటే తుల్జాభవనంలో 4, 5 రోజులు తలదాచుకోవడానికి ఉండి తర్వాత మా కమిషనర్‌గారు కూడా చెప్పారు ఒక్కొక్క కుటుంబానికి 200 రూ.లు యిస్తామని అంటే ఊరుకున్నాము. 2, 3 రోజులు, వారం రోజులు, ఆరుమాసాలు, సంవత్సరమో వదలిపెట్టకపోతే యేమి చేయాలి? పెళ్లిళ్ల వగైరాలు చేసుకొనేవారికి సత్రం పెట్టుకొని ఫలితం యేమీ ఉంటుంది. వారికి కావలసిన భూములు యివ్వడానికి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు వారు ఉన్నారు. ఈ ఎండోమెంట్ డిపార్టుమెంటు యివ్వవలసిన అవసరం యేమి ఉంది.

8-50 a.m. శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ :—ఈ ఎండోమెంటు డిపార్టుమెంటు వారు ఇవిక్టు చేయడం జరిగింది. 30, 40 సంవత్సరాలనుంచి ఉన్నవాళ్లను వసతి కల్పించకుండా రోడ్లపై వేయడం ప్రభుత్వ విధానమా? వేరే డిపార్టుమెంటును సంప్రదించి వారికి తలదాచుకోవడానికి ప్రయత్నించడానికి ఎప్పుడు కూడా వారు సిద్ధపడలేదు. అయితే వీళ్ల గతి ఏమి కావాలి, ఎక్కడికి పోవాలి వీళ్లు.

*శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— 1968-69 నుంచి కూడా ఆఫీసు బిల్డింగ్సు కట్టించే ప్రయత్నం చేస్తుంటే వాళ్ళు కోర్టుకు వెళ్లారు. హైకోర్టులో ఖర్చులతోసహా మాకు డిక్రీ ఇచ్చారు. వాళ్లు అందులో ఉండడానికి వీలు లేదు. తర్వాత 75 వరకు ఉంటే ఆఫీసు కట్టుకోవడానికి చేసే అక్కడ కొంతమంది నాయకులు ఉన్నారు వాళ్లను ఏదో మధ్యపెట్టి మాయచేసి అక్కడ ఉంచుతున్నారు డిక్రి అయిన తర్వాతనే అసిస్టెంటు కమిషనర్ దగ్గర అమలు పెట్టుకుని డిప్యూటీ కలెక్టరు ద్వారా అది అప్పగింత చేసుకున్నారు. 31-5-71న 13 కుటుంబాలు, 18-8-75వ తేదీన 18 కుటుంబాలు ఖాళీ చేసారు. అద్దెకని ఇళ్ళు కట్టారు. ఆ అద్దె కూడా ఇవ్వ లేదు ఇప్పటివరకు. ఇది, ఏమి న్యాయం. మనకు మాత్రం అవసరం లేదా? ప్రభుత్వ విధానాలు మన్నించవలసిన బాధ్యత ఉందా లేదా?

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఈ సమస్యపై ఇదివరలో శాసనసభలో ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రులు చేసిన వాగ్దానాలు ఉన్నాయి. ఈ ముఖ్యమంత్రి గారు కూడా చేసిన వాగ్దానం ఉంది. ఈ హవుస్ సైట్సు ఇవ్వాలంటే వాళ్ల దబ్బు 10 లక్షం రూ.లు కేటాయించిన జిల్లాలో 20 లక్షలు ఇప్పటికే కమిట్‌మెంట్సు ఉన్న జిల్లాలు ఉన్నాయి. ఎక్వయిర్ చేసినవి. 20 పాయింట్సు ప్రోగ్రాము క్రింద ప్రయివేటు భూములు తీసుకుంటున్నాము. ప్రభుత్వ భూములు ఇస్తున్నాము. దేవస్థానం పొలాలలో పేదలు ఇల్లు వేసుకుని సేద్యం చేసుకుంటున్న వాటి విషయం ప్రభుత్వం త్వరగా ఒక నిర్ణయం చేసి ఏ రకంగా ఇప్పుడు ఆక్రమణలో ఉన్నవాళ్లకు అవి చెందాలి అనేది, ఎంత ఇవ్వాలి, ఎవరు ఇవ్వాలి ఈ పాలసీ నిర్ణయించకపోతే, మా దృష్టిలో 20 కేసులు దేవస్థానాలనుంచి ఇవిక్టు చేసినవి ఉన్నాయి. పాలసీ తీసుకోవడం మంచిది. లేకపోతే మంత్రిగారు ప్రజల రక్తం త్రాగేస్తున్నారండి.

శ్రీ కె. వెంగళ రావు :— ఆయన దేవుడిలాంటి వారు. ఆయన్ను అంత మాట అనకండి సోషల్ వెల్‌ఫేర్ వారు దేవస్థానంనుంచి భూములు ఎక్వయిర్ చేసేటప్పుడు వాళ్లకు కేటాయిస్తాము. ఎక్వయిర్ చేసే రైటు కలెక్టరుకు ఉంది.

Sri Kudipudi Prabhakar Rao (Amlapuram) :– Sir, can a member talk about a Minister that the Minister is sucking blood of the people? Is it polite and parlimentary ?

Smt J. Eswari Bai :—That is not unparliamentary.

Sri Kudipudi Prabhakar Rao:—He being a Minister, can he suck the blood of a man ?

Sri A. Sreeramulu :—It is not unparliamentary, Sir because blood sucking can never be said to be unparliamentary. The dictionary of parliamentary words may be referred to.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—మంత్రిగారు 20 పాయింట్సు ప్రోగ్రాము క్రింద పేదలకు హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో ప్రాధాన్యత ఉన్నదని సిద్ధాంత రీత్యా ఆమోదించక పోవడంవల్ల తగాదా వస్తున్నది మంత్రిగారికి పేదలకు పొలాలు ఇవ్వాలన్నా, ఇళ్ళస్థలాలు ఇవ్వాలన్నా దేశము జ్ఞాపకం వస్తున్నాడు. హరిజనులను తొలగించారు కనుక వాళ్లకు ఆల్టర్‌నేటివ్ సైట్సు ఇవ్వడానికి మంత్రిగారు ఎందుకు ప్రయత్నించరు.

* శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—మారి రియమ్ మాకూ కూడా ఉంది. ప్రభుత్వం భూములలో ఎవరైనా ప్రవేశిస్తే ఎలా తప్పించవచ్చో మా భూములలో ఉన్నా మాకు కూడా మారిటోరియమ్‌కు ఎమెండుమెంటు ఇచ్చారు. మొన్న ఏప్రిల్‌లో మంచి వెంగల భూములలో అమాయకులను తీసుకువచ్చి మీకు ఇళ్లు కట్టించి ఇస్తాము; అని పనూలు చేస్తున్నారు; మన మెంబర్లు తీసుకువెళ్లి అక్కడ పెడుతున్నారు. మేము ఏమి చేయాలి ?

Sri C.V.K. Rao : —I challenge the Minister. He is accusing the Members that they are collecting from the people and setting them up on particular lands.

Mr. Speaker :—The answer must be confined to the question. He need not travel beyond and complicate matters.-

శ్రీ వంకా సత్యనారాయణ :—నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ జె వెంగళరావు :—బొగ్గులకుంటలో ఎండోమెంట్సు ఆఫీసు కట్టడానికి స్థలాలను ఖాళీచేశారు. వాళ్లకు రిహేబిలిటేషన్ క్వశ్చన్ ఇది. జనరల్ క్వశ్చన్స్ అడిగితే ఎట్లా ?

Mr. Speaker :—He need not say. I am not compelling him to say. He need not travel beyond and provoke members.

శ్రీ వంకా సత్యనారాయణ :—హరిజనులను అక్కడనుంచి ఖాళీ చేయించారు కనుక వాళ్ల ఇళ్లులేని వాళ్లు అయ్యారు కనుక, మీకు ఆఫీసు నిమిత్తం ఖాళీ చేయించారు కనుక వాళ్లకు ఆల్టర్‌నేటివ్ స్థలాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటోంది.

Mr. Speaker :—He has already replied. It is not the business of the Endowments Department. The Revenue Department and other Departments look after these things.

శ్రీ వంకా సత్యనారాయణ :—తొలగించిన వాళ్లకు ఆ రెస్పాన్సిబిలిటీ లేక పోవడం ఏమిటి ?

Mr. Speaker :—I do not think there is any such responsibility.

*శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— తొలగించినా వాళ్లకు వెంటనే అవకాశం లేదనే అవకాశం ఇచ్చాము. నాలుగు, పదిరోజులు యిస్తే సంవత్సరం చేశారు.

శ్రీ సి.వి.కె.రావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, ఎండోమెంట్సు వారు స్వాధీనం చేసుకున్న భూములనుంచి పేదవాళ్లను తొలగించినందుకు మంత్రిగారు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఉంది. రెవెన్యూ డిపార్టుమెంటు ఉ.ది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఉంది ఇవన్ని మాకు ఏమిటని సమాధానం చెప్పవచ్చునా ? సబబా ? తమకు సంబంధించినది అయితే సమాధానం చెప్పాలి, లేక పోతే సమాధానం లేదని చెప్పాలి. ఇతర డిపార్టుమెంటులు తనకు పోటీ వున్నట్లు, ఇదే పద్ధతి అవలంబిస్తే ఏ మంత్రినుంచి కూడా సమాధానం వచ్చే అవకాశం లేదు.

Mr. Speaker :—There is no point of order.

శ్రీ వి. శ్రీ కృష్ణ :—మంత్రి తొలగించే రోజున అక్కడ ఉన్నారు. ఆఫీసర్లు అందరు ఉండగా మాకు రెండు వందల రూపాయలు ఇస్తాం, ఆల్టర్‌నేటివ్ సైటు చూపిస్తాం అని మంత్రిగారి తరపున ఆఫీసరు వాగ్దానం చేసినప్పుడు మంత్రిగారు మూగభావం వహిస్తే మంత్రిగారు వాగ్దానం చేసినట్లే. ఆబాధ్యత మంత్రిగార్కి ఉంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—రెండు వందలు ఇస్తాము అన్నారు గాని వేరే సైట్సు చూపిస్తాం అనలేదు. ఇప్పుడు ఆ తుల్జాభవనం నుంచి బైటికి పోతే రెండు వందలు ఇస్తారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అట్లాంటిది చేసేప్పుడు ఒక మినిస్ట్రీ ... కోఆర్డినేషన్‌తో కేబినెట్ ఏర్పు చేయాలి. ఇది కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంది. ఈ ఋషిప్పగారు ఖాళీ చేయించేప్పుడు సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారితో మాట్లాడవచ్చును. ఇట్లాంటివి ఎడ్జెస్టు చేయించవచ్చు. ఆ బాధ్యత మంత్రిగారికి ఉన్నది. ఇండ్లనుం.. తొలగించేప్పుడు ఆ బాధ్యతలు మొత్తం కలెక్టివ్ మినిస్ట్రీ గుర్తిస్తుందా?

9-00 a.m. శ్రీ జె. వెంగళరావు :—అటువంటి సందర్భంలో జిల్లా కలెక్టర్ ఆల్టర్‌నేటివ్ ఎకామిడేషన్ చూపిస్తారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— 20 పాయింట్ ఫార్ములా క్రింద అనుకుంటాము. 200 రూపాయలు వారి చేతిలో పెడితే ఎక్కడ జాగా కొనాలి? బాక్‌వర్డ్‌క్లాస్, షెడ్యూల్డ్ కాస్టు పీపుల్‌కు 200 రూపాయలు యివ్వదలుచుకుంటే దానికి బదులు గుడిసె వేసి యివ్వండి. భూమి కొనాలి అంటే ఎక్కడ కొనాలి? 200 యిస్తాము అంటే యిదేనా మనం పేదవారిని బాగుచేస్తాము అనేది? 200 రూపాయలు యిస్తాము, బైటికి పొండి అంటే ఎక్కడికి పోవాలి?

శ్రీ జె. వెంగళరావు :—మామూలుగా యిళ్ళ స్థలాలలో కొంతమంది హైదరాబాద్ సికింద్రాబాద్‌లలో గుడిసెలు వేయించడం జరుగుతున్నది. ఇది ఒక పెద్ద రాకెట్‌గా యున్నది. డబ్బులు యివ్వండి అంటే ఈ విషయంలో గవర్నమెంట్, వేయించిన గుడిసెలు అన్నిటికి రాటిఫికేషన్ యివ్వలేదు. న్యాయంగా యెక్కడైతే ఉన్నారో వారికి స్థలాలు యిస్తాము ప్లాట్స్ యిస్తాము. అర్బన్ సీలింగ్‌లో ఎకామడేషన్ యిస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఈ రాకెట్ ఉన్న సంగతి నాకు తెలుసు. మీ నీలో ఉన్నారు. ఎక్కడైనా గుడిసెలు వేసి యివ్వండి.

శ్రీ జె. వెంగళరావు :— మీ దానిలో ఉన్నారు, మా దానిలో ఉన్నారు. అట్లాంటివి అన్నీ పెట్టకండి.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల) :—తల్లాభవన్‌లో ఉన్నటువంటి సమస్య అన్ని చోట్ల వస్తున్నది. ప్రస్తుతం ఎండోమెంట్స్ లాండ్స్ ఎక్కడ ఉన్నా కూడా ఫైనల్ డెసిషన్ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు తీసుకొనేవరకు ఎవిక్షన్ చేయము అని ప్రభుత్వం తరఫున చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :—క్రితం సంవత్సరం గురజాలలో వారు తీసుకువచ్చి వేయించారు ఎండోమెంట్స్ లాండ్స్. గవర్నమెంటును తొలగించమంటారా లేదా?

## Awards to the Officers Showing Zeal in Implementing the Minimum Wages Act

82—

*8257 Q.— Sri **M.** Nagi Reddy :—**Will** the **Minister** for Labour be pleased to state:

(a) whether the Govt. propose to give awards to officers showing zeal in implementing the Minimum Wages Act for Agricultural Labour in the State; and

(b) whether the Govt. also propose to punish the officers found lethargic in the implementation of the Act?

The Minister for Labour Sri (T. Anjaiah) :—(a) & (b) At present the machinery for implementation of minimum rates of wages in agriculture are Block Development Officers, Village Development Officers, Extension Officers (Agriculture), besides the Labour Enforcement Officers and Assistant Inspectors of Labour. Minimum rates of wages in agriculture is one of the points under the 20 Point Economic Programme. There are State and Dist. Level Committees to review the progress. Government will consider giving awards and rewards or punishments after getting reports from the Collectors and the Commissioner of Labour. I have already given instructions to the Secretary for obtaining necessary reports from the Collectors and the Deputy Commissioners of Labour.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—మినిమమ్ వేజెస్ యింప్లిమెంటేషన్ విషయంలో కొందరు చాల ఉత్సాహంతో ఎన్ని అడ్డంకులు వచ్చినా అమలు జరపాలని అనే వారు ఉన్నారు. అమలు జరపాలనే వారి విషయంలో లేబర్ మినిష్టర్‌గారు శ్రద్ధ తీసుకుంటున్నారు. కొంతమంది అసలు అమలు జరపడం లేదు. అమలుజరిపే వారికి ఏరకమైన ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం లేదు. అమలు జరపకుండా ఉండే వారి మీద సీరియస్ యాక్షన్ తీసుకోవాలి. అమలుజరిపే వారికి ప్రభుత్వం నుంచి సహకారం వస్తున్నది అమలుజరపని వారిమీద ఏరకమైన చర్య తీసుకుంటున్నారు?

శ్రీ టి. అంజయ్య :— ఈ ఆఫీసర్లు యింప్లిమెంట్ చేస్తున్నారో లేదో కలెక్టరు నుంచి రిపోర్ట్సు వచ్చిన తరువాత, వారి మీద ఏమి చర్యలు తీసుకోవాలని... After getting full reports from the Collectors and the Deputy Commissioners, definitely I will take action.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :— కనీస వేతనాల చట్టానికి సంబంధించి, నల్లగొండ జిల్లా, రామన్నపేట తాలూకాకు సంబంధించిన ఒక గ్రామం వ్యవసాయ కార్మికులు సమ్మె చేస్తే ఈ విషయాన్ని లేబర్ కమిషనర్ దగ్గరకు తీసుకువెడితే ఈ చట్టం అమలు జరపడానికి కాదు. అమలు జరపడం సాధ్యం అయ్యేది కాదని చెప్పారు. కొంతమంది లేబర్ కమిషనర్స్ ఈ చట్టాన్ని అమలు జరపాలనే ఉద్దేశంతో ఉన్నారు. ఈనాడు బి.డి.ఒ.లకు అధికారం యివ్వడంవల్ల ఈ చట్టం అమలుజరపడానికి వీలుకాకుండా యున్నది. కనుక నేరుగా తాలూకా యినస్పెక్టర్స్‌ను ఏర్పాటు చేయడానికి చూస్తారా?

శ్రీ టి అంజయ్య :— వర్కర్స్ 54,24,453 మంది ఉన్నారు. ఇంత మందికి యినస్పెక్టర్స్ కావాలంటే లేబర్ డిపార్టుమెంట్‌తో సాధ్యం అయ్యేది కాదు పంచాయతీ రాజ్ మినిష్టర్, నేను మూడు రీజియన్స్‌లో సమావేశం ఏర్పాటు చేసి రెవెన్యూ ఆఫీసర్స్, లేబర్ డిపార్టుమెంట్ కమిషనర్స్, వారందరిని సంప్రదించి యింప్లిమెంటేషన్ చేసేటందుకు చూస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఇదివరకు మినిమమ్ వేజెస్ యాక్ట్ చేశారు. రివైజ్ చేశారు. పకడ్‌బందీగా చేస్తాము అన్నారు 26 వేల గ్రామాలు మన రాష్ట్రంలోఉంటే ఎన్ని గ్రామాలలో యింప్లిమెంట్ కాలేదని కంప్లయింట్ వచ్చినది. ఇదివరకు గవర్నమెంట్, లేబర్ డిపార్టుమెంటుకు యింప్లిమెంట్ కాలేదని యిన్‌ఫర్‌మేషన్ యున్నదా?

శ్రీ టి. అంజయ్య :—ఇంకా రిపోర్ట్సు రాలేదు

శ్రీ వి శ్రీకృష్ణ :— ఇదివరకు కూడ యాక్ట్ యున్నది. ఈ మధ్య చాల కాలం నుంచి అమలు జరుగుతోంది. అమలు జరపడానికి కావలసిన మెకానిజం ఎంత ఉన్నదో చూసుకోవాలి. నా దృష్టిలో నెగ్లిజిబుల్ అని తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 26 వేల గ్రామాలలో ఎన్ని గ్రామాలలో మినిమమ్ వేజెస్ యాక్టు అమలు జరపలేదని కంప్లయింట్ వచ్చినది డిపార్టుమెంటు ఎన్నిచోట్ల ఎన్‌ఫోర్స్ చేయించింది? మినిమమ్ ఫిగర్ యున్నదా?

శ్రీ టి. అంజయ్య :— బి.డి.ఓ.స్‌కు కొంత టార్గెట్ ఫిక్స్ చేస్తాము. గ్రామ గ్రామానికి పోయి యింప్లిమెంటేషన్ గురించి యిన్‌స్ట్రక్షన్స్ యిస్తున్నారు. సర్కార్ డిస్ట్రిక్టులో కృష్ణ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో మినిమమ్ వేజెస్ కంటె ఎక్కువే యిస్తున్నారు. మాకు ఉన్న యిన్‌ఫర్మేషన్ బట్టి తెలంగాణ, రాయలసీమలలో they are paying more than the minimum wages. మినిష్టర్ యిన్‌చార్జి ఉన్నారు. గౌరవసభ్యులు కూడ అక్కడ మెంబర్స్. కలెక్టర్స్, ఆఫీసర్స్ అంతా అక్కడే ఉంటారు. They can also ask this question. In the meanwhile I am going to all the districts to enquire.

*శ్రీ జి. కోటయ్య (చీరాల) :—మన రాష్ట్రంలో దాదాపు 30 పరిశ్రమలలో కనీస వేతనాలు నిర్ణయించారు. ఈ కనీస వేతనాలు అమలు జరపాలంటే లేబర్ డిపార్టుమెంట్ ఎక్కువ మంది లేబర్ యిన్స్పెక్టర్లు ఉండాలి. చేనేత పరిశ్రమకు కనీస వేతనాలు అమలు జరిపారు. ఒక యిన్స్పెక్టర్ కూడ వచ్చి ఈ కనీస వేతనాలు అమలు జరిపారా లేదా అని అడిగిన వారు లేరు. దానికి కారణం స్టాఫ్ తక్కువ అని చెపుతున్నారు. ఇప్పటికైనా మంత్రిగారు ఎక్కువ మంది స్టాఫ్ను ఏర్పాటు చేసి కనీస వేతనాలు హాండ్లూమ్ ఇండస్ట్రీస్లో ఖచ్చితంగా అమలు జరపడానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ టి. అంజయ్య :— హాండ్లూమ్ వీవర్స్ అడ్వయిజరి బోర్డు ఏర్పాటు చేశాము. The Hon'ble Member also is a Member in that. We have already given the powers to the Co-operative Inspectors for implementation of these minimum wages. We are getting the full reports. Then, we will definitely take action.

శ్రీ వి. శ్రీకృష్ణ :— నా ప్రశ్నకు సమాధానం రాలేదు. ఒక విలేజ్లో అయినా ఎన్ఫోర్స్ చేసినదా? ఎక్కడా లేనప్పుడు దానిని గురించి రెవ్యూ చేసుకోవాలి. దీనికి సరైన మెకానిజం లేక అమలు జరగడం లేదని మంత్రిగారికి కూడ తెలుసు. ప్రివెయిలింగ్ వేజెస్ కన్న ఎక్కువ పెట్టారు, కొన్ని చోట్ల, చాల చోట్ల లేదు అని చెప్పారు మినిమమ్ వేజెస్ తీసుకోలేదని కంప్లయింట్ వస్తే అలాంటి కంప్లయింట్స్ మీద ఇమిడియేట్గా, ప్రాంప్టుగా ఈ మెషినరి ఫోయి మిస్ కాకుండా చర్య తీసుకోడానికి హామి ఇస్తారా?

శ్రీ టి. అంజయ్య :— 1975లో 43 కంప్లయింట్స్ వచ్చాయి 39 కేసులు 9-10 a. m.
డిస్పోజ్ ఆఫ్ చేసాము. వారికి ఇచ్చిన పవర్స్ బట్టి యూనియన్ లీడర్సు ఎప్రోచ్ ఐతే చేయవచ్చును. We have disposed of 39 cases. We have given powers to Deputy Commissioners of Labour to settle these claims.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల) :— 20 సూత్రాల పథకం వచ్చిన తరువాత ఒక ప్రధానమైన చట్టం వచ్చింది-అదే బాండెడ్ లేబరును నిషేధించే చట్టం. ఇవ్వవలసింది ఇవ్వకుండా కొంత మాత్రమే ఇచ్చిన వారిని మీసా క్రింద అరెస్టు చేయవచ్చునని కూడా వచ్చింది. కార్మికులకు సౌకర్యాలు కలిగించే చట్టాలను అమలు చేయడానికి ఎంప్లాయర్స్ ఇవేడ్ చేస్తున్నప్పుడు తక్కువ వేజెస్ ఇస్తున్నప్పుడు అది కూడా బాండెడ్ లేబరు క్రింద వస్తుంది కనుక ఆ చట్టం క్రింద ఎంప్లాయర్స్పై చర్య తీసుకుంటారా?

శ్రీ టి. అంజయ్య:— ఇటువంటివన్నీ బాండెడ్ లేబరు క్రింద రావాలంటే కష్టం. ఇది ఒక యాస్పెక్టు.

### Misutilisation of Funds by the Directors of Taluq Marketing Society, Palakonda.

83—

*7859 Q.—Sri K. Narasayya (Palakonda) :—Will the Minister for Co-operation be pleased to state ;

(a) whether it is a fact that funds were mis-utilised by the Directors of the Taluk Marketing Society, Palakonda, Srikakulam District during 1973-74 and 1974-75.

(b) whether any allegations were filed before the Marketing Federation regarding the misuse of funds by the E. O., Co-operation and Directors of the Taluk Marketing Society, Palakonda and if so, the action in this regard;

(c) whether any enquiry was conducted by the Government against the officials and non-officials of the marketing Society, Palakonda, and

(d) if so, the action taken by the Government ?

The Minister for Co-operation (Sri B. Subba Rao) :— (a) Yes Sir.

(b) (c) (d) A petition was received against the President. The matter was enquired into. The Marketing Federation has filed an arbitration reference for recovery of the amounts due.

శ్రీ కె నరసయ్య : — ఇటువంటి తప్పుడు పనులు చేసే వారికి ప్రజా సంస్థలలోను తక్కినచోట్ల అవకాశం కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటారా? జైలు శిక్ష విధించే ఆలోచన చేస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు :— రికవరీకి దావా వేయడం జరిగింది. రావలసిన డబ్బు రాబట్టడం జరుగుతుంది. ఒక పర్పస్ నిమిత్తమై ఇచ్చిన డబ్బును వేరొక పర్పస్‌కు ఎందుకు ఖర్చు చేసారని సంజాయిషీ అడిగాము. సంజాయిషీ వచ్చిన తరువాత చర్య తీసుకుంటాము.

శ్రీ కె. నరసయ్య :— రికవరీ చేయడం మాత్రమే కాక శిక్ష కూడా ఉండాలి. జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందా? అవసరమైతే చట్టం సవరణ చేస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు :— ఎందుకు పొరపాటు చేసారో సంజాయిషీ తీసుకుని చర్య తీసుకోవలసిందని రిజిష్ట్రారుకు చెప్పడం జరిగింది.

శ్రీ వి. సంతోష్ చక్రవర్తి (ములుగు) :— మిస్ ఎప్రోప్రియేషన్ చేసిన డైరక్టర్ల పేర్లు తెలియ చేస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు :—శ్రీ పాలవలస రాజశేఖరం, టి. వెంకటసుబ్రహ్మణ్యం డి. అన్నం నాయుడు, ఉసిరి నాయుడు, వై. మల్లం నాయుడు, జి. సత్యం నాయుడు, జె. అప్పలస్వామి నాయుడు.

## PAYMENT OF SALARIES TO THE BORE WELL MECHANICS IN CHITTOOR DISTRICT

84—

*7735 (L) Q.— Sri D. Venkatesam (Kuppam) :—Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) the number of bore well mechanics working in Chittoor district;

(b) whether it is a fact that the said mechanics were not paid their salaries from September, 1975; and

(c) if so, the reason therefor?

The Minister for Panchayati Raj (Sri L. Lakshman Das) :—

(a) 13 bore pump mechanics and one Helper are working in Chittoor District.

(b) and (c) Yes, Sir.

The salaries could not be paid owing to paucity of funds. However, necessary funds were released in January, 1976 and all the mechanics have been paid till the end of February 1976 and some have been paid for a further period also. The Collector, Chittoor has issued instructions to Block Development Officers for the payment of salaries of all pump mechanics from the general funds of the Panchayat Samithi pending adjustment of Panchayat contribution from the 25 paise grant.

Sri D. Venkatesham :—It is said that the Collector, Chittoor has issued instructions to B. D. Os for the payment of salaries of all pump mechanics from the general funds of the Panchayat Samithis. When the Govt. issued instructions to the Collectors ?

శ్రీ ఎల్, లక్ష్మణదాస్ :—1975 లో డబ్బు ఇవ్వలేకపోవడంవల్ల ప్రభుత్వం నుంచి కొంత డబ్బు వెళ్ళింది. అది ఫిబ్రవరి వరకు ఇచ్చారు. తరువాత ఏప్రెలు నుంచి జనరల్ ఫండ్స్ నుంచి జీతాలు ఇవ్వవలసిందని కలెక్టర్లకు వ్రాయడం జరిగింది.

శ్రీ బి. రామశర్మ :—పంప్ మెకానిక్స్ విషయంలో ఫిబ్రవరి వరకు వారికి జీతాలు చెల్లించారు. తరువాత చెల్లించలేదు. జనరల్ ఫండ్సు నుంచి ఇవ్వాలని ఇక్కడనుంచి ఇన్‌స్ట్రక్షన్స్ వెళ్ళినప్పటికి జనరల్ ఫండ్స్ అనేవి మైనసులో ఉండడం వల్ల ఇవ్వలేకుండా పోయారు. పంచాయతీలకు ఆర్థిక స్తోమతు లేనందున వారు మేనేజ్ చేయలేకపోతున్నారు. మెయింటెనెన్స్ ప్రభుత్వమే చేపడితే మంచిదేమో ఆలోచిస్తారా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—మన రాష్ట్రంలో 14 వేల బోరు వెల్స్ ఉన్నాయి. వాటి గురించి యునెస్కో రిప్రజెంటిటీవ్స్‌తో ఆలోచించడం జరిగింది. ఎట్లా మెయింటేన్ చేయాలి. పంచాయతీకి అప్పగిస్తే ఎంత డబ్బు ఇవ్వాలి ఇవన్నీ ఆలోచనలో ఉన్నాయి. ఒక నెల రోజులలో పూర్తి చేసి రిగ్యులరు సిస్టం ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నాము.

(Qn. No. 85 was not put) Answer printed as written answer, after starred Questions)

RE-ORGANISATION OF SCERT.

86—

*7796 Q.—Sri Nissankararao Venkataratnam (Guntur II) :—Will the Minister for Education and Cultural Affairs be pleased to state :

(a) whether there is reorganisation, restructuring and rationalisation of SCERT;

(b) what are the changes now made and the reasons therefor

(c) whether the Department of Educational and Vocational Guidance which was existing since 1957 as State Bureau of Educational and Vocational Guidance, is now abolished and instead a new department created which is called Educational Statistic ;

(d) the qualifications to hold the post of the Professor of the above new department and whether any persons are available to hold the post; and

(e) the person now holding the post and his qualifications?

The Minister for Education (Sri M. V Krishna Rao) :—

(a) Yes, Sir.

(b) The existing 9 Departments in State Council of Educational Research and Training were amalgamated into 7 Departments, with change of designation of certain officers, with a view to enable the State Council of Educational Research&Training to fulfil its functions in relation to the academic responsibilities vis-a-vis School Education and Higher Education and also to secure maximum results from the personal resources of State Council of Educational Research and Training.

(c) No, Sir. In 1967 when the State Council of Educational Research and Training was established the Department of Educational & Vocational Guidance was merged with it along with the State Institute of Education, State Evaluation Unit and the State Institute of Science. The work of Educational and Vocational Guidance is now attended to by the Department of Foundations. The Department of Educational Statistics is a separate division of the State Council of Educational Research and Training.

(d) Framing of Adhoc rules for the post is under consideration. The question of filling up of the post on a regular basis will be considered after rules are framed.

(e) Pending framing of Adhoc rules Sri K. V. Ranga Reddy, Deputy Director in the Directorate of School Education has been temporarily appointed to hold the post. He is a B.A., (Maths) with B Ed.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఎడ్యుకేషనల్ స్టాటిస్టిక్స్ సబ్జెక్టులో అక్కడ ఉన్న వారిలోనే ఎమ్, ఎస్. సి. మాథమెటిక్స్ స్టాటస్టిక్స్ చేస్తున్న ఇద్దరు ప్రొఫెసర్లు ఉన్నారు. టెంపరరీగా ఐనప్పటికి అటువంటి వారికి ఈ పని అప్పగించకుండా రంగారెడ్డిగారో, ఎవరో. థర్డు క్లాసు బి. ఏ ఐన వారికి ఎందుకు ఎంట్రస్టు చేసారు ? He is only a Third Class B. A When Qualified people are already available in the Department, why a Third Class Graduate was appointed even though he is a B. ED ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఆయన డి. పి. ఐ ఆఫీసులో స్టాటస్టిక్సు చూసే అనుభవం ఉన్నవారు. ప్రస్తుతం టెంపరరీగా మాత్రమే వేయడం జరిగింది. ఎడ్ హాక్ రూల్సు చేసిన తరువాత వెకెన్సీ పిలవ్ చేస్తారు.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—టెంపరరీగా మాత్రం ఇంతకంటె హయ్యరు క్వాలిఫికేషన్స్ ఉన్నవారు ఎవైలబులుగా ఉండగా థర్డు క్లాసు బి ఏను ఎందుకు వేసారు ? ఎడ్‌హాక్ రూల్సు చేసినప్పుడు థర్డు క్లాసు బి ఏ పనికివస్తాడని ఉంటే ఆయననే వేసుకోవచ్చు. అది వేరే విషయం. హయ్యరు క్వాలిఫికేషన్స్ ఉన్న వారున్నప్పుడు ఈయనను ఎందుకు వేస్తారు ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— వాళ్లు చేసే పని వేరే ఉంది అండి. ఇతను బి.ఏ. మేథమెటిక్స్, బి.యిడి. ఎక్స్‌పీరియన్స్ ఉంది. అందుకని టెంపరరీగా వేయడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఇదే పని చేసే వాళ్లు ఎక్కువ క్వాలిఫికేషన్స్ ఉన్న వాళ్ళు బూరోలో ఉన్నారు. ఒక థర్డు క్లాస్ బి.ఏ.ని డి.పి.ఐ. ఆఫీసు నుంచి తీసుకువెళ్లి వేయవలసిన కారణం ఏమిటి?

Mr. Speaker :—Answer has been given already.

Sri A. Sriramulu :—This is a Research and Training institute. I want to know whether it is the policy of the Education Minister to post Third Class Graduates to man some of the posts in the particular institution? What exactly is the policy of the Government?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :—ఎన్.సి.ఇ.ఆర్.టి. లో ఎమ్ ఎస్‌సి మాథ్స్ వాళ్లు ఎవరూ లేరు. అందుచేత ఇతనిని టెంపరరీగా వేశాము. రేపు రూల్స్ ఫ్రేమ్ చేసిన తరువాత పోస్టు ఫిలప్ చేయడం జరుగుతుంది.

Sri A. Sriramulu :—He is repeating the same which he has said just now. We want to know what exactly prompted the Government to post a Third Clase Graduate, eventhough on a temporary measure, when already Post Graduates are available in the institution?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అతనికి డి.పి ఐ. ఆఫీసులో ఎక్స్‌పీరియన్స్ ఉంది. అందుకని టెంపరరీగా వేశాము.

శ్రీ సి.వి.కె. రావు : —అయితే టెంపరరీగా క్వాలిఫికేషన్స్ లేని వాళ్ళను వేయవచ్చునా?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—అతడు బి.ఏ. (మేథమెటిక్స్) బి.ఇడి.

Sri C. V. K. Rao : —May be. But, Third Class is no Class at all. You have put this man as a sort of showing some favour to him. What do you say to this?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—ఇది అంతా స్టేటిస్టిక్స్ గేదర్ చేయడానికి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—హైయర్ ఎడ్యుకేటెడ్ పెర్సన్స్ అక్కడ ఉన్నప్పుడు థర్డు క్లాస్ బి.ఏ.ని వేయవలసిన అవసరం ఎందుకు కలిగింది?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు:—ఎమ్.ఎస్‌సి మేథ్స్ వాళ్లు అక్కడ లేరు.

Failures in Seventh Class Examination in 1976

87—

*8229 Q.—Sri Nallapareddi Sreenivasulu Reddi :—Will the Minister for Education & Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that more than 90% of the students who appeared for the Seventh Class examination in 1976 failed ; and?

(b) if so, the reasons therefor?

Sri M. V. Krishna Rao :—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి :— ఎంత శాతం తప్పారు?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :— మొట్టమొదటిసారి 27 శాతం పాస్ అయ్యారు. రిలాక్స్ చేసిన తరువాత 50 శాతం పాస్ అయ్యారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి :— ఇక ముందు ఇంత మంది ఫెయిల్ కాకుండా ఎక్కువ మంది పాస్ కావడానికి మీరు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు, డిటెన్షన్ విధానాన్ని మరల ప్రవేశపెట్టబోతున్నారా, 5వ తరగతి కామన్ ఎగ్జామినేషన్ పెట్టబోతున్నారా? ప్రభుత్వం యొక్క పాలసీ ఏమిటి? ఏమి నిర్ణయించారు?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—ఎక్కువ మంది పాస్ కావడానికి ఇంకా స్టాండర్డ్సు పెంచాలి. దాన్ని గురించి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 5వ క్లాసుకి కామన్ పరీక్షలు పెడుతున్నాము.

Sri A. Sreeramulu :-I am convinced that there is anarchy in the administration of this Department. As far as 7th Class is concerned, after the examinations were over, rules of promotion were drastically altered. According to the old rules i.e.. Rules of 1971, Class Marks were being accounted. All of a sudden, the Examinations were completed on 3rd March. On 5th March, Government issued orders changing the procedure. What exactly was the ground on which the Government came to this conclusion after the completion of the examinations. Is it a fact that some of the parents of the boys have challenged this particular decision of Government in the High Court?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :— 1971 రూల్స్ ప్రకారం 15 శాతం క్లాసు మార్కులు రావాలి. అంటే స్కూలు రికార్డ్సులో 15 శాతం రావాలి. పబ్లిక్ పరీక్షలో 15 శాతము రావాలి. ఈ రెండూ కలిపి 30 కావ్స్ కావాలి. తెలుగు 30 శాతము, హిందీ 15 శాతము, ఇంగ్లీషు 30 శాతము, లెక్కలు 25 శాతము, జనరల్ సైన్స్, సోషల్ స్టడీస్ 25, 25 రావాలి. ఈ మార్కులు స్కూలు రికార్డ్సులో వచ్చినా, పబ్లిక్ పరీక్షలో వచ్చినా పాస్ అవుతున్నారు. జరుగుతున్నది ఏమిటి అంటే స్కూల్ రికార్డులలో కుశప్ చేస్తున్నారు. అందుచేత 30 మార్కులు స్కూలు రికార్డులలో వస్తే పబ్లిక్ పరీక్షలో సున్నా వచ్చినాకూడా పాస్ అవుతున్నారు. ఈ విధంగా స్టాండర్డ్సు పడిపోతున్నాయి. అందుకని దానిని మేము 25 శాతము మినిమం మార్కులు పబ్లిక్ పరీక్షలో రావాలి అని పెట్టాము 25 శాతము అంటే

12½ మార్కులు. మిగతా 17½ స్కూలు రికార్డులో రావాలి. అట్లా పెడితే 27 శాతమే పాస్ అయ్యారు. దానిమీద రిప్రజెంటేషన్స్ వస్తే మళ్ళీ దానిని రిలేక్స్ చేసి 15 శాతము చేశాము. 7½ మార్కులు కనీసం పబ్లిక్ పరీక్షలో రావాలి అని పెట్టాము. దానివల్ల 54 శాతం పాస్ అయ్యారు.

Sri A. Sriramulu:-My question is not answered. Government should have woken up much earlier than the date of the examination. Examination was completed on 3rd March. On 5th March, Government all-of-a sudden revised the procedure and the students had no idea how the papers are going to be valued. What exactly was the provocation of the Government to alter the procedure after the examination?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— మార్చి 5 న ఆర్డర్లు ఇచ్చిన మాట నిజమే. అప్పటికి మేము డెసిషన్ తీసుకోవడం జరిగింది. ఆలస్యమైన మాట నిజమే. అంత మాత్రాన పబ్లిక్ పరీక్షలు అయిపోయినాయి కాబట్టి రూల్స్ చేయకూడదని ఎక్కడా లేదు.

శ్రీ పి.వి.కె. రావు — మంత్రిగారు 12 సంవత్సరాల పిల్లవాళ్ళమీద ఇంత ప్రయోగం చేసేట్లయితే ఈ ఆంధ్ర రాష్ట్రం భరించగలదా? 12 సంవత్సరాల వయస్సు గల వాళ్ళను మీరు 74 శాతం ఫెయిల్ చేసి పారేశారు అంటే ఈ లోపము ఎవరిది? అది విద్యావిధానంలో లోపమని అంటున్నాను. దీనికి సిద్ధాంతాలు వల్లిస్తారా? తరువాత 74 శాతము ఫెయిల్ చేయడం తప్పు అని ఒప్పుకొని తరువాత 50 శాతం ఫెయిల్ చేశారా? కనుక దీనిపైన ఒక సమగ్రమైన విధానాన్ని నిర్ణయించడానికి ఎందుచేత సరి అయిన విద్యావేత్తలచేత ఒక పోలసీని ఎందుకు అమలుపర్చకూడదు?

శ్రీ యమ్. వి. కృష్ణారావు :—ఏడవ తరగతి పరీక్షలను గురించి దర్యాప్తు చేస్తున్నాము. స్కూలు ఎడ్యుకేషను డైరెక్టరు అధ్యక్షులుగా ఒక కమిటీని వేయడం జరిగింది. వారు దర్యాప్తు చేస్తున్నారు. దీనిని సక్రమమైన పద్ధతిలో పెట్టడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

Taking of Grants in the name of Bogus Educational Institutions

38—

o7380 Q.—Sri P.V. Ramana (Anakapalli) .—Will the Minister for Education and Cultural Affairs be pleased to state :

(a) whether any instances of taking grants in the name of bogus educational Institutions have come to the notice of the Government, and

(b) If so, the action taken by the Government in the matter

Sri M. V. Krishna Rao:—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ పి. వి. రమణ :—స్కూలు పేరుతో కాకపోయినా కొంతవరకైనా తప్పుడు పద్ధతులలో డ్రా చేశారా ?

9-30 a. m. శ్రీ యమ్, వి, కృష్ణారావు :—దానికి జిల్లా లెవెల్‌లో డి.ఇ ఓ. జిల్లా పరిషత్తు సెక్రటరీ, గెజిటేడ్ ఇన్‌స్పెక్టర్లతో ఒక కమిటీని వేశాము. వారు రిపోర్టును సేకరిస్తున్నారు. 6 జిల్లాల నుంచి రిపోర్టులు వచ్చినాయి. అన్ని జిల్లాల నుండి రిపోర్టులు వచ్చిన తరువాత చర్య తీసుకుంటాము.

## Decision and Resolutions Adopted in the Harijan Conference in Nizamabad District.

89—

*8173 Q.—Sri M. Narayan Reddy (Bhodan):—Will the Minister for Social Welfare and Technical Education be pleased to state:

(a) whether the 'Harijan Conference' in Nizamabad district has been organised on 25th and 26th March, 1976 and if so, the nature of decisions and resolutions adopted in the conference,

(b) the nature of followup action tuken or proposed to be taken for the implementation of the resolutions adopted in the conference.

(c) whether any extra financial allocations have been made towards the implementation of these resolutions, and

(d) whether any administrative machinery' has been created as the district level to pursue action on a permanent and continous basis for the implementation of the decisions and resolutions adopted or to be adopted in future conferences?

The Minister for Social Welfare (Sri B. Sreerama Murthy)(a):—Yes, Sir. The Harijan Conference held at Nizamabad made several recommendations on the Social, Educational and economic problems of Sc duled Castes.

( ) The resolutions passed at the Nizamabad Conference were consid ed by the State Harijan Conference held in April, 1976. The consolidated recommendations made by the State Harijan Conference are under consideration of Government.

c) No, Sir,

(d) No, Sir.

Sri M. Narayan Reddy:—Sir, several important resolutions and decisions were made in the Conference which aroused lot of hopes and aspirations among the Harijans. You have seen that for the first time a large number of Harijans from all over the districts assembled in one conference. What is the machinery that is provided at the district level to pursue all those resolutions? Otherwise, they will get frustrated. Whether any financial provision is created for this?

శ్రీ బి. శ్రీరామ మూర్తి :—రాష్ట్ర స్థాయిలో సభ జరుగుతుంది. జరగబోయే సమావేశానికి జిల్లాస్థాయిలో కూడ సమావేశాలు పెట్టి రికమెండేషన్స్‌ని పంపించాలని చెప్పాము. వారు పంపించిన తీర్మానాలను రాష్ట్ర మహాసభ ఆలోచనచేసి, సమగ్రమైన నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వమునకు పంపించినది. రాష్ట్ర స్థాయిలో జరిగిన మహాసభ చేసిన తీర్మానాలు ప్రస్తుతము ప్రభుత్వ ఆలోచనలో వున్నవి. వివిధ డిపార్టుమెంట్స్‌లో చెక్ అప్ చేయడం, వాటిమీద నిర్ణయానికి రావడం జరిగిన తర్వాత ఉత్తర్వులు జారీ చేయవలసివుంది. In pursuance of the Harijan Conference, the Chief Minister himself made an announcement during the Conference itself. ఆ రకంగా చేసిన ప్రకటన సారాంశము చెప్పాలంటే చెబుతాను. 77,000 మంది మొత్తము విద్యార్థులు వుండగా 41,000 మందికి టెక్స్ట్ బుక్స్ వస్తూ వుండేవి.

Mr. Speaker :—Whether any machinery has been created ?

Sri B. Srirama Murthy :—The question of setting up a machinery, particularly for the purpose at the district level does not arise.

శ్రీ జె. వెంగళరావు :—డిస్ట్రిక్ట్ లెవెల్ మెషినరీ ఎట్లా వుంటుంది స్టేట్ లెవెల్‌లో వుంటుంది.

SETTING UP OF MUNSIFF MAGISYRATE COURT AT PARKALA

90—

*8330 Q.—Sri D. Venkatesam (Kuppam) :— Will the Minister for Law be pleased to state:

(a) whether there is any proposal to set up a Munsiff Magistrate Court at Parkala in Warangal District ;

(b) whether it is a fact that the High Court has recommended for setting up of the same ; and

(c) if so, when it will be started?

The Minister for Law (Sri Asif Pasha)—(a) Yes Sir.

(b) Yes Sir.

(c) A proposal has been received from the High Court for setting up a Munsiff Magistrate's Court at Parkal, and it is under consideration

Sri D. Venkatesham :—When was the proposal received by the Government? How long back and when it is going to be finalised?

Sri Asif Pasha ;—The proposal was received sometime in August 75 and it is under consideration of the Government.

## WRITTEN ANSWERS TO QUESTIONS (STARRED)

### EXEMPTION OF TRACTORS FROM SALES TAX

76—

*8249 Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Finance be pleased to state:

(a) whether the Govt. propose to exempt the Tractors from sales tax;

(b) if so, when; and

(c) whether the Govt. are aware of the fact that some States like Haryana and Punjab are levying only nominal sales tax on each vehicle?

A :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) In Punjab and Haryana the rate of tax is as follows :

| | | Tractors manufactured in India. | Tractors imported from abroad. |
|---|---|---|---|
| Haryana | .. | 4% | 6% |
| Punjab | .. | 1% | 3% |

### COMPLETION OF PRIMARY HEALTH CENTRE BUILDING OF CHALPUR, MULUG TALUK.

80—

*7734—(I) Q.—Sarvasri Santhosh Chakravarthy and Kasani Narayana (Jangoan) :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether the Primary Health Centre building of Chalpur village Mulug Taluk, Warangal district, is incomplete for the last ten years for want of funds;

(b) if so, when it will be completed and how much amount is required for completion; and

(c) whether the Public has given their share of contribution?

A—

(a) Yes, Sir,

(b) An amount of Rs. 30,000/- is required for completion of the building. Instructions have been issued to Block Development Officer, Panchayat Samithi, Mulug and Secretary, Zilla Parishad, Warangal to complete the work without further delay.

(c) Land measuring 2.12 acres was donated by Sri B. Venkata Rao and an amount of Rs, 8,137/- was realised from the public contriubtions,

Protected water supply schemes to Kanigiri

85—

*7739 (N) Q. Sri S. Papi Reddy (Kanigiri) :—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether protected water supply scheme, Kanigiri, Prakasam district, was inaugurated by the hon. Chief Minister ;

(b) When it was inaugurated ;

(c) whether drinking water is supplied to Kanigiri town by this protected water supply scheme ; and

[d] if not, why and from when ?

A.—(a) Yes, Sir.

[b] 18th October, 1975.

[c] Yes Sir, from 27-3-1976.

[d] Does not arise.

## MATTER UNDER RULE 329

RE : (1) "Death of four persons due to roof fall in Kalyani Khani at Bellampalli on 17-7-1976.

శ్రీ బి. రామశర్మ :—ఈ నెల 17వ తేదీన బెల్లంపల్లి వద్ద కళ్యాణీ ఖని బొగ్గు గనిలో ప్రమాదము జరిగి కుసుమ దుర్గయ్య రాళ్ళ చంద్రయ్య, ఇసికెళ్ళ రాజయ్య అను ముగ్గురు కార్మికులు మృతి చెందారు. ఇద్దరికి గాయాలు తగిలినవి. గత శాసనసభ సమావేశ సమయములో కూడా ఇదే గనిలో ప్రమాదము జరిగి కార్మికులు చనిపోవడం జరిగింది. గనులలో పనిచేసే కార్మికుల ప్రాణాలకు భద్రతలేని పరిస్థితి ఏర్పడుతూ వుంటే మేనేజిమెంటు దానిని నిర్లక్ష్యముచేస్తూ వారి ప్రాణాలను బలికొనే పరిస్థితిని కల్పిస్తున్నారు. ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా మేనేజిమెంటు తీసుకొంటున్న చర్యలు ఏమిటి ? కార్మిక శాఖ ఉద్యోగులు అక్కడకు వెళ్లి ఈ గనుల పరిస్థితి ఎట్లా వుంటున్నది, కార్మికులకు భద్రత కల్గించే విధంగా వున్నదా లేదా అనేది పరిశీలన చేస్తున్నారా లేరా? ఇటువంటి ప్రమాదాలు జరుగుతూవుంటే కార్మికులు పనిచేయడం సాధ్యము కాని విషయము. వారి ప్రాణాలకు భద్రత కల్గించవలసిన అవసరం వుంది. ఇక్కడ ఈ ప్రమాదానికి గురి అయిన వారి కుటుంబాలకు ఏ విధమైన సహాయము చేస్తున్నారనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. అంజయ్య :—సింగరేణి కాలరీస్ వారు కార్మికుల సేఫ్టీ గురించి అన్ని చర్యలు తీసుకొన్నారు.

Sir, the following persons died due to rooffall in Kalyani Khani at Bellampalli in third shift on 17-7-76 at about 2-3o hours.

1. Sri Kusuma Durgaiah, Mining Sirdar
2. Sri Rolla Chandriah, Timberman
3. Sri Iskella Rajaiah, imberman
4. Sri Uttapalli Narasimha Rao, Timberman.

Sri Dugam Yella Posham, Coalfiller was seriously injured. The Central Govenment is the appropriate Government to cause an enquiry into the cause of the accident. The cause of accident is already under investigation by the officers of the Management of Singareni Collio-ries and the officers of the Directorate General of Mines Safety (Ministry of Labour and Employment).

All necessary assistance has been rendered to each of the fami-ly of the deceased including payment of Rs.500/- ex-gratia.

re : (2) Moratorium of Loans taken by the Village Poor.

శ్రీ సి. వి. కె. రావు :—మన రాష్ట్రములో పేద ప్రజల అప్పులమీద మారిటోరియం ప్రకటించినమీదట గ్రామాలలో వున్న పేదరైతాంగము, పేదప్రజానీకము యొక్క అప్పులు చెల్లింపుకు రక్షణ కల్పించడానికి, మనీ లెండర్స్ వారి నుంచి తప్పించడానికి ప్రభుత్వము తీసుకొనే చర్యల గురించి చెప్పవలసి వుంది. రిలీఫ్ మెజర్స్ తీసుకురావాలి ఈ సందర్భంలో దీనిని వమ్ము చేయడానికి దెబ్బ తీయడానికి ప్రజలను పీడించే శక్తులు వీరిమీద కేసులు పెట్టడం. డిక్రీలు పొందడం జరిగింది. సుమారు 22,000 కేసులు బనాయించారని, ముఖ్యమంత్రి గారు ఒకసారి చెప్పారు. 1400 డిక్రీ పిటిషన్స్ కూడ అమలులో పెట్టబడతాయి. మనము తల పెడుతున్న ఆర్ధిక సంస్కరణలను కొద్దిమంది మనీ లెండర్స్ వమ్ము చేయడానికి, సామాన్య ప్రజానీకమునకు హింసకు గురిచేయడానికి వూనుకుంటున్నారు. ఈవిషయము ముఖ్యమంత్రిగారికి తెలిసి ప్రకటన చేశారు. గ్రామాలలో వున్న పేద రైతులు?
9.40 a.m. చిన్న చిన్న వృత్తులవారికి రక్షణ కల్పించడానికి రిలీఫ్ మెజర్స్ తక్షణమే అమలు చేస్తామని, శాసనమును తీసుకువస్తామని ప్రకటించారు. ఈ సమావేశం జరుగుతున్న సందర్భములో దానియొక్క సూత్రాలు ఏమిటనేది వివరించాలని కోరుతున్నాను ఈలోగా రాష్ట్రంలో ఈ పీడనకు గురి అయిన పేద ప్రజలు అనవసరమైన బాధలకు గురి కాకుండా ఏమి రక్షణలు కలుగు చేస్తారని అడుగుతున్నాను వేరే శాసనము తీసుకురావాలని ఉద్దేశపడుతున్నట్లు చెబుతున్నారు. ఆ శాసనం ఈ సమావేశంలో తీసుకువస్తారా అని అడుగుతున్నాను వాటి మూల సూత్రాలు వివరించవలసిందిగా కోరుతున్నాను. ఉద్దేశ్యం మంచిదే. నేను కాదనడం లేదు; వడ్డీ వ్యాపారుల వారి నుండి వేలాది గ్రామీణ పేద ప్రజలను రక్షించటానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఈ నోటిసు ఇచ్చాను.

Sri . V. Keshavulu ;—This Government promulgated the Andhra Pradesh......

Sri, C.V.K, Rao :—Point of Order, Sir, The Chief Minister made an announcement and that being the position it is better for him to answer.

శ్రీ జె. వెంగళరావు :—Rural Indebtedness వెంకట్రామారెడ్డిగారి పోర్టు ఫోలియో. ఆయన లేకపోతే ఆయన తరపున వీరు స్టేట్‌మెంట్ చేస్తున్నారు.

Sri K. V. Keshavulu :—This Government promulgated the Andhra Pradesh Indebted Agriculturists, Landless Labourers and Artisans (Temporary Relief) Ordinance on 26th August 1975 which was subsequently replaced by the Andhra Pradesh Indebted Agriculturists, Landless Labourers and Artisans (Temporary Relief) Act 1976. The Act will be in force till 25th August 1976 The Government have power to extend the time for one more year. The essential provision of the Act is that the recovery of debts not exceeding Rs. 1,000/- due to private money lenders of Agriculturists, Landless Labourers and artisans is postponed by one year, i.e., till 25th August 1976.

2. As a result of the moratorium the following information has been received from the High Court.

| | | |
|---|---|---|
| (a) | Number of suits against agriculturists pending as on 26-8-975. | 21,946 |
| (b) | Amount involved in the suits | Rs. 5,64.65,972.00 |
| (c) | Number of execution petitions stayed consequent on the promulgation of the legislation. | 1,408 |

3. To meet the consequential credit squeeze from the traditional money lenders, Government have issued directions that 75% of the borrowings of Cooperative credit societies should be sanctioned for small farmers. that loans be given for consumption purposes upto Rs. 250 for each member and that the membership in the Cooperative Credit Societies should be thrown open to all eligible persons.

4 The question of giving a more substantial relief from indebtedness to the above categories of persons by way of a permanen legislation is under active consideration of the Government.

శ్రీ సి. వి. కె. రావు :—దీనికి సంబంధించిన లెజిస్లేషన్ ఆలోచనలో వుందన్నారు ఈ సమావేశంలోనే తీసుకువస్తే అవన్నీ స్టడీ చేయడానికి వీలుంటుంది. 1480 డిక్రీలు వున్నాయన్నారు. వాటిని ఆపు చేయాలి కదా 250 లోన్ అని సీలింగ్ పెట్టారు. అది ఏ విధంగా సరిపోతుంది ? తిరిగి ఎలాగూ వారి నుండి వసూలు చేసేదే కాబట్టి ఆ డబ్బును ఎక్కువ చేయడం మంచిది;

శ్రీ కె. వి. కేశవులు :—బిల్లు తయారుగా వుంది కాని ఈ సమావేశంలో తీసుకురావడానికి ఇబ్బంది వుంది. సంవత్సరం పొడిగించటానికి గవర్నమెంటుకు అధికారం వుంది, బిల్లు రాకపోయినా సంవత్సరం ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుంది. 250 రూపాయలు చాలదన్నారు. అది పెంచడానికి అవకాశం వుంది. ముఖ్యమంత్రి గారు చేసిన ప్రకటన గురించి వారు ప్రస్తావించారు ఆ ప్రకటనకు ఏ విధంగా షేప్ తీసుకురావాలి, ఏ విధంగా బిల్లు తయారుచేయాలి అని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది ఇప్పుడు కాకపోతే వచ్చే సెషన్‌లో వస్తుంది;

## Calling Attention to Matters of Urgent Public Importance

(1) re: The removal of the houses belonging to Pitehigunta Community at Kattubaddipalem village of Kovur taluk, Nellore District on 17-7-1976,

The Minister for Revenue ( Sri P. Narasa Reddy ):—Sir S, No· 810/1/10 of Vovveru in Kovur Taluk. Nellore Dist. Ac. O 67 Cents originally clasified as cattle stand poramboke and trasferred to Assessed waste dry was assigned to Sri Bellamkonda China Appayya for cuttivation purpose. On objection by Girijans the Tahsildar, Kovvur inspected the lands, cancelled the assignment land and allotted the land, to Girijans for house sites. On approch by Sri China Appayya the High court of Andhra Pradesh in W.P.M.P.No. 1896/76 in (W· P. 1169/76) on 26-3-1976 suspended the operation of Tahsildar orders cancelling D. Form Patta to China Appayya. Meanwhile Cina Appayya filed Civil Suit in O. S. No.41/76 in District Munsif Court, Kovvur for possession of land and obtained ex-parte order in E.P. No.84/76 and took possession of the land by evicting the three huts in the area on 17-7-1976 with the assistance of the Court Amin and the Police. Alternative sites offered by the Tahsildar on 17th itself were refused by the Girijans. Instructions were issued to show alternate sites in view of High Court's order. Only three huts were removed but not 20.

శ్రీ ఓ. వెంకట సుబ్బయ్య (వెంకటగిరి) :— వేరే సైట్ చూపించారని చెప్పారు. వున్న గుడిసెలు తీసేశారు. వారికి ధన సహాయం చేస్తున్నారా?

శ్రీ పి. నరసా రెడ్డి :—ఫైనాన్షియల్ ఎసిస్టెన్స్ జనరల్ స్కీమ్సుకు ఇవ్వడం లేదు. సైట్స్ ఇస్తున్నాము.

Mr. Speaker :—Whether any financial assistance will be given?

Sri P. Narasa Reddy :—To obviate the orders of the High Court we are going to give it, but the Girijans insist that the same must be given It will be a long drawn procedure. సివిల్ సూట్స్ తేలే వరకూ ఆలస్యం అవుతుంది. వారికి ఆల్టర్నేటివ్‌గా ఈ ఏర్పాటు చేస్తున్నాము.

(2) re : Large number of failures in the re-examination conducted for the Intermediate Students belonging to Rayalaseema region in the English Second Paper.

Sri M. V. Krishna Rao:—Sir, There was leakage of question paper in English paper II, on account of distribution of question paper II in English instead of paper I scheduled for that day at Jammulmadugu Junior College, Cuddapah District, On the basis of the report of the District Educational Officer and police about the

possible spread of the leakage of paper II in English, reexamination in English paper II in Rayalaseema area was conducted. Another question paper in English paper II was re-set as per the Syllabus. Out of 14, 925 candidates appeared, 5,903 passed in paper I English and 7,231 passed in English paper II (Re-Examination) Thus it is not correct to say that a good number of students failed in the re-examination in paper II as nearly 50% students have passed.

The Board of Intermediate Education has not made any recommendation to the State Government for granting moderation. Therefore it is not correct that the Board recommended to add 10 marks in moderation. The results of the S. C. and the Intermediate Examinations held during March, 1976 were considered by the Goverment and noted that this year, since the usual moderation has not been applied, the failure rate has been somewhat high. To ensure the candidates who secured border line marks also become eligible for higher studies, moderation to the extent of a total of five marks in the aggregate in such subject or subjects. which may be most advantageous to the cadidates was allowed to the Intermediate Examination March. 1976.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—జమ్మలమడుగు సెంటరులో ఇంగ్లీషు ఫస్టు పేపరు బదులు సెకండ్ పేపర్ యిష్యూ చేశారు. దానికి బాధ్యులైన వారి మీద చర్య తీసుకున్నారా లేదా అన్నది కూడా ప్రకటించవలసిందిగా నేను నా నోటీసులో ఇచ్చాను. దానికి సమాధానం చెప్పలేదు. నేను ఇంకో విషయం కూడా అడిగాను. రాయలసీమ వరకే రీ ఎగ్జామినేషన్ ఎందుకు కండక్టు చేశారు. జమ్మలమడుగుకు నెల్లూరు ఎంత దూరమో గుంటూరు అంతే దూరం. అనంతపురం అంతే దూరం. అన్ని సెంటర్స్‌లోనూ రీ ఎగ్జామినేషన్ కండక్టు చేయకుండా ఒక్క రాయలసీమలోనే ఎందుకు కండక్టు చేయవలసి వచ్చింది? ఒక్క రీజియన్‌లోనే పెట్టడానికి కారణం ఏమిటి? ఇంటర్‌మీడియట్‌లో ఎంత పర్సంటేజ్ ఫెయిల్ అయ్యారు, దానిని నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు? వాటిని వివరించండి.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అధ్యక్షా, యీ పేపర్ లీకేజీకు కారణము అయినవారిని సస్పెండ్ చేయడము జరిగింది. అక్కడ ఎంక్వయిరీ చేయించి 9-50 a. m. అక్కడ ఉన్న లెక్చరర్స్‌ను ఇమీడియట్‌గా ట్రాన్స్‌ఫర్ చేయడము జరిగింది. ఇపుడు రాయలసీమ ఏరియాలోనే యీ రీ ఎగ్జామినేషన్స్ ఎందుకు పెట్టారు? మిగతా చోట్ల ఎందుకు పెట్టలేదు అని అన్నారు. ఎందుకు ఇట్లా చేసాము అంటే అక్కడ ఇన్‌వెస్టిగేషన్ పోలీసు ఇంటెలిజెన్స్ వారి సహాయముతో చేస్తే యీ లీకు అయిన పేపర్లు మూడు జిల్లాలలో మాత్రమే తెలిసినట్లు తేలింది. కొన్ని సెంటర్స్ వారికి మాత్రమే తెలిసింది. అయినా అటు మొత్తం రాయలసీమ 4 జిల్లాలలోకూడా యీ రీ ఎగ్జామినేషన్ పెట్టాము. మొత్తము అన్ని సెంటర్స్‌లో కూడా పెట్టాము. ఎక్కడయినా

లీకు అయి స్ప్రెడ్ అయి ఉండవచ్చునని యిట్లా చేసాము. రాష్ట్రములోని ఇతర ఏరియాలకు ఆ పేపర్లు వెళ్ళలేదు. అందువల్ల ఆ రాయలసీమ ఏరియాలో మాత్రమే పెట్టడము జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—ఎంత పర్ సెంటేజ్ యీ యింటర్ మీడియట్ ఎగ్జామినేషన్‌లో ఫెయిల్ అయ్యారు? అట్లా ఫెయిల్ అయిన మూలంగా యీ రీ ఎగ్జామినేషన్ పెట్టడము జరిగింది. తరువాత మోడరేషన్‌లో 5 మార్కులు యాడ్ చేయడానికి కేబినేట్ అనుమతి యిచ్చింది. ఇంకొక 5 మార్కులు కూడా యాడ్ చేయడానికి అవకాశము ఉంటే పరిశీలిస్తారా ? మరి భవిష్యత్తులో ఇంతమంది ఫెయిల్ కాకుండా ఉండేందుకు నివారణ ఉపాయాలు ఏమి ఆలోచిస్తారు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—అధ్యక్షా మార్చి 1976లో 21.5 శాతము పాస్ అయినారు. తరువాత మోడరేషన్ ప్రకారముగా 25.3 శాతము పాస్ అయినారు. తరువాత 5 మార్కులు కూడా మేము యివ్వడానికి కారణము యీ సంవత్సరము మోడరేషన్ చేయవద్దని అనుకున్నా మరల యీ 5 మార్కులు యివ్వడానికి కారణము యీ సంవత్సరం పెర్సెంటేజ్ తక్కువ వచ్చిందని, పైగా యిందువల్ల కొన్ని కాలేజీలు క్లోజు అయ్యే పరిస్థితి రావడము మూలముగా యిట్లా చేసాము. ఇట్లా మార్కులు వేయడము అనే పద్ధతి ఉంటే యీ విద్యార్థులు కాపీలు కొట్టడము జరుగుతుందని యీ మోడరేషన్ అనే పద్ధతి లేకుండా కట్టుదిట్టాలు చేయడము జరిగింది. లేకపోతే ఉదారంగా మార్కులు వేసే పద్ధతిలో మార్కులు వేసి పాస్ చేస్తారు అనే అలసత్వము యీ విద్యార్థులలో కలిగి విద్యయొక్క స్టాండర్డు పడిపోతుంది. అందువల్ల యీ పిల్లలకు ఆశక్తి కలిగించాలని మోడరేషన్ అనేది తీసివేయడము జరిగింది. అయినా ముఖ్యమంత్రిగారు 5 శాతము మార్కులు కలపడానికి నిర్ణయము తీసుకోవడము జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—అధ్యక్షా, యిట్లా 5 మార్కులు కలిపినా 100కి 25 మంది మాత్రమే పాస్ అయినారు. 75 మంది ఫెయిల్ అయినారు. మీరు యిన్ని ఫెయిల్యూర్స్ లేకుండా ఉండేదానికి నివారణోపాయం ఏమి ఆలోచిస్తున్నారు ? ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—ముందుగా యీ సంవత్సరం నుంచి పిల్లలు బాగా చదవడము, బడి పంతుళ్ళు పిల్లలకు శ్రద్ధతో చదువు చెప్పడం, తరువాత పిల్లల తలిదండ్రులు తమ పిల్లల విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవడము — యీ మూడు పనులు ముందుగా జరిగితే అవే నివారణోపాయాలు అవుతాయి.

## PAPERS LAID ON THE TABLE

G. O. Ms. No. 390, Revenue, dated 2-4-1976
and
G. O. Ms. No. 488, Revenue dated 28-4-1976

Sri P. Ranga Reddy:—Sir, I beg to lay on the table a copy of the Notification issued with G.O. Ms. no. 390, Revenue dated 2-4-1976 and published at page 82 of Rules supplement to Part I of the Andhra Pradesh Gazette dated 6th May, 1976, amending the Andhra Pradesh General Sales Tax Rules, as required under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

Sir, I also beg to lay on the table a copy of the Notification issued with G. O. Ms. no. 488, Revenue dated 28-4-1976 and published at pages 205-206 of the Rules supplement to Part II of the Andhra Pradesh Gazette dated 13th May, 1976, amending the Andhra Pradesh Entertainments Tax Rules, as required under section 16 (6) of the Andhra Pradesh Entertainments Tax Act, 1939.

G. O. Ms. no. 620, Labour Emp. & Tech. Edn. Dt. 28-6-1976

Sri T. Anjaiah;- Sir, I beg to lay on the table a copy in each of the Notifications issued in G O Ms. no. 620, Labour Employment and Technical Education (S) Department dated 28-6-1976 and G. O. Ms. no. 621, Labour, Employment & Technical Education (S) Department, Dated 28-6-1976 as required under Sub-Section (3) of Section 40 of the Industrial Disputes Act, 1947.

G. O. Ms. no. 469, Industries & Commerce Dt. 26-5-1976.

Sri K. V. Kesavulu ;—Sir, I beg to lay on the table a copy of each of the Notifications issued in G O. Ms. no. 469 Industries and Commerce, dated, 26-5-1976 and G. O Ms. no. 470 Industries and Commerce, dated, 27-5-1976 as required under Section 6 of the Andhra Pradesh Relief Underfakings (Special Provision) Act, 1971.

Consolidated accounts of Z. Ps and P. Ss, for the year 1969-70

Sri Lakshman Das :—Sir, I beg to place on the table a copy of the consolidated accounts of Zilla Parishads and Panchayat Samithis for the year 1969-70 together with an audit review furnished by the Additional Examiner of Local Fund and Panchayati Raj Accounts, Andhra Pradesh, Hyderabad with reference to the recommendation of the Public Accounts Committee made on 21-8-1972.

Mr. Speaker :—Papers laid.

## Presentation of the Report of the House Committee on the Girijan Cooperative Corporation.

Sri M. Narayana Reddy :—Sir, I beg to present the Report of the House Committee relating to the deficits and misappropriations etc. in the Girijan Cooperative Corporation.

Mr. Speaker ;—Report Presented.

## Motion under Rule 187 of the Assembly Rules.

Re ; Leave of absence to Sri Shafi-ur-Rahaman M.L.A.

Sri Syed Hassan :—Sir I beg to move that under Rule 187 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, leave of absence be granted to Sri Shafi-ur-Rahman, M L.A. till the end of July, 1976 as he was admitted in the Hospital at Banglore.

Mr. Speaker ;—Motion moved.

The question is :

"That Under Rule 187 of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, leave of absence be granted to Sri Shafi-ur-Rahman, M.L.A. till the end of July, 1976 as he was admitted in the Hospital at Banglore".

Motion was adopted.

Sri C. V. K. Rao :—Sir, our collegue Sri Shafi-ur-Rahman met with an accident at Banglore and it is an unfortunate thing. Necessary medical assistance should be given to him since he was in a different State altogether. I hope the Chief Minister........

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, యీ మెడికల్ అసిస్టెన్స్ విషయంలో మేము ఇదివరకే యాక్షన్ తీసుకున్నాము ఒక నెల క్రితమే యాక్షన్ తీసుకోవడము జరిగింది. మొదట నా వద్దకు యీ రెహమాన్‌గారికి యాక్సిడెంటు జరిగినట్లు శ్రీ రంగదాసుగారు చెప్పారు. దానిమీద వెంటనే మన ఆశిఫ్ పాషా గారు ఆయన దగ్గరకు వెళ్ళి చూసి వచ్చారు. ఆయన వైద్య విషయంలో రెహమాన్‌గారిని అక్కడ నుంచి మూవ్ చేయడానికి చూస్తే ఆయన అంగీకరించలేదు బెంగుళూరులోనే వుండి ట్రీట్‌మెంటు తీసుకుంటామని చెప్పినారు. ఆయన ట్రీట్‌మెంటుకు ఎంత ఖర్చు అయితే అంతా గవర్నమెంటు భరిస్తుంది.

## ANNOUNCEMNT

re: Time fixed for the receipt of Amendments to certain Bills.

Mr. Speaker:— I am to announce to the House that amendments to the following three Bills will be received up to 4-00 p.m. on Saturday the 24th July, 1976.

(1) The Andhra Pradesh Municipalities (Fifth Amendment) Bill, 1976.

(2) The Andhra Pradesh University Acts (Amendment) Bill, 1976.

(3) The Andhra Pradesh Cooperative Societies (Second Amendment and Valition, Bill, 1976,

Mr. Speaker: — I am to announce to the House that amendments to the following two Bills will be received up to 4-00 p. m. on 26-7-1976.

(1) The Andhra Pradesh (Krishna & Godavari Delta Area) Drainage Cess (Amendment) Bill, 1976.

(2) The Andhra Pradesh Indian Medicine and Homeopathy Bill, 1976.

## GOVERNMENT BILLS.

The Andhra Pradesh Andhra Area estates abolition and conversion into ryotwari Amendment Bill, 1976.

Sri P. Narasa Reddy:— Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh (Andhra Area) Estates Abolition and Conversion into Ryotwari Amendment Bill, 1976.

Mr. Speaker :— Motion moved.

The question is.

"That leave be granted to introduce the Andhra Pradesh Andhra Area Estates Abolition and Conversion into Ryotwari Amendment Bill, 1976".

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Marriages validation (Repeal) Bill, 1975.

Sri J. Vengal Rao:— Sir, "I beg to move for the continuance of the Andhra Pradesh Marriages Validation (Repeal) Bill, 1975"

Mr. Speaker.— Motion moved.

The question is :

"That the Andhra Pradesh Marriages validation (Repeal) Bill, 1975 be continued".

The motion was adopted.

## STATUTORY RESOLUTION

Disapproing the A.P. Gram Panchayats Amendment Ordinance, 1976

Sri C. V. K. Rao :—Sir, I beg to move:

"That this House disapproves the ordinance called Andhra Pradesh Gram Panchayats (Amendment) Ordinance, 1976 promulgated by the Governor on 13th May, 1976.

Mr. Speaker;—Resolution moved .

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, మిత్రులు సి.వి.కె. రావు గారు నా క్లారిఫికేషన్ వింటే వారు యీ స్టాట్యుటరీ రిజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకుంటారు, ఎందుకంటే మేము చేసిన పని తప్పులేదు ఈ ఎలక్షన్స్‌కు టైము అయిపోయింది. కాబట్టి ఆ టెరమ్‌ను మేము యిందులో ఎక్స్‌టెండ్ చేసినాము.

మిస్టర్ స్పీకర్ :—రెండు సంవత్సరములు ఎక్స్‌టెండ్ చేసారా ?

శ్రీ జె. వెంగళరావు :—లేదు యిదివరకు ఎక్స్‌టెండ్ చేసినది ఒక సంవత్సరము కాక యిపుడు ఒక సంవత్సరము మాత్రం ఎక్స్‌టెండ్ చేసాము. అందువల్ల మేము ఏమీ తప్పు చేయలేదు. అయినా 16,000 పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్సును ఎట్లా వేస్తాము ? ఈ పంచాయతీలను కంటిన్యూ చేయకుండా ఎట్లా ఉంటాము ? ఈ విషయము శ్రీ సి.వి.కె. రావు గారికి తెలిస్తే అసలు యీ రిజల్యూషన్ మూవ్‌చేసి ఉండేవారు కాదు.

10-00 a.m. శ్రీ సి. వి. కె. రావు :—అది నాకు తెలుసు. On a matter of Prin^iple, let me have an opportunity to discuss.

Mr. Speaker :—When the notice of a statutory resolution is given and the Government also comes with the Bill, the practice in Parliament as well as in other Houses is that both the Resolution and the Bill are discussed together.

Sri C. V· K. Rao :—The Goveɹnment is coming with a Bill after the ordinance is passed. It was promulgated and actually it is in force. Now I am questioning the very propriety of this Act. Therefore, you should give me an opportunity.

Mr. Speaker :—You will certainly be given an opportunity after he moves the Bill.

## GOVERNMENT BILL

## THE ANDHRA PRADESH GRAM PANCHAYATS (SECOND AMENDMENT) BILL, 19 6.

Sri L. Lakshmandas :--Sir, I beg to move :

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1976, be taken into consideration. "

Mr. Speaker :—Motion moved.

Sri C. V. K. Rao :—Mr. Speaker Sir, Now I raise a fundamental objection to the way in which the Governor is asked to promulgate the ordinance. Unless the Cabinet advises him as such, the Governor will not resort to the promulgation of ordinances. It has become a common practice to promulgate ordinance on any thing. It is not ood. We should respect the Legislature. The Legislature

is there to legislate. Under extraordinary circumstances alone, the Cabinet goes to the Governor for promulgation of ordinances. What is that extraordinary circumstance? Now the Legislature has become a subordinate wing and it has no authority whatsoever. It is a very sorry state of affair. Why do you promulgate an ordinance? The Legislature is there, the Government would have come before the House and get it passed. Why do you multiply work? Why do you ignore the very power and authority of the Legislature? It is not for the Hon'ble Speaker or for the Legislature to question the Governor; it is on the advice of the Minister that the Governor promulgates ordinances. Is the Government considering that promulgation is so important that the Governor should be asked to promulgate 7 ordinances? Therefore, I fail to understand that where are we going. If this is the position, it is really a very sorry state of affair. We are, as a matter of fact, distroying the very democratic set up of our country. To-day there may be one Government; tomorrow, there may be another party in power. Your dictatorial Government is there. This is only a show. For every thing, an ordinance will be promulgated. Therefore, I consider, on a matter of principle and in order to protect the interests rights and sovereignty of the Legislature, I would demand the Government, not to resort to this kind of tactics. If the Government wants that a piece of legislation is very urgent, you can get it done in the Legislature. We remember that on a previous occasion, the Legislature was summoned by telegrapic message. I see no reason whatsoever for the Government to belittle the Legislature and make it an ineffective instrument thereby bringing contempt to the very democratic system that exists in this Country. This is my objection.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఈ ఆర్డినెన్సు ఎందుకు తీసుకురావలసి వచ్చింది అనేది గౌరవ సభ్యులకు తెలుసు. జూన్ 30 తో అంతకు ముందు పొడిగించిన గడువు అయిపోతుంది, జూలైలో శాసన సభ సమావేశం అవుతుంది, యీలోగా కొత్త శాసనానికి వెంటనే బిల్లు తీసుకువస్తున్నాం. యీలోగా చాలా ముఖ్యమైన మార్పులతో తీసుకువస్తున్నాం అన్నప్పుడు మళ్ళీ కొంత కాలం పొడిగించవలసిన అవసరం వుంది, వారు చెప్పినట్లుగా లెజిస్లేచరును అగౌరవపర్చాలని, బీ-లిటిల్ చేయాలని కానే కాదు. చేయక తప్పదనే పరిస్థితులలో తీసుకురావడం జరిగింది. 30 వ తేదీతో అయిపోయేప్పుడు 16 వేల పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను వేయడం సాధ్యం కాదు, అందుచేతనే యీ ఆర్డినెన్సును తీసుకురావడం, యిందులో ఏ మాత్రం తప్పు లేదు, శాసన సభపట్ల ముఖ్యంగా ప్రభుత్వానికి ప్రభుత్వ పక్షానికి ఎంతో గౌరవం వుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తూ ఆ తీర్మానాన్ని ఉపసంహరించు కోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, జూన్ 30 వ తేదీతో యీ పంచాయతీల మెంబర్ల యొక్క టర్మ్ అయిపోతుంది గాబట్టి మే 13 నాడు తీసుకు

వచ్చామంటున్నారు. గవర్నరు వున్నారు, శాసన సభ్యులు వున్నారు, గవర్నరుగారు ఎలా వున్నారూ అలాగే శాసనసభ్యులుకూడా వున్నారు, కనుక ఇది శాసన సభలో తీసుకు రావలసినటువంటి శాసనం కాదా? జూన్ 30 తో అయిపోతుంటే మే 13 నాడు ఎందుకు తెచ్చారు? ఈలోగా శాసనసభను సమ్మన్ చేయవచ్చుగదా, యింతకుముందు చేశారు, యిప్పుడు ఎందుకు చేయలేము? శాసన సభ అవసరములేదు అనేపద్ధతులలో పోయేప్పుడు యీ శాసన సభయొక్క రోల్, వ్యవహారం చర్చించవలసి వుంటుంది. మంత్రులు ప్రధానం. గవర్నరుగారు మంత్రులు కలసి యీ దేశాన్ని ఏ విధంగా అయినా పరిపాలించ వచ్చునే తప్పుడు ధోరణి. ప్రజాస్వామ్య విరుద్ధ ధోరణి, చాలా రాద్ధాంతం వల్ల యిది వచ్చింది, నిజానికి ప్రభుత్వాన్ని, దీనిని ఎక్స్‌టెండు చేయవద్దు అనడం లేదు, శాసనం తీసుకురావద్దు అనడంలేదు, తీసుకురావడానికి తమకు బలం వుంది, అది రెండు నిముషాలలో తేల్చివేయవచ్చు, యీ పరిస్థితులలో మైనారిటీ ఒపీనియన్, కొద్ది మంది ఒపీనియన్ అయినప్పటికి, తిరస్కరించి, యీ విధంగా ఎందుకు అమలులో పెట్టవలసి వచ్చింది. 13 వ తేదీతో ఆఖరు అయిపోతుంది, 14 వ తేదీ నుండి అమలులో వుండాలంటే అది వేరే విషయం, జూన్ 30 వరకు టైము వుంటే 13 నాడు ఆర్డినెన్సు యిప్పించామంటే శాసన సభ చచ్చిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. కానిస్టిట్యూషన్‌లో ప్రొవిజన్ వుంది అంటే తమ యిష్టం వచ్చినట్లు వ్యవహరించుకోవచ్చునా? అందుచేత యీ సాకు పనికిమాలిన సాకు. ఒక సంవత్సరం పొడిగించారు, యింకొక సంవత్సరం మామూలుగా పొడిగించవచ్చు. ఒక సంవత్సరం పొడిగించిన మీదట ఇంకొక సంవత్సరం మీరు పొడిగించుకో

10-10 a. m. వచ్చు. ఎన్ని సంవత్సరాలు అయినా అలాగ పొడిగించుకోవచ్చు అనే ధోరణి క్రింద ఉందన్నమాట. ఒకేసారి రెండు సంవత్సరాలు పెట్టారన్నమాట. ఇలాగ పెట్టేబదులు ఇష్టం వచ్చినన్నిసార్లు పొడిగించుకోవచ్చు అని ఉంటే సరిపోతుంది. ఈ వ్యవహారం బాగుండలేదు. శాసన సభను పిలచి ఏ శాసనం ఉన్నా దానిముందు పెట్టడం జరగాలి. అలాగ చేస్తే ప్రజాస్వామ్యాన్ని, మనలను ఎన్నుకున్న ప్రజలను గౌరవించినట్లు అవుతుంది. లేనిపక్షంలో నామినేట్ చేసినటువంటి గవర్నరు, ఇక్కడ శాసన సభకు బాధ్యత కలిగినటువంటి మంత్రులు లాలూచీ అయిపోయి శాసన సభను ఈనాడు కించపరుస్తున్నారని నేను హెచ్చరిస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:—శాసన సభ సమావేశం లేదు కనుక ఆర్డినెన్సుతో దాని లైఫ్ పొడిగించారు. పొడిగించకపోతే పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్సును వేయడం కష్టం కనుక నేను దానికి అభ్యంతరం చెప్పను. గవర్నమెంటు మీద పెద్ద బాధ్యత ఉంది. పంచాయతీలలో డీ లిమిటేషన్సు చేయవలసినవి చాలా ఉన్నాయి. అటువంటివాటిని ఒక ప్రిన్సిపుల్ మీద ఆలోచించి ఫైనలైజు చేసి ఎలక్షన్సు జరపాలి. పంచాయతీలకు, సమితులకు బిల్లు పాస్ చేసుకునేప్పుడు మంత్రి అవకాశాలు ఇచ్చాము. వీటిని కోఆర్డినేట్ చేస్తాము అన్నారు. మరల ఎలక్షన్సు వచ్చేప్పటికి మేము చేయలేకపోయాము, ఇదంతా ఆలస్యం అయిపోయిందని చెప్ప కూడదు. ప్రభుత్వం ఒక వ్యవధిలో ఎమర్జన్సీ మెజర్సు తీసుకొని అవసరమైతే స్టాఫ్‌నువేసి వీటన్నింటిని రీఆర్గనైజు చేసి అవకతవకలు లేకుండా ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయించాలి. వాటిని త్వరలో నోటిఫై చేయించి ప్రెష్

ఎలక్షన్సు త్వరగా జరుపుతామని చెబితే ఆ రకంగా టైము తీసుకొనడానికి నాకు అభ్యంతరం లేదు. దానికి మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల) :—అధ్యక్షా, ఇప్పుడు ఇంకొక సంవత్సరం పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయడానికి మంత్రిగారు కొన్ని కారణాలు చెప్పారు. ఇప్పుడు ఆ కారణాల దృష్ట్యా వాయిదా వేస్తున్నామని చెప్పినప్పటికీ పంచాయతీ బిల్లు వచ్చినప్పుడు రెయిజు చేసినటువంటి కొన్ని విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు. పంచాయతీ బిల్లు, సమితుల బిల్లు వచ్చినప్పుడే ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని శాసన సభముందు ఉంచింది—కోటెర్మినస్ రెవిన్యూ డివిజన్ బేసిస్ మీద చేయబోతున్నామని. దాని విషయంలో ఇంతవరకు జరుగుతున్నట్లు లేదు. డీలిమిటేషన్ ఆఫ్ తాలూక్సు జరగాలి. ఆ తాలూకాలు, బ్లాకులు కోటెర్మినస్ కావలసిన అవసరం ఉంది. మనం పాస్ చేసిన బిల్లు ప్రకారం అవి అయిన తరువాతనే సమితి ఎలక్షన్సు జరగాలి. కాబట్టి వీటి విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నదో చెప్పాలి. ఆ డీలిమిటేషను ఎలాగుంటుందో, అది ఎప్పటిలోగా పూర్తి అవుతుందో మంత్రిగారు చెప్పాలి. ఒక సంవత్సరం పొడిగిస్తూ ఉన్నప్పుడు సర్పంచి పదవి కాని ఉప సర్పంచి పదవి కాని ఖాళీగా ఉన్నట్లయితే వాటికి ఎన్నికలు జరగటానికి వీలులేదని అన్నారు. నేను ఉదాహరణకు ఒకటి చెబుతాను. మాచెర్లలో సర్పంచి పదవి, ఉప సర్పంచి పదవి రెండూ పోయాయి మొదటి సంవత్సరం అయిన తరువాత ఇప్పుడు చట్టంలో ఉన్నటువంటి ప్రొవిజను ప్రకారం సర్పంచి, ఉపసర్పంచి లేనప్పుడు టెంపరరీ సర్పంచిని ఎన్నిక చేసుకోవడానికి అవకాశం ఉంది ఆ ప్రకారం టెంపరరీ సర్పంచిని ఎన్నిక చేసుకొని నడుస్తూ ఉంటే ప్రభుత్వం ఆర్డినెన్సు పాస్ చేసింది —ఒక సంవత్సరం వరకు ఏ ఎన్నిక జరగడానికి వీలులేదని అన్నారు. అందుచేత ఈ టెంపరరీ సర్పంచి ఎన్నిక చెల్లదని హైకోర్టుకు వెళ్ళారు. దీనివల్ల హైకోర్టుకు వెళ్ళే పరిస్థితి ఉద్భవించింది. అప్పుడు సర్పంచి ఉండడు. ఉపసర్పంచి ఉండడు. టెంపరరీ సర్పంచి ఉండడు. ఇటువంటి సమస్యలు వస్తున్నాయి. దానిమీద లీగల్ ఒపీనియన్ ఏమి తీసుకున్నారు? అవి వాలిడ్ చేయడానికి ఏమి చేయబోతున్నారు? దానికి హైకోర్టు అడ్డు వచ్చే పరిస్థితి ఉంటే దానిని మార్పు ఏమైనా చేస్తారా? దానిని వాలిడ్ చేయవలసిన అవసరం ఉంది సంవత్సరం, సంవత్సరం పొడిగించబడుతుండడంవల్ల కొంతమంది సర్పంచులు దీనిని అవకాశంగా తీసుకొని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులమీద, ప్రభుత్వ యంత్రాంగం మీద ప్రెషర్ తీసుకొనివచ్చి అక్రమాలు చేస్తున్నటువంటి ఘటనలు ఉన్నాయి. వాటిమీద సీరియస్ యాక్షను తీసుకొనడానికి ప్రభుత్వం పూనుకొనడంలేదు. నేను ఒక ఉదాహరణ మాత్రమే చెబుతాను. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా మండూరు గ్రామ పంచాయతీలో రెడ్డి కోటయ్య అనే సర్పంచి ఉన్నాడు. ఆయన 30వేల రూపాయలు తినేయగా పెద్దఎంక్వయిరీ జరిగింది. ఎంక్వయిరీ జరిగిన తరువాత 1973వ సంవత్సరంలో ఆయనను రిమూవ్ చేశారు. దానిమీద ఆయన హైకోర్టుకు వెళ్ళాడు. హైకోర్టు ఒక సంవత్సరం పెండింగులో పెట్టుకొని

గవర్నమెంటు ఇచ్చిన ఉత్తర్వులు కరక్టు అని 1974లో తీర్పు ఇచ్చారు. హైకోర్టు కూడా కన్ఫరం చేసి అతని అప్పీలును రిజక్టు చేసిన తరువాత, ఇతను మిస్ఎప్రోప్రియేషను చేసాడని, ఇతను ప్రెసిడెంటుగా ఉండడానికి అనర్హుడని చెప్పిన తరువాత సెక్రటేరియట్ లెవెల్‌లో ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయి హైకోర్టు ఆర్డరును ధిక్కరించి మళ్ళీ స్టే యిచ్చారు. అతనే ప్రెసిడెంటుగా ఉండవచ్చు పెండింగు ఫైనల్ డెసిషన్ ఆఫ్ ది గవర్నమెంటు అని ఇచ్చారు. మొదట గవర్నమెంటు ఆర్డరు ఇవ్వగా దానిమీద అతను హైకోర్టుకు వెళ్ళాడు. సంవత్సరం హైకోర్టులో పెండింగు పెట్టుకొని అతని అప్పీలును రిజక్టు చేసారు. I do not know where the Government has got nower to interfere and stay High Court orders. హైకోర్టు ఆర్డర్సును స్టే చేసారు. ఈ స్టే ఆర్డరును వెకేట్ చేస్తున్నాము, సర్పంచి, ఉపసర్పంచికి చార్జి ఇవ్వవలసిందని మళ్ళీ ఒక జి.ఓ ఇస్యూ చేసారు. మళ్ళీ ఎంక్వయిరీ చేసి ఆ స్టేను గవర్నమెంటు వెకేట్ చేసి జూన్ నెలలో ఇతను సర్పంచిగా ఉండడానికి వీలులేదని మళ్ళీ ఆర్డర్సు ఇచ్చారు. అది ఇంతవరకు ఇంప్లిమెంటు చేయలేదు. మళ్ళీ పర్సనల్ ఎంక్వయిరీ పేరుతో హైదరాబాద్‌లో కూర్చొని స్టే ఆర్డరు తీసుకొని వచ్చేట్లు ఉన్నారు. అటువంటి అక్రమాలు జరిగితే ప్రభుత్వం మీద కాన్ఫిడెన్సు పోతుంది. అందుకని టైము ఎక్స్టెన్షను మీరు తీసుకున్నప్పుడు అడ్మినిస్ట్రేషను కరక్టుగా ఉండి అది నడిచే పరిస్థితి చెయ్యకపోతే అక్రమాలు జరుగుతాయి. లేకపోతే టైము ఎక్స్టెన్షను వల్ల అక్రమాలు జరగడానికి అవకాశాలున్నాయనే అభిప్రాయం ప్రజలలో వస్తుంది. ఇటువంటి కేసులను మీరు జాగ్రత్తగా చూసి వీలైనంత త్వరలో కోటెర్మినస్ చేసి ప్రజలయొక్క అభిప్రాయాన్ని చూరగొన్నవారిని పంచాయతీలకు. సమితులకు, జిల్లా పరిషత్‌లకు ఎన్నిక అయ్యే పరిస్థితి చేయడానికి తగిన చర్యలు తీసుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ఇంతకుముందు మాట్లాడినటువంటి గౌరవసభ్యులు శ్రీ ఎమ్. నాగిరెడ్డిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. అంతకన్నా నేను చెప్పేది ఏమీ లేదు.

Sri Syed Hasan (Charminar) :—Sir, this is the first reading of the Bill. I will speak generally also.

Mr. Speaker :—Only on the Bill but not on the entire Panchayati raj system.

Sri Syed Hasan :—The functioning of Panchayati Raj is in it.

Mr. Speaker :—You must confine your criticism or whatever it is, only to the promulgation of the Ordinance.

Sri Syed Hasan :—While speaking on that point, I will taek some time. I will have to elaborate.

Mr. Speaker :—Not more than 3 or 4 minutes because three other Bills have to be disposed of now.

Sri Syed Hasan :—I will take a little time.

Sir, as we all know the hon. Minister for Panchayati Raj had taken two laurels in his cap for getting two Bills passed the other day. As we all know it has become a time factor, we have become more artificial in our life and outlook, less sincere to the people who had elected us or to ourselves. This fact has to be noted. As you know, there was a time when the Governments were run with a few Acts and enactments. Now we feel proud of adding more Acts to our book of Statute. We see that Britian is run with unwritten Constitution but still it could be compared with any other country with regard to efficiency.

We passed a Bill on the 21st. We said it is a step forward towards progress. We have to see how far it is correct. The moment this Ministry took over we noticed that though it is called a democratic Government, no basic democracy is existing in our State no municipality, no gram panchayat, no Zilla Parishad and nor Corporation. The result of it is, as we know, that it has ended in a chaos and in corruption. There is no check about it. 10-20 a.m.

A few instances about Zilla Parishads and panchayat raj department, I would like to give. You know how conditions are going on and how far this boasting is correct that we are running the government on democratic lines. A casing pipe was ordered by the Department and a loss of Rs. 10 lakhs was incurred in 1973-74. There was a raid. After Emergency, the Government of India and the State Government have all agreed that the rates have reduced. But a contract for such big amount was given to the same contractor...

Mr. Speaker:—I think you have missed an opportunity to speak the other day and probably you are trying to make it up now. I do not think you can gain it today. You must speak on the provisions of the Bill.

Sri Syed Hasan:—After giving a couple of instances,I will come to it.

Mr. Speaker:—To the principles of this Bill.

Sri Syed Hasan:—What would be the effect of this Bill being passed, I would like to say by giving a couple of instances. I would not take much time.

Mr. Speaker:– At 11-00 a.m. we have to begin the non-official business. The last two and a half hours we must have for private members business today.

Sri Syed Hasan:—As you know I missed the chance of speaking the other day.

Mr. Speaker:—I would give you some other chance, not today.

Sri Syed Hasan:—I would like you to know the conditions of the Panchayat Samithis and Zilla Parishads. You had passed the Bill in this House but it would not be implemented for a long time to come. What would be benefit of such a Bill. This point I wanted to stress, for which I want to give a couple of instances. Due to non-existence of Zilla Parishads and panchayat samithis, there is corruption and deterioration in the department. Therefore, we have to look into this aspect also from that angle. People who are right from their first posting or second posting are at the top of the ladder in the Government in that department. As you don't want me go give instance, I would refrain from giving any. I would like to know how this sort of enactment would help us in runing the democratic institutions. Our hon. Minister for Panchayat Raj also, I feel, would find himself helpless in taking action against such persons because, for the time being, I also sympathis that he is a political orphan, his political guru is no more in power. He also feels difficult to take action against them. When the gram Panchayats are not in existence and when the gram panchayats are not functioning, you are coming forward with an amending Bill for extension. It is absured. We have already passed a Bill. That would be helpful in future when we hold elections. Now it is of no use. Therefore, it has to be withdrawn.

శ్రీ సి.వి.కె. రావు :—ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం సభ్యుల యొక్క కాలాన్ని పొడిగించాలని, ఎలక్షన్ లేకుండా జరపాలనే ఉంది. ఇది అభ్యంతరకమైనటువంటిది, ఆక్షేపణీయమైనటువంటిది. ఈ పద్ధతి మనము అవలంబించినట్లయితే యీనాడు యే కూడ ప్రజాస్వామ్యాన్ని యే విధంగా దాని మనుగడను సాగిస్తున్నాము. ఎలక్షన్ జరపడానికి అభ్యంతరం యేమి వచ్చింది కష్టం యేమి వచ్చింది? ఎలక్షన్ జరపడానికి ప్రజలంటే జడుస్తున్నారా? ప్రజలను లోబరచుకోవడానికి తీసుకోవలసిన యెత్తుగడలు సరిగా లేవు అన్న మాట, వాస్తవానికి ప్రజల యొక్క బాధ్యతను నిర్వహిస్తే మీకు వచ్చే నష్టం యేమి లేదా ?

Mr. Speaker :– He wants to hold the election.

Sri C.V.K. Rao :—He wants extension of the term of the members and that the members should continue without election.

Mr. Speakar :— So that they may hold election as early as possible. That is his intention.

శ్రీ సి.వి.కె.రావు:-ఇది పొడిగిస్తున్నారు. ఒక రోజు అయినా ఎలక్షన్ యెందుకు పొడిగించాలి ? ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి మనిషి ఆ టైము అయిపోగానే దిగిపోవాలి. నేను దిగను అంటే, కూర్చుంటే అది హిట్లరును మించిన నిరంకుశత్వం అవుతుంది. అది చేయవద్దని అంటున్నాను. ఇప్పుడు యీ ఎన్నికలు నడపడానికి వేరే కొన్ని Electoral system of gram panchayat is now pending before the State Legislature. It has got far-reaching changes. డైరెక్టు ఎలక్షన్ కదా, యిప్పుడు ఫార్ రీచింగ్ తీసుకు వచ్చింది యెందుకు? నిజానికి డైరెక్టు ఎలక్షన్ జరపడానికి పూనుకున్నప్పుడు, యిప్పుడు పాస్ అయింది, బిల్లు పాస్ అయిన మీదట యీ గ్రంథం నడిపేశారు. యిష్ట వచ్చినప్పుడు ఎలక్షన్ జరుపుతారు, యిష్టం లేకపోతే వాయిదా వేస్తారు. యిక యిష్టం లేకపోతే పర్సనల్ యించార్జ్‌ని అధికారంలో పెడతారు అవమానకరమైన పద్ధతులు అవలంభిస్తున్నారు. ఇప్పుడయితే బిల్లు పాస్ అయింది. అవతల ఎలక్టోరియల్ సిస్టమ్ ఏమీ లేనేలేదు. ఇక యీ శాసన సభ అయిపోగానే ఒక నెల రోజులలో ఎలక్షన్స్ పెట్టే దానికి ఇవ్వాలి, నెల రోజులలో కాదు అంటే సంపూర్ణంగా అనుమానించవలసి ఉంటుందని చెబుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :-ఎన్నికలు వేరే విధంగా జరగాలనుకున్నప్పుడు శాసన సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొంది లెజిస్లేషన్ చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ వాయిదా వేయడం అనేది సక్రమంగా ఉంది. ఈ టరమ్ ఎక్స్టెండు చేయడం న్యాయమైంది. 16 వేల చిల్లర స్పెషల్ ఆఫీసర్లను ఒక్కసారిగా వేయడం అనేది చిన్న పని కాదు. అందువల్ల ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం సమంజసమైంది. ఆర్డినెన్సు ఇస్యూ చేయకపోతే చాలా ప్రమాదంలో పడి ఉండేది. అంతమంది ఆఫీసర్లను తీసుకున్నంత మాత్రాన అది ప్రజాస్వామ్య పద్ధతిలో రాణించదు. రేపు శాసన సభకు కూడా ఒక సంవత్సరం ఎక్స్టెంషన్ రావచ్చు. అప్పుడు సి. వి. కె. రావుగారు నిరాకరిస్తారా ? రాజీనామా చేయడానికి సిద్ధపడతారా ? ఇది సమంజసమైంది. దీనిని తప్పకుండా బలపరచడం న్యాయం. ప్రతిపక్షంలో ఉన్నంత మాత్రాన వ్యతిరేకించకుండా మంచి బిల్లుగా సహకరించి సమర్థించాలి.

శ్రీ సి. వి. కె. రావు :—ఒక సంవత్సరం పొడిగించడానికి అవసరం ఏమిటి? నేను కోరింది ఎన్నికలు తక్షణం జరపమని.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇది పొడిగించడానికి కారణం చాలా మార్పులతో కూడిన ఒక బిల్లు తీసుకుని సెలక్టు కమిటీ ముందు ఉండడంవల్ల. వీలైనంత వేగంగా ఎన్నికలు జరిపిస్తాము. శ్రీకృష్ణగారు అడిగినట్లు రెండు పంచాయతీలు గ్రూపుగా కల్పించడానికి అవకాశం ఉంది. బిల్లు జాగ్రత్తగా, వైబల్‌గా ఉండేట్లుగా 10-30 a. m.
మంచి ఇన్‌కం వచ్చేట్లుగా వెంటనే ఆ కార్యక్రమం కూడా ప్రారంభం చేస్తాము. కోర్టు ఆర్గనైజేషన్ విషయంలో నేను నిన్ననే చెప్పాను. తాలూకాను సమితిని ఒక్కటిగా చేయాలని నిర్ణయం చేసుకున్నాము. రెవెన్యూ డిపార్టుమెంటు 15 రోజుల

వ్యవధి అడిగారు. ఆ కార్యక్రమం పూర్తిచేసి వీలైనంత వేగంగా ఎన్నికలు జరపాలని ఆతృతతోనే మేము ఉన్నాము. ఇప్పుడు హసన్‌గారు చెప్పారు ఆఫీసర్ను ఎంతవారైనా వారిమీద చార్జెస్ ఉంటే ఏక్షన్ తీసుకోడానికి మాత్రం వెనక్కు తీయబోము. వారు చెప్పిన చార్జి పిటీషన్ పై అప్పుడే ఎంక్వయిరీ చేయిస్తున్నాము. ఎవరికో భయపడి ఏక్షన్ తీసుకోలేదని భావించవద్దు. మాకు ప్రజలను చూస్తే భయంలేదు. ప్రజలకు మా మీద పూర్తి విశ్వాసం ఉంది. సి. వి. కె. రావుగారు మమ్మల్ని నిందించవచ్చు. దీనిని వారు విత్‌డ్రా చేసుకుని పాస్ చేయవలసినదిగా కోరుతున్నాను.

Mr. Speaker:—The question is:

"That this House disapproves the ordinance called Addhra Pradesh Gram Panchayats (Amendment) Ordinance 1976 promulgated by the Governor on 13th May, 1976".

The Statutory Resolution was nagatived.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill 1976 be taken into consideration".

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 & 3.

Mr. Speaker.—The question is.

"Clauses 2 and 3 do stand part of the Bill".

The Motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

CLAUSE 1.

Sri L. Lakshmandas:—Sir, I beg to move :

"In sub-clause 1, Clause 1, for "(Second Amendment). Substitute '(Third Amendment)' ,

Mr. Speaker:—Amendment moved.

(Pause)

The question is :

"In sub-clause (1) of clause 1, for "(Second Amendment)". Substitute "(Third Amendment)"

The Amendment was adopted.

Mr. Speaker:—The question is:

"Clause 1, as amended. do stand part of the Bill".

The Motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA & LONG TITLE

Mr. Speaker:—The question is:

"Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted, and Enacting Formula and long Title were added to the Bill.

Sri L. Lakhmandas:—Sir, I beg to move:

"The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill 1975 be passed".

Mr. Speaker :—Motion moved.
The question is :

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1975 be Passed."

The Motion was adopted and the Bill was passed.

STATUTORY RESOLUTION

DISAPPROVING A.P. UNIVERSITY ACTS (SUPPLEMENTARY) AMENDMENT ORDINANCE, 1976

Sri C. V. K. Rao:—Sir, I beg to move :

"That this House disapproves the ordinance called the Andhra Pradesh University Acts (Supplementary) Amendment Ordinance 1976 promulgated by the Governor on 17th April, 1976.

Mr. Speaker :—Resolution moved.

The Andhra Pradesh University Acts (Supplementary) Amendment Bill, 1976

Sri M. V. Krishna Rao:—Sir, I beg to move:

"That the Andhra Pradesh University Acts (Supplementary) Amendment Bill, 1976 be taken into consideration."

Mr. Speaker:—Motions moved.

శ్రీ సి. వి. కె. రావు:—— 13 మేలో తీసుకు వచ్చిన ఆర్డినెన్సు ఇప్పుడు దీనికి ఏమి అవసరం వచ్చిందని తీసుకు వచ్చారు? 13 తర్వాత 17 ఏప్రిల్‌లో తీసుకు వచ్చారు. ఇంకొక 5 ఆర్డినెన్సు తీసుకువచ్చారు కదా? ఇట్లా ఆర్డినెన్సు తరువాత ఆర్డినెన్సు తీసుకురావడం మీ ప్రభుత్వ పాలసీ అయిందా? శాసనసభను ప్రొరోగ్ చేసి ఆర్డినెన్సు తీసుకు రావడం మీ పాలసీ అయిందా? లెజిస్లేషన్ పవర్స్ ఆఫ్ ది గవర్నర్ అనే దాని క్రింద 213 ఆర్టికల్ క్రింద తెసుకు వచ్చారు. దీనికి కూడా కొన్ని లిమిటేషన్సు ఉన్నాయి కదా? నేను ఆర్టికల్ 213 చదివి వినిపిస్తాను, దీని స్పిరిట్ ఏమన్నా అవగాహన చేసుకున్నారా?

ఏ పరిస్థితులలో ఈ ఆర్టికల్ కాన్‌స్టిట్యూషన్‌లో యిమడ్చబడింది? కొన్ని ప్రత్యేక పరిస్థితులలో గవర్నర్ ఆర్డినెన్స్ చేయడానికి వీలుయున్నది. దేశంలో అంతా దానిని అవగాహన చేసుకోవాలిగాని వాస్తవంగా ఈ శాసనసభ ప్రొరోగ్ చేసి ఆర్డినెన్స్ తీసుకువచ్చేటట్లయితే దానికి ప్రాముఖ్యత లేదు. ఏదైనా ప్రత్యేకంగా ప్రజలకు సదుపాయం చేయాలి అనుకొన్నప్పుడు గవర్నరు ఆర్డినెన్స్ చేయడానికి అవకాశం యున్నది. శాసనసభ ప్రొరోగ్ చేయడం గవర్నరు వంతు. ఆర్డినెన్స్ తీసుకురావడం కూడా గవర్నరు వంతు. ఈ రెండు కార్యాలు చేసినప్పుడు తాను పూర్ణంగా శాటిస్‌ఫై అయి ఉండాలి గవర్నర్స్ సెంటర్ చేతిలో కీలుబొమ్మలుగా ఉన్నారు. స్టేట్ గవర్నమెంట్ చేతిలో కూడ కీలుబొమ్మలుగా ఉన్నారు. కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్స్ అమలు పెట్టాలి అనేటట్లయితే ప్రజలకు తగినటువంటి సదుపాయాలు చేయడానికి యిబ్బందులు ఉన్నాయి. డెమోక్రసీని కాపాడడం ద్వారా ప్రజలకు సదుపాయం చేయడం అన్నమాట. ప్రజలు ఎన్నుకొన్న మనుషులు ఉన్నారు. ప్రభుత్వం తెచ్చే ఏ శాసనం గాని ఆర్డినెన్స్ గాని తమ అభిప్రాయాన్ని ప్రకటించి తద్వారా ఎగ్జిక్యూటివ్ అథారిటీలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం కూడ తెలుసుకోడానికి అవకాశం ఉన్నప్పుడు ఏదో సాకు తీసుకొని శాసనసభపైన తన ఆధిపత్యాన్ని చెలాయించేటటువంటి మోస్టు డిక్టటోరియల్ విధానం తయారై పోయి ప్రజలు ఎన్నుకొని మనిషి ద్వారా తీసుకువచ్చారు అంటే తీవ్రమైన పరిణామాలు వస్తాయి. అధికారంలో ఉన్న మనుష్యులు చర్య యొక్క సులువు విధానానికి లొంగకుండా తమ చేతిలో ఉన్న అధికారం దుర్వినియోగం చేస్తాయి అంటే ఉపద్రవ పరిస్థితులు ఉంటాయి. ఒక దేశంలో శాసనసభను సంపూర్ణంగా రద్దుచేసే దుష్పరిణామం వస్తుంది. అది అందరికి నష్టం. మనుష్యులు వారి గుప్పిట్లో ఉన్నారు, బలం యున్నది. లెక్క చేయువలసిన అవసరం ఏమి యున్నదని జరిగినంత కాలం జరుపుకొందాము అనే ధోరణి మంచిది కాదని హెచ్చరిస్తున్నాను. ఏదైనా సమస్య, చిన్నదిగాని పెద్దదిగాని, ఉండేటట్లయితే శాసనసభను పిలవండి

You have got that power and it can be done within 24 hours. Then, place that piece of legislation, that piece of Bill or any statutory provision or any order or any statement before the Legislature. We are spending so much money, so much peoples money. Let the democratic discussion take place and you may win with your law and order, with your power and strength and brute majority. But at the same time, listen to the discussions, listen to the wise words, listen to the opposition, listen to your own men and then go ahead. Therefore, I would like to suggest not to resort to this measure in a thoughtless manner and respect the Legislature which is a Sovereign Body elected by the people, no matter what party or what man sits there.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ ఆర్డినెన్స్‌ను ప్రొమల్‌గేట్ చేయడంలో ఉద్దేశ్యం కొన్ని అవసరమైనవి లెజిస్లేచర్ మీటింగ్ లోపల చేయవలసినవి ఉన్నవి టైమ్ ఎక్స్‌పైర్ అవుతూయున్నది అంటే తీసుకువచ్చారు, పంచాయతీల లైఫ్

ఎక్స్టెండ్ చేయడానికి. ఈ ఆర్డినెన్స్ ఎర్పస్ తెలియలేదు. లెజిస్లేచర్ లోపల ఆర్డినెన్స్ అనౌన్స్ చేసే ప్రత్యేకత లేదు, అంతకుముందు పార్లమెంట్ ద్వారా గ్రాడ్యుయేట్స్ యితర వోట్స్ ద్వారా యిటీవల ఎన్నుకొన్నటువంటి దానిని రద్దు చేయడానికి ఉపయోగపడుతుంది. గాని గవర్నమెంట్ స్టెప్స్ తీసుకొని చేయవలసిన అవసరం కనబడలేదు. ఎందుకు చేశారో కనబడలేదు. ఎమర్జెన్సీ ఉన్నప్పుడు ఆర్డినెన్స్ యిష్యూ చేసేటప్పుడు ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలి. ప్రజల దృష్టిలో అత్యవసరమైనవి ఉంటే చేయాలి. లేకపోతే లెజిస్లేటర్‌గా రావచ్చు. చర్చించవచ్చు. అవసరమైతే పబ్లిక్ ఒపీనియన్ తీసుకొనవచ్చు. ఇదంతా అయినతరువాత లెజిస్లేషన్ తీసుకురావడం అవసరం ఉన్నది గాని ఇలాంటి ఆర్డినెన్స్ ద్వారా తీసుకు రావడం మంచిది కాదు. అనవసరమైన ఆర్డినెన్స్ ద్వారా చేయవద్దని మనవి. దీనిలో అబ్జక్ట్సు అండ్ రిజన్స్‌లో కొన్ని కారణాలు చెప్పారు. సెంట్రల్ యూనివర్శిటీస్ అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్ అంతా ఈ విధంగా యున్నది, కాబట్టి దానిని అమలులోకి తీసుకొన్నామని చెప్పారు. రాజగోపాల్ కమిటీ యిచ్చిన రికమెండేషన్స్ ఉన్నాయి. దానివి డీవియేట్ అయినాయని ....

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఆ ఎమెండ్‌మెంట్స్ తరువాత వస్తాయి. ఇది చిన్న ఎమెండ్‌మెంటు. యూనివర్శిటీలో సిండికేట్, సెనేట్ మెంబర్స్‌కు సంబంధించినది

Sri Ch. Parusurama Naidu (Parvathipuram) :—Speaker Sir, bringing of an rdinance by itself is a very exceptional matter, provided in the rules and in the Constitution. It ought to be very rarely done but now-a-days we have a series of ordinances coming like a flood almost drowing the Legislature. So, as a matter of general principle, I have to state that this sort of practice will have to be discouraged. Therefore, with regard to this particular ordinance, I have to state that it ought not to have been issued. The legislature was allowed to participate in this election, the Speaker, everybody has participated in this election to the Senate of the Andhra University and other Universities. We have voted. So. in a wav, the opinion of the legislature is that the election shoud be conducted and that there should representation by election. When this is so, and when both the legislature Party and the Legitlature as well have participated and persons have been elected, it is really unsavoury and not proper that an ordinance should come removing or invalidating the entire election. That is something unprceedented. I do not know if such were the intention that election should not be held why the matter has not come up before the Legislature, It has been forgotten.

The next aspect of it is this.

The provisions of the Ordinance are really drastic. We respect and cherish the autonomy of the Universities. We all accept and accepted for over a period of quarter of century the autonomy of the Universities. There shall not be any Corporation like Agro industries Corporation or Infra Structure Corporation as far as education is concerned. As the matter stands now, everybody is to be nominaed. When that is so, there would be frustration and distress in the

educational institutions. Almost, the Universities would become a part and parcel of the Government Department for which Mr. Krishna Rao is the supreme head. The Government will have to reconsider position. Having been brought up in the traditions of autonomy of the University education, the filling up of the mind with all these notions. is some thing not acceptable. It is some thing revolting the intellectual man with this sort of thing. If all the persons who are to administer the affairs of the University are to be nominated by the Governament, why should there be a University at all? It could be a department of the Goverment. I also do not wholly accept what all my friend Mr. V.K. Rao has said. In my opinion, the provisions of the Ordinance and the issuance of the Ordinance is not really felicitious, desirable and acceptable, Thank you, Sir.

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్డినెన్సు జారీ చేయడం విషయంపై మాట్లాడారు. ఆర్డినెన్సు ఎందుకు జారీ చేయాలి శాసన సభను పిలిచి బిల్లును ప్రవేశ పెట్టవచ్చును కదా అని గౌరవ సభ్యులు అన్నారు ఆర్డినెన్సులు వేయాలని ప్రభుత్వం ఉద్దేశం కూడా కాదు ప్రత్యేకమైన పరిస్థితులలో టైం లేనప్పుడు తక్షణం ఇంప్లిమెంట్ చేయవలసిన సందర్భాలలో మాత్రమే ఆర్డినెన్సులను జారీ చేయడం జరుగుతుంది. శాసన సభను పిలవకుండా చేయాలని ప్రభుత్వానికి ఎప్పుడూ లేదు. గౌరవ సభ్యులు ఆ విధంగా అనుకోనక్కరలేదు. ఇందులో రెండు సవరణలు మాత్రమే పెట్టాము యూనివర్శిటీ అనే పదానికి

"The Syndicate of the University" shall be and shall be deemed always to have been substituted. రెండవది.

In Section 13 of the Principal Act. in sub section 1 the words "after consultation with the University" shall be and shall be deemed always to have been omitted. పి. జి. సెంటర్లు పెట్టే సందర్భంలో ఈ ఆర్డినెన్సు జారీ చేయవలసి వచ్చింది. దీనిని అంగీకరించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి కె రావు :-ఒక క్లారిఫికేషను. పి. జి. సెంటర్లు పెట్టాలంటే యూనివర్శిటీ యాజ్ ఎ హోల్ చేయవలసింది లేదా, సెనేటు చేయవలసింది. సిండికేటు సాధారణంగా ఎక్కువమంది ఉద్యోగులు ఉంటారు. వి. సి. కాని మిగతావారు కాని ఒక నిర్ణయం తీసుకుంటే వారు సాధారణంగా ఓకే చేస్తుంటారు. అందువల్ల లార్జర్ బాడీ ఐన సెనెటు ముందు పెడితే బాగుంటుంది, దానికి అభ్యంతరం ఎందుకు ఉండాలి, సెనేటును సమన్ చేయడం కష్టం కాదు కదా. దీనిని పరిశీలించాలని కోరుతున్నాను? ఇన్‌ఫర్మేషన్ ఇస్తాం అంటున్నారు చేసిన తరువాత ఇన్‌ఫర్మేషన్ ఇస్తారా సెనేటుముందు తరువాత మీటింగ్‌లోనైనా పెట్టడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—సిండికేటు కూడా ఉన్నతమైన బాడీ. అందులో అధికారులు, అనధికారులు కూడా ఉన్నారు. సిండికేటుకు పవర్ ఇవ్వడం జరిగింది. తరువాత సినేటుకు కూడా తెలియచేస్తారు.

**Mr. Speaker** :—The question is :

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh University Acts (Supplementary Amendment Ordinance 1976 promulgated by the Governor on 17th April, 1976.

The motion was negatived.

Mr. Speaker:—The Question is:

That the Andhra Pradesh University Acts (Supplembntary) Amendmment Bill, 1976 be taken into consideration.

The Motion was adopted, and the Bill was considered.

Clauses 2 to 4.

Mr. Speaker:—The question is:

"That Clauses 2 to 4 do stand part of the Bill."

The Motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title

Mr. Speaker:—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title of the Bill do stand part of the Bill."

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M.V. Krishna Rao:—Sir, I beg to move: "That the Andhra Pradesh University Acts (Supplementary) Amendment Bill, 1976 be passed."

Mr. Speaker:--Motion moved.

The question is:

"That the Andhra Pradesh University Acts (Supplementary) Amendment Bill, 1976 be pased."

The Motion was adopted and the Bill was passed.

Statutory Resolution

Disapproving the A.P. Agricultural University (Second Amendment) Ordinance, 1976.

Sri C.V.K. Rao:—Sir, I beg to move:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Agricultural University (Second Amendment Ordinance 1976 promulgated by the Governor on 25th June, 1976 as no immediate action was taken thereon."

Mr. Speaker:—Statutory resolution moved.

## The Andhra pradesh Agricultural University (Second Amendment) Bill, 1976

Sri J. Chokka Rao:—Sir, I beg to move:

That the Andhra Pradesh Agricultural University (Second Amendment) Bill, 1976, be taken into consideration.

Mr. Speaker:—Motion moved.

Sri J. Chokka Rao:—Sir, I beg to moved:

In clause 3, after sub-clause (ii), insert the following:

(iii) in sub-section (6), for the words five years, the words three years, shall be substituted:

(iv) In sub-section (7), the words after consulation with the Board shall be ommited.

Mr. Speaker:—Amendment moved

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, మే నెలలో ఒక ఆర్డినెన్సు, ఏప్రెలు నెలలో ఒక ఆర్డినెన్సు, జూను నెలలో ఒక ఆర్డినెన్సు తెచ్చి పెట్టారు. జూలై నెలలో మనం సమావేశమవుతున్నాం అసలు ప్రభుత్వం ఉద్దేశాన్ని ప్రశ్నించవలసి ఉంటుంది. జూలైలో కూడా సమావేశం పెట్టేవారు కాదని నాకు తెలుస్తున్నది. ఎన్నికలున్నాయి కనుక మనుష్యులను ప్రోగు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో జూలైలో ఈ సమావేశమైనా పెట్టారు. ఈ మంత్రులు, గవర్నరుగారు ఉన్నంత కాలం ఆర్డినెన్సు రాజ్యం నడిపితేనే బాగుంటుందని అనుకుంటున్నారు. ఈ బిల్లులోని మెరిట్స్, డీమెరిట్స్ లోనికి నేను వెళ్ళడం లేదు. గవర్నరు చేత ఆర్డినెన్సులు చేయించకూడదని కూడా నేను అనడం లేదు అందుకు ప్రత్యేకమైన పరిస్థితులు ఉండాలి. ఆర్డినెన్సు చేయకపోతే ప్రజలకు నష్టం వచ్చే పరిస్థితి ఉండాలి, 24 గంటల లోపల శాసనసభను పిలవలేని పరిస్థితులు ఉండాలి. మంత్రులందరూ మాయమైపోయారు, అధ్యక్షులు లేరని అనుకోవాలి. శాసనసభను పిలవలేని ఉపద్రవ పరిస్థితులు వచ్చాయి అనుకున్నప్పుడు ఆర్డినెన్సు చేయాలి, ఆ అధికారాన్ని నేను ప్రశ్నించడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నాను కనుక ప్రశ్నించాలని నేను ప్రశ్నించడం లేదు. డెమొక్రసి అనేది హేతువాదం మీద ఆధారపడినది. నాకు బలం ఉంది, నేను చెప్పింది పాస్ అవుతుంది, నా మాట వేద వాక్యం అనుకున్నప్పుడు డెమొక్రసి మాటల ప్రోగు వ్యవహారం అవుతుంది. శాసనసభలు టాకింగ్ షాప్స్‌గా తయారవుతాయి. లెజిస్లేచర్సుకు ఆ గతి పట్టించవద్దని అధికార వర్గాన్ని కోరుతున్నాను. బ్రహ్మాండమైన బాధ్యత మనపై ఉంది ఇంగ్లీషువాడు పరిపాలించడం మనకు తెలుసు, ఇక్కడ ఉన్న చాలామందికి ఇంగ్లీషువాడు వెళ్ళిపోక పూర్వం తెలియదు. తెలిసిన వారెవరైనా అధికారంలో ఉన్నవారు మరచిపోతున్నారు ఇంగ్లీషు వాడు కూడా ఇట్లాగే ఆర్డినెన్సులు తెచ్చేవాడు. ప్రజలు హత్యచేవారా అంటే వారి నోరు నొక్కుతున్నారు, అక్కడ ప్రజల నోరు నొక్కుతారు ఇక్కడ మనుష్యులను కొంటున్నారు. ఆవతల

వైపు మనుష్యులను నొక్కివేస్తున్నారు. ఇది దేనికి దారితీస్తుందని అడుగుతున్నాను. రాజ్యాంగంలో అన్నీ పెట్టుకుంటాం రాజ్యాంగాన్ని రద్దు చేసే శక్తి కూడా పెట్టుకుంటాము. కొన్ని పరిస్థితులలో శాసనసభలు లేకుండా ఒకే మనిషి డిక్టేటరుగా పని చేసే వీలు కూడా పెట్టుకుంటారేమో నాకు తెలియదు. ఈ పరిస్థితులలో చాలా ఉపద్రవకరమైన పరిస్థితికి దారితీస్తున్నాము. ప్రజాస్వామ్య పద్ధతిలో మంచి చెడ్డలను చర్చించుకుని మంచిని బలపరచే విధానం వదిలి హేతువాదాన్ని వదలి బలం ఉందా లేదా చూసుకుంటున్నాం. దానితో డెమోక్రసీ అంటే ప్రజల గురించి, ప్రజల నుంచి, ప్రజల కొరకు అనేది పోతున్నది. మంత్రులను హెచ్చరిస్తున్నాను. మంత్రులు, గవర్నరు లాలూచీ పడి ఇంత అగౌరవమైన పని చేస్తారాఅని హెచ్చరిస్తున్నాను. ఎన్నికల కోసం శాసనసభను పిలిచి ఇక్కడ పది మంది కూర్చోకుండా, ఎవరూ మాట్లాడకుండా, మాట్లాడే వారిని నోరు నొక్కేస్తే, ఈ వ్యవహారం ఎంతకాలం సాగుతుంది? శ్రీనివాసులు రెడ్డి గారు ఒక సంవత్సరం పొడిగించాలన్నారు. గ్రామాలలో ఉండే పంచాయతీల కంటే పరువు తక్కువ అవుతాము. మాట్లాడడానికి అన్నీ బాగానే ఉంటాయి. ప్రజాప్రతినిధులుగా మనపై బృహత్తరమైన బాధ్యత ఉంది. చరిత్రను మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఆర్డినెన్సులను ఇష్టం వచ్చినట్లు విసిరివేయము.

ఏ శాసనము అయినా సరే మంచిదైనా సరే చెడ్డదైనా సరే శాసన సభను పిలిచి చేయాలని నేను కోరుతున్నాను. అధ్యక్షా, తమరు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించవలసి ఉంటుంది. అయితే నాకు ఉన్న స్వేచ్ఛ మీకు ఉందో లేదో నాకు తెలియదు గాని, మీకు ఉన్నదనే నేను విశ్వసిస్తూ ఉన్నాను కనుక ఈ హావుసు యొక్క గౌరవాన్ని ప్రతిష్ఠను కాపాడే బాధ్యత మీపైన ఉన్నది. ఇంగ్లీషువాళ్ల టైములో అప్పుడు ప్రిసైడు చేసినటువంటి విఠల్ భాయ్ పటల్ మొదలైన వారి పేరు స్థిరంగా ఉన్నది. అందుచేత మీరు కూడా అటువంటి పేరు గడించుకోవాలని నేను కోరుతున్నాను. ప్రజాస్వామిక యుగంలో ఈ నాడు ***** ప్రజలు ఎన్నుకున్న వ్యవస్థకి అగౌరవం తీసుకు రాకుండా తమరు మంత్రులను హెచ్చరించే ప్రధాన బాధ్యత తమపై ఉన్నది కనుక ఇది ఆమోదించేటట్లు చేయమని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు: — * * * * గవర్నర్లను గూర్చి ఇన్‌సల్టింగుగా మాట్లాడడం అన్ పార్లమెంటరీ అవుతుంది. కనుక దానిని ఎక్స్‌పంజి చేయించాలని కోరుతున్నాను.

It should be expunged from the records. He has no right to insult the Governor here.

Mr. Speaker :—Yes I will expunge it, that is not correct to insult..

Sri C.V.K. Rao :—They have taken advantage of a Governor's position.

---

****Expunged as ordered by the Chair.

Sri Kudipudi Prabhakara Rao :—That sort of talk is derogatory to the dignity of this House.

Mr. Speaker :—The qeuestion is : as far as the Executive is concerned it has got absolute right under the Constitution to issue Ordinances. The only uestion is about the propriety—

Now we will take up non - official resolution.

## NON OFFICIAL RESOLUTION

re : Recommending to the Government to take over and run orphanages in the State.

Sri Nallapareddy Srinivasul Reddy :—I beg to move

"That this House recommends to take over and run Orphanages in the State".

Mr. Speaker :—The Resolution moved.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి సబ్సిడైజ్డ్ హాస్టల్స్ అన్నిటికికూడా సరీన్‌గారి పరిపాలనలో సబ్సిడీ ఉపసంహరించడం జరిగింది. తరువాత కొన్ని చోట్ల ఉన్నటువంటి సబ్సిడైజ్డ్ హాస్టల్స్‌లో ఉన్నటువంటి బోర్డర్స్‌ని అందరినీ అక్కడ ఉన్న మేనేజిమెంట్లు అమాంతంగా ఆర్ఫన్స్‌గా కన్వర్టు చేసేశారు అన్నిచోట్లా అనికాదు కొన్నిచోట్ల ఆ విధంగా జరిగింది. గవర్నమెంటే క్రొత్తగా హాస్టల్స్ పెట్టినప్పటికీ వాళ్లను ఆ గవర్నమెంటు హాస్టల్సులోనికి పంపడానికికూడా ఆ మేనేజిమెంట్సు నిరాకరించి ఆ బోర్డింగులోనే వాళ్లను అనాధలుగా మార్చేసినట్టి సంఘటనలు అనేకము ఉన్నాయి. మరల ఆ వ్యాపారస్థులు అప్పుడు ఏ విధంగా ఆ సబ్సిడైజ్డు హాస్టల్సుమీద వ్యాపారాలు చేసుకుంటూ ఉండేవారో ఇప్పుడు అట్లాగే వాటిని ఆర్ఫనేజస్‌గా మార్చుకొని ఆ వ్యాపారాన్ని సాగిస్తూనే ఉన్నారు. వ్యాపారం యధాతధంగా సాగిపోతూనే ఉంది. అప్పుడు ఒక ఆర్ఫనేజి ఉంటే ఇప్పుడు ఒక్కొక్క ఊరిలో మూడేసి ఆర్ఫనేజిలు తయారయి వ్యాపారసంస్థలుగా అయినాయి. ఒక ఊరిలో ఒక ఆర్ఫనేజికన్నా ఎక్కువ ఉండకూడదని ఒక నిర్ణయం ఉంటే, అవి టౌన్స్ కాకపోయినా, పెద్ద పెద్ద సిటీలు కాకపోయినా ఒక కుగ్రామంలో కూడా మూడేసి ఆర్ఫనేజిలు కేవలం వ్యాపారసంస్థలు నిర్వహించుకునే వ్యక్తులకు అప్పగించడం జరిగింది. ఇది కేవలం వ్యాపారంకొరకే పరిమితం అయిపోతూంది. ఈ ఆర్ఫనేజస్ ప్రయివేటు మేనేజిమెంట్సు క్రింద కొనసాగితే అక్కడ ఉన్నటువంటి అనాధలకు రక్షణ లేని పరిస్థితికూడా వస్తూ ఉంది. అనాధ శిశు శరణాలయాలలో ఉన్నటువంటి అనాధలను రక్షించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంమీద ఉన్నది. కాని ఆ అనాధ శిశు శరణాలయాల పేరుతో, ఇంతకుముందు సబ్సిడైజ్డు హాస్టల్సుకు ఏ విధంగా విదేశాలనుంచి సహాయం వస్తూ ఉండేదో అదే విధంగా విదేశీ సహాయం వస్తూనే ఉంది. చెక్కులు వచ్చినా అవి ఎకౌంటుఫర్ కావడం లేదు. వాళ్లు ఏ బ్యాంకులలో మార్చుకుంటున్నారో తెలియడం లేదు. పాలపొడి వస్తే అది ఎంత వచ్చేది రాష్ట్ర ప్రభుత్వానికి చెక్కకూడా తెలియడం లేదు. గోధుమలు వస్తే అసలు ఎన్ని బస్తాలు గోధుమలు వచ్చినాయి, ఏ మూలనుంచి వచ్చినాయి ఏ విదేశీ

సంస్థనుంచి వచ్చినాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడినది ప్రభుత్వం చీకటిలో ఉండి పోవలసిన దుస్థితి ఏర్పడుతోంది ప్రభుత్వానికి తెలియకుండానే విదేశ సంస్థలనుంచి బ్లాంకెట్స్ కానీయండి, మందులు కానీయండి, గోధుమలు కానీయండి పాల పొడి కానీయండి ఇవి అన్ని ధారా ప్రవాహంగా ప్రవహిస్తూ ఉన్నాయి. ఇవి అన్నికూడా చీకటి బజారులో అమ్ముడుపోతూ ఉన్నాయి ఆ అనాధులకు మాత్రం దక్కడంలేదు. కె. ఆర్. వేణుగోపాల్‌గారి రిపోర్టు ఒక్కసారి చదివి నట్లయితే విదేశీ సంస్థలు ఇచ్చినటువంటి ఆహార పదార్థాలుగాని మందులు గాని ఇతర మైనటువంటి సరుకులు గాని ఏ విధముగా దుర్వినియోగం అయినది స్పష్టంగా కనబడు తుంది. ఒక నిజాయతీ కలిగిన ఐ.ఏ.ఎస్ అధికారి వ్రాసిన ఆ రిపోర్టు ఒక్క అక్షరం పోకుండా ఒక్కసారి చదవమని మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను భాట్టం శ్రీరామ మూర్తి గారు పుట్టుకతోనే సోషలిస్టు. సోషలిస్టు సమాజంమీద నమ్మకం ఉన్న వ్యక్తి. సోషలిస్టు పార్టీలో పుట్టి పెరిగిన వ్యక్తి. ప్రొవిన్షియలైజేషన్ ఆఫ్ అర్ఫనేజస్ అంటే మొదటి వ్యక్తిగా ఆయన ఈ స్టెప్ తీసుకుంటారని నేను అనుకుంటాను. వారు అందరిచేత హర్షింపబడతారని, అభినందింప బడతారని ప్రజానీకం అందరి దగ్గర మన్ననలను పొందుతారనీ కూడా నేను అనుకుంటాను. ముఖ్యమంత్రి గారి ఆశీర్వచనం కూడా తప్పకుండా వారికి ఉంటుందని నేను ఆశిస్తూ ఉన్నాను ముఖ్యమంత్రి గారు ఏ నిర్ణయం తీసుకున్నా సెరీను లాగానే తీసుకుంటారని నాకు నమ్మకం ఉంది. సి.ఐ.ఏ. ఏజంట్లకు లొంగరని జంకరని కూడా నాకు నమ్మకం ఉంది. విదేశీ సంస్థలు అయినటు వంటి వ్యక్తుల నుంచి సి.ఐ.ఏ. ఏజంట్ల నుంచి కూడా ఈ అనాధ శిశు శరణాలయాలను నడిపే ప్రయివేటు మేనేజిమెంట్స్‌కు ఆహార పదార్థాలు డబ్బులు అన్నీ దక్కుతూ ఉంటే మనం చూస్తూ ఊరుకుంటామా ? ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వము అయినా సహిస్తూ ఊరుకోవలసిందేనా? ప్రధానమంత్రిని వ్యతిరేకిస్తూ ఆమెను డిత్రోను చేయ డానికి క్షణం క్షణం ఈ భారత దేశంలో ప్రయత్నిస్తూ ఉన్న సి.ఐ.ఏ. సంస్థ నుంచి ప్రధానమంత్రిణి అనుచరులము అని చెప్పుకుంటూ ఆర్ఫనేజస్ నడుపుతున్న వ్యక్తులు సహాయము పొందుతూ ఈనాడు ప్రధాన మంత్రిణికి ముప్పు తెచ్చేదానికి తయారు అవుతూ ఉంటే మనం అందరమూ చూస్తూ ఊరుకోవలసిందేనా అని సోషలిస్టు వ్యవస్థ మీద నమ్మకం ఉన్నటువంటి భాట్టం శ్రీరామమూర్తిగారిని నేను అడుగుతూ ఉన్నాను. నూటికి తొంబది శిశు శరణాలయాలలో ఇటువంటి పరిస్థితులలోనే ఉన్నాయి ఒక్క ఉదాహరణ నేను మనవిచేస్తాను. కె. ఆర్. వేణుగోపాల్‌గారి విచారణ సందర్భంలో కొందరు అర్ఫన్ గరల్స్ బహిరంగంగా వచ్చి కె ఆర్. వేణుగోపాల్ గారి సమ క్షంలో మేనేజిమెంటు మమ్మల్ని రేపు చేసింది అని చెప్పిన సంఘటనలు ఉన్నాయి. మరి ఇంతకన్నా ఘోరమైన పరిస్థితి ఉందా ? అని అడుగుతున్నాను. అటువంటి వ్యక్తుల చేతుల్లో ఇంకా ఎందుకు పెడుతున్నారు ? అర్ఫనేజ్స్ ఆవరణలోనే విలాస మండలాలు ఏర్పాటుచేసుకొని స్కాచి విస్కీ త్రాగుతూ వచ్చినటువంటి ఇన్స్పెక్టింగు ఆఫీసర్స్‌కి కూడా స్కాచి విస్కీ ఇవ్వడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి అర్ఫన్ గరల్స్‌ను పంపించిన సంఘటనలు కూడా కె. ఆర్. వేణుగోపాల్‌గారి సమక్షంలో విచా రణలో బహిర్గతం అయినా కూడా మనం ఇంకా చూస్తూ ఊరుకోవడం అంటే ఎంత వరకు సభ్యతగాఉంది, ఎంతవరకు న్యాయంగా ఉంది అని నేను అడుగుతూ ఉన్నాను.

11-10 a.m. ఆత్మపరిశీలన చేసుకొనవలసిన అవసరం ఎంతైనా వుంది. గుత్తాధిపత్యము సాగించనివ్వవలసినదేనా? రాక్షసుల కబంధ హస్తాలలో అనాధ బాలబాలికలు నలిగిపోవలసినదేనా? వారికి దాస్య విమోచన లేదా? విమోచన కల్గించాలని అర్థిస్తున్నాను. వారిని ప్రభుత్వమే నడిపే తాహతును కలిగివుండాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ పాలసీ నాకు తెలుసు. ప్రజాసేవకు సంబంధించిన ఇటువంటి విద్యా సంస్థలను కాని, అనాధ శిశు శరణాలయాలను కాని ప్రభుత్వ పరముగా వుంచుకొనడం మంచిది. ఆ నాడు ప్రెసిడెంటు రూలులో శరీన్ ఎటువంటి ధైర్యమైన చర్య తీసుకొన్నారో ఆటువంటి ధైర్యమైన చర్యను భాట్టం శ్రీరామమూర్తిగారు తీసుకొంటారనే విశ్వాసము నాకు వుంది. ముఖ్య మంత్రిగారు బ్రహ్మాండమైన నిర్ణయాన్ని తీసుకొని వీటిని ప్రొవిన్షియలైజ్ చేస్తారనే నమ్మకము వుంది సబ్సిడైజ్డు హాస్టల్స్‌లో వున్న బాలబాలికలను అనాధలుగా చేసి వారి యిష్టమునకు అనుకూలముగా నడుపుతూవుంటే వారికి అరియర్స్ క్రింద 4 లక్షల రూ.ల వరకు యిచ్చి గుత్తాధిపత్యమును వారికి అప్పగించడము ఎంత వరకు న్యాయముగా వుందో ఆలోచించాలని కోరుతున్నాను. వారికి వచ్చే విదేశీ సహాయం చెక్స్ రూపములో వస్తుంది. ఆ చెక్కుని ఏ బ్యాంక్స్‌లో మార్చారు అని అడిగితే ప్రభుత్వానికి ఆ ఆచూకీ తెలియని పరిస్థితి వస్తున్నది ఏ సి.ఐ.ఎ. సంస్థనుంచి వచ్చినదో, ఏ విదేశీ సంస్థనుంచి వచ్చినదో, ఎందుకు వచ్చినది, ప్రజాస్వామిక వ్యవస్థను చితుక గొట్టడానికి వస్తున్నదా ఏమిటి అనేదానినిగురించి విచారణ జరిపారా? విచారణ జరపవలసిన అవసరం వుంది సి.ఐ.ఏ సంస్థ, విదేశీ సంస్థలు భారతదేశము మీద గుత్తాధిపత్యము వహించాలని, మరొకసారి భారతదేశమును పరోక్షముగా పరిపాలించాలని ప్రయత్నము చేస్తూ వుంటే, ఇటువంటి వ్యక్తులు వారికి సహకరిస్తూ వుంటే ఎంత కాలము ఊరుకొంటారు? అది ఎంత మాత్రము భావ్యము కాదు. ఈ ఆర్ఫనేజెస్, అనాధ బాలికల గురించి ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అనాధ బాలబాలికలు అంటే తల్లిదండ్రులు లేని బిడ్డలు. నిజమైన ఆర్ఫనేజెస్ విషయములో బాధ్యత తీసుకోవాలన్నపుడు ప్రభుత్వము యొక్క డైరెక్టు సూపర్‌విజన్, కంట్రోలు వుండాలి ఎవరి చేతులలోనో పెట్టి, వారికి కావలసిన లక్షల రూపాయల గ్రాంటు ఇస్తూ వుంటే, వాటిని వారు అనుభవిస్తూ వుంటే ఎంతవరకు సమంజసముగా వుంటుందో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పరముగా వీటిని నడిపినప్పుడే, ప్రభుత్వ డైరెక్టు సూపర్‌విజన్, కంట్రోలు వున్నప్పుడే యివి సక్రమముగా నడవడానికి అవకాశము వుంటుంది ఇవి వ్యాపార సంస్థలుగా కంటిన్యూ అయితే మన కంటిని మనమే పొడుచుకొన్నట్లు అవుతుంది ఈ అనాధ శరణాలయాలను స్మశానవాటికలు చేసి వారిని భూస్థాపితము చేసినట్లు అవుతుంది. ఎంతమాత్రము ఆలస్యము చేయకూడనిది. వాటికి ప్రభుత్వము యిస్తున్న బోర్డింగ్ గ్రాంటును విత్‌డ్రా చేస్తూ ప్రభుత్వమే వాటిని తీసుకొని, ఆర్ఫనేజెస్ అయా గ్రామాలలో స్టార్ట్ చేయాలనే నిర్ణయానికి రావడం అవసరం ఈ తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లా చేసిననాడు ప్రజల మన్ననలను పొందగలరని ప్రభుత్వ పాలసీకి ప్రజలు ఆనందిస్తారని మనవి చేస్తున్నాను.

(Sri N. Venkatratnam in the Chair)

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాసుల్ రెడ్డిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానమును పూర్తిగా బలపరుస్తున్నాను. దిక్కులేని పసిపిల్లలను అర్ఫనేజెసు అని చెప్పి చేర్చుకొనే కొన్ని వ్యాపార సంస్థలు తయారవుతున్నవి. వీరు గ్రాంట్స్ ఇక్కడనుంచే కాకుండా విదేశాలనుంచి కూడ గ్రాంట్లను తీసుకొని నడుపుతున్నారు. కొన్ని అక్రమాలు జరుగుతున్నాయని కంప్లెయింట్ వచ్చినపుడు విచారణ చేస్తే ఋజువు అయిన విషయాలు వున్నాయి దిక్కులేని పిల్లలకు గవర్నమెంటు దిక్కు కావాలి కాని వారికి దిక్కు వ్యాపార సంస్థలు కాకూడదు. ఆ బాధ్యత ప్రభుత్వానికి వుంది. దిక్కులేని వారు వుంటే వారికి ప్రభుత్వము తగిన రక్షణ యిచ్చి పైకి తీసుకురావలసిన అవసరం ప్రభుత్వము మీద వుంది అనేది గుర్తించడము ప్రథమ కర్తవ్యము. దీనిపైన ఎక్కువ చెప్పనక్కర్లేదు. ప్రభుత్వము తమ బాధ్యతను విస్మరించి దీనిని ఎవరికైనా అప్పగిస్తే మంచిదనుకొంటే పొరపాటు అవుతుంది. సంఘ సేవ చేసే వారు లేని కాదు. మొత్తము మీద ప్రభుత్వము జాగ్రత్తగా పరిశీలించి చూడాలి. ఎక్కువగా దుర్వినియోగము అయ్యే పరిస్థితి వస్తున్నది. అనేక రకాలుగా దుర్వినియోగం చేస్తున్నారు. అర్ఫనేజెసు నుంచి బయటకు వచ్చిన తరువాత ఎట్లా రిహెబిలిటేట్ అయినారు అనేది ఆలోచిస్తే చాల తక్కువగా లాభపడినట్లు తెలుస్తుంది. దానిని రెవ్యూ చేయాలి. పశ్చిమ గోదావరి జిల్లా కోవ్వూరు తాలూకా మలకపల్లిలో ఒకరాత్రి పూట పాము కరచి 6 మంది చనిపోయినట్లు 20 వ తేదీ పత్రికలో వచ్చినది. వారికి దిక్కు ఎవరు ? ఆ సంస్థల దయాదాక్షిణ్యాలపైన వదిలితే చిక్కు పరిస్థితులు ఏర్పడుతాయి. ప్రభుత్వము బాధ్యత వహించి వారిని రక్షించాలి. ప్రైవేటు వ్యక్తులకు వదిలే పద్ధతిని మానివేయాలి. 20 సూత్రాల ప్రధానమంత్రి ఆర్థిక కార్యక్రమములో దీనిని కూడ చేరిస్తే బాగుంటుంది. అర్ఫనేజెసు బాధ్యత ప్రభుత్వము తీసుకోవాలి. ఖర్చు అయినా సరే ప్రభుత్వమే వాటిని నడపాలని చెబుతూ ఈ తీర్మానమును సభవారు ఏకగ్రీవముగా ఆమోదించాలని ప్రభుత్వము ముందుకు వస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, మిత్రులు శ్రీనివాసులురెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తున్నాను. ప్రైవేటు వ్యక్తులు నడిపే అనాథ శరణాలయాలలోనే ఇలాంటి అవకతవకలు జరగడం కాదు ప్రభుత్వం నడుపుతున్న కొన్నింటిలోకూడ ఇలాంటి అవకతవకలు వున్నాయని మన దృష్టికి అనేక సార్లు వచ్చినవి. బాల్యావస్థలోని బాలబాలికలకు ఈ అనాథ శరణాలయాలు ఉపయోగ పడుతూ మంచిగా వున్నవేమోకాని యౌవనావస్థకు వచ్చిన బాలికలకు శరణాలయాలుగా కాకుండా వేరే ఆలయాలుగా మారిపోతున్నవి అని మన అందరికంటె మంత్రిగారికి బాగా తెలును. వారు తరచు పరిశీలిస్తూ వున్నప్పుడు అక్కడ వస్తున్న కంప్లెయింట్స్‌కాని, అక్కడ జరుగుతున్న వ్యవహారాలు వారికి క్షుణ్ణముగా తెలుస్తూ వుండ వచ్చు. ఈ శరణాలయాలలో వున్న అమ్మాయిలు చాల దారుణముగా ఇతరుల ఉప యోగము కొరకు పంపిస్తున్న సందర్భము మిత్రులు శ్రీనివాసులురెడ్డిగారు వివరించి చెప్పారో అవి కాకపోయినా...అటువంటి సంఘటనలు జరుగుతూ వుంటే కలెక్టరుకు, పెద్ద అధికారులకు అప్పగించిన వ్యవహారాలు వున్నాయి. ఇటువంటివి ఏమైనా

ప్రభుత్వానికి చెబితే స్పెసిఫిక్ కేసు చెప్పాలని అంటారు. స్పెసిఫిక్ కేసు చెబితే పట్టించుకొని చర్య తీసుకొన్న సందర్భం వున్నదా అంటే అది వుండదు. వ్రాత పూర్వకముగా సభలో యిచ్చిన వాటిమీదనే చర్య తీసుకొనలేదు. ఒక్కదానిపైన అయినా ఈ విధంగా చర్య తీసుకొన్నామని చెప్పిన సందర్భము లేదు. ఇలాంటి వాటిగురించి వారికి తెలిసినా మభ్యపెట్టడం చాల దారుణమైన విషయము. ఈ పట్టణమునుంచి, ఆ పట్టణమునుంచి అమ్మాయిలను అమ్ముతున్నారు అని పత్రికలలో చదువుతూ వుంటాము. వారు పోలీసుకు రిపోర్టు చేసినమీదట మనకు తెలుస్తుంది. వీటిని గురించి ఆలోచించేవారు ఎవరైనా వున్నారా? ఇలాంటి దారుణాలు ఎందుకు జరుగుతున్నాయి? వేలు, లక్షల రూపాయలు గ్రాంటు యిస్తున్నప్పుడు అవి బ్రోతల్ హౌసెస్‌గా తయారు అవుతూ వుంటే ప్రభుత్వ నిగరానీ చేయవలసిన అవసరము లేదా? డబ్బు యివ్వడముతోనే తృప్తిపడితే సరిపోతుందా? మన రాష్ట్రానికి వస్తున్న కళంకమును అరికట్టవలసిన అవసరము లేదా అని అడుగుతున్నాను.

11-20 a.m. కాబట్టి ఈ పరిస్థితులను క్షుణంగా అర్థం చేసుకుని వాటికి జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను మాన్పించాలి. అవమానకరంగా నడిపిస్తున్న మేనేజ్‌మెంట్ చేతుల నుండి తొలగించి ప్రభుత్వమే నడిపిస్తే బాగుంటుంది. ప్రజల డబ్బును మంత్రులకు, డైరెక్టర్లకు పేరు రావాలని రాకుండా బాధ్యతతో ప్రభుత్వం ఈ తీర్మానాన్ని చాలెంజిగా తీసుకుని, ఇందులో వున్న సదుద్దేశాన్ని అంగీకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఎల్లారెడ్డి):—అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నేను ముఖ్యంగా మనవిచేసేది 20 పాయింట్ల ప్రోగ్రామును ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేయవలసిందని. ఈ ఎమర్జన్సీలో ఎటువంటి అవకతవకలు జరుగకుండా చూడండి శ్రీనివాసులురెడ్డిగారు వివరంగా చెప్పారు. ఆ విషయాలు తిరిగి నేను చెప్పడం బాగుండదు. అక్కడ వుండేవారంతా దిక్కులేని బిడ్డలు. మన దేశ ప్రధాన మంత్రి స్త్రీ. మన దేశంలోని ఆడవారికి ఇటువంటి అవమానాలు, అన్యాయాలు జరుగుతున్నప్పుడు చూస్తూ వింటూ వూరుకోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని మనవిచేస్తున్నాను. మనం వింటున్నాము, హైదరాబాదు నుండి,ఇతర చోట్ల నుండి ఆడవారిని తీసుకువెళ్ళి ఇతర చోట్ల అమ్ముతున్నారు.వారిలో కొందరుపారిపోయివచ్చి పోలీసులకుఫిర్యాదు చేస్తున్నారు. వాటిపై ఇంతవరకూ తీసుకున్న చర్య ఏమిటని అడుగుతున్నాను. మేనేజ్‌మెంట్ మీద యాక్షన్ తీసుకున్నారా లేదా? ప్రజల డబ్బునే మనం గ్రాంటుగా ఇస్తున్నాము. అది దుర్వినియోగం కాకుండా పిల్లలకు ఉపయోగపడేట్లు, వారు బాగుపడేట్లు చూడాలి. అక్కడ వుండే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసి పంపిస్తున్నారా? ప్రైవేటు మేనేజ్‌మెంట్ దుర్వినియోగం చేస్తుంటే గవర్నమెంట్ తీసుకుని నడపండి. ఇది ఆడవారి సమస్య. వారి మంచి చెడ్డలు చూసేవారు లేరు. వారికి పెట్టిందే తింటారు, పశువుల కంటే హీనమైన పరిస్థితిలో వున్నారు. ఈ మధ్య పత్రికలో చదివాను, ఆరుగురు పిల్లలు పాము కరచి చనిపోయారని. ఆ సంఘటన ఎలా జరిగిందనేది విచారించారా? వీటిపై తీసుకుంటున్న చర్యలు ఏమిటో వివరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Syed Hasan (Charminar):—Sir, in view of the corruption, lack of national spirit and dedication to human service, I oppose this Resolution that Orphanages should be handed over to the Government. We have to see whether such institutions run by the Government are run properly or not. We have to see the conditions and how they are being governed and the plight of the boys, inmates or the orphanages which are being run by the Government and then only we can make an assessment and decide whether it is worth while to hand them over to the Government or not. You would be surprised to learn that in the city there is a hostel for blind persons. They have to do in the dirt and filth. They have to put their ankles to reach the road. There is no arrangement even to clean the dirt and filth. It is very close to my residence and all the time, day in and day out they come. Similarly, the hostels for Harijans are there. We know the condition of the hostels. If the Minister could recollect the facts I will tell about one incident. I referred to him one such incident where he had suspended the Superintendent at Yakutpura. For three days they were deprived of food, The orphans and the blind people suffered for want of food. Similar is the fact of all the other institutions where the Government pokes its nose. Under such circumstances would it be advisable for us to hand them over to the Government. In the name of running the institutions some private organisations making use of it and they are being profitted and if proper check is made and if such bogus institutions are checked in time there would be no misutilisation of funds. Then the purpose for which the funds are allotted would me met.

So, I request the Mover of the Resolution to think that in view of the experience of the past how far it is advisable to hand them to the Government. Even if a surprise visit is made during the session, we would know such institutions run by the Government and their plight and the condition. So, in light of these things, I would request the mover of the Resolution to reconsider his views.

శ్రీ ఎర భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, ఈ తీర్మానం ప్రభుత్వానికి తన బాధ్యతను గుర్తు చేస్తున్నది. ఈ అనాథలు సమాజపు బిడ్డలు. సమాజపు బాధ్యత ప్రభుత్వము తీసుకున్నది కనుక ప్రభుత్వపు యొక్క ప్రాథమిక చర్య అనాథులను స్వయంగా పోషించడం. శరణాలయాలలో వుంటున్నవారు నోరులేనివారు కనుక వారి ఇబ్బందులు పరోక్షంగా గాని తెలియవు. తెలిసినా వారి కష్టసుఖాలను ప్రత్యక్షంగా ప్రభుత్వము తీర్చలేని పరిస్థితిలో వుంది. అందువల్ల ముఖ్యంగా ఈ అనాథ శరణాలయాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అత్యంత ముఖ్యమైన విషయం.

అధ్యక్షా, యీ అనాథలవల్ల మన దేశముయొక్క సాంఘిక, ఆర్థిక పరిస్థితులు కొట్టవచ్చినట్లు కనపడతాయి. ఈ అనాథల యొక్క మొఖవర్చస్సు దేవాలయముల వద్ద, సినిమా హాల్స్ వద్ద సత్రవుల వద్ద యితర స్థలాలలో మనకు కనపడుతుంది. వీధులలో అనేక మంది తిరుగుతూ ఉంటారు. వారికి ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లయితే ఆ అనాథులలో కొందరు తప్పక వృద్ధిలోకి రాగలుగుతారు. వారికి కనీసము నివసించేందుకు ప్రదేశము కట్టుకోవడానికి బట్ట, తినడానికి అన్నము 11-30 a.m.

చదువుకోవడానికి సదుపాయములు కల్పించినట్లయితే యీ అనాధలలో కొందరు తప్పక పెద్దవారు అవుతారు. ముఖ్యముగా యీ అనాధలలో కొందరు ముఖవర్చస్సు చూసినట్లయితే తప్పక పైకి వస్తారనే అనిపిస్తుంది. వారికి విద్యా సౌకర్యములు కలిపిస్తే వారు పూర్వ పరిస్థితులను మరచిపోయి వారు తప్పక వృద్ధిలోనికి రాగలుగుతారు. కాబట్టి ప్రభుత్వమువారు యిపుడు సరిగా నడవని యీ అనాధ శరణాలయములను స్వాధీనము చేసుకొని వారికి సహాయము చేసినట్లయితే అనేక మంది అనాధులను రక్షించినవారు అవుతారు. వారిని సరైన పంధాలో తీర్చిదిద్దగల వారవుతారు. ఇపుడు నడుస్తున్న కొన్ని అనాధ శరణాలయములలో ఆ నడుపుతున్నవారి బంధువులను, స్నేహితులను బాగుగా డబ్బు ఉండి పెంచే దిక్కులేని వారికి మాత్రమే జేర్చుకుంటున్నారు కాని బీదవారిని అందులో చేర్చుకొనడములేదు. కాబట్టి యీ అనాధ శరణాలయములు ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయో, అందులో ఎంత మంది అనాధులు ఉన్నారో పరిశీలించి యీ అనాధులను తీర్చిదిద్దగల చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను మనము వృద్ధులకు పెంక్షనులు ఇస్తున్నాము హెండీకాప్డ్‌కు పెన్షనులు యిస్తున్నాము కాని అనాధలకు ఏమీ సహాయము చేయడములేదు. కాబట్టి ప్రభుత్వ స్థాయిలో యీ అనాధ శరణాలయములను ఏర్పాటు చేసి సరైన సూపరెంటెండులను అందులో నియమించి అన్నివిధాల యీ అనాధులను తీర్చిదిద్దేలా కార్యక్రమాలు చేపట్టి మానవతా దృష్టితో ఈ సమస్యను పరిశీలించమని ప్రభుత్వం వారికి కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి వి. కె. రావు :—అధ్యక్షా, శ్రీ శ్రీనివాసులరెడ్డిగారు మూవ్ చేసిన రిజల్యూషన్ చాలా చిన్నది. కాని దానిలో ఇమిడి ఉన్న ఉద్దేశ్యము చాలా గొప్పది, అయిన ఈ ఆర్ఫనేజెస్ ఉండే ప్రదేశములు వారి స్థితిగతులు ఈ హవుస్ దృష్టికి తీసుకువచ్చే ఈ తీర్మానమును తీసుకువచ్చినందుకు నేను శ్రీనివాసులరెడ్డిగారిని అభినందిస్తున్నాను. ఈ ఆర్ఫనేజెస్ అంటే ఇందులో ఉండేవారు తల్లితండ్రులు లేనటువంటివారు. ఉండే స్థలము అని చెప్పకోవాలి. ఈ ఆర్ఫనేజెస్‌కు డెఫినిషన్ చెప్పాలంటే తల్లితండ్రులు ఉండి వారికి సరైన ఆర్థిక స్తోమతులేక వారిని ఈ అనాధ శరణాలయాలలో చేర్చేవారు కొందరు ఉంటారు. రెండో తెగకు సంబంధించిన వారు ఆస్థిపాస్తులు ఉండి వారి పిల్లలయొక్క ఆలనాపాలనా చూసేవారులేక ఈ ఆర్ఫనేజెస్‌లో జేర్పించేవారు కొందరు ఉంటారు. ఇప్పుడు నా విషయము తీసుకుంటే ఈ శాసన సభలో ప్రవేశించి ఆర్ఫనేజ్ అయినాను నాలాగే దేశంలో ఉండే రాజకీయవాదులు అందరూ కూడా ఆర్ఫనేజ్ అయినట్లుగానే భావించవచ్చునని ఈనాటి పరిస్థితుల బట్టి నా సిద్ధాంతము. ఇపుడు కాకినాడలో ఒక ఆర్ఫనేజ్‌ని పిఠాపురం రాజావారు పెట్టారు వారు ఇంగ్లీషువారికి అనుకూలమైన మనిషి. ఇపుడు కాంగ్రెసు ఉండాలని ఈ రాజకీయవాదులు కోరుకుంటున్నట్లుగానే ఇంగ్లీషు వారు ఉండాలని ఆ రోజుల్లో ఆయన కోరుకున్నారు. అప్పుడు ఆ పిఠాపురం మహారాజావారు చేసే పనులను మేము అంగీకరించలేదు. ఆయన స్వంత డబ్బు బ్రిటీష్‌వారి కాలంతో ఈ అనాదులకు బ్రహ్మాండమయిన బిల్డింగును కట్టి ఒక శరణాలయమును ఆయన నడిపాడు. ఈయనలాగే ఇంగ్లీషువారికి అనుకూలంగా పనులు చేసేవారు ఆ రోజులలో వీరేశలింగంగారు. ఆయన కూడా ఇంగ్లీషువారిని

బలపరిచేవారు కాని స్వాతంత్రము వచ్చిన తరువాత పిఠాపురం మహారాజుగారు 20, 30 వేలకు ఆ బిల్డింగును అనాధ శరణాలయము పేరు చెప్పి యిచ్చి ధనవంతులను చేర్చుకొనడము జరిగింది. ఆ బిల్డింగు డబ్బు ఉన్నవారికి యిచ్చారు. బీదలను పూరిపాకలలో పెట్టారు. ప్రభుత్వము అక్కడ ఒక శరణాలయమును నడుపుతోంది. ఇపుడు ప్రతీదానికి ప్రభుత్వము తీసుకోవడము కష్టము అనే విమర్శ ఒకటి ఉన్నది. కాని కుర్రవానికి 25 రూపాయల చొప్పున యిచ్చి ఏదో ప్రయివేటు ఆసామీ చేత ఈ అనాధ శరణాలయములు నడిపించవచ్చును అనుకోవడానికి లేదు. కొంతమంది ఎందువల్లనంటే కొంతమంది వ్యక్తులు ఈ అనాధ శరణాలయములను మంచి మనస్సుతో నడిపేవారు ఉంటారు. కొంతమంది కేవలము ధనాభావముతో నడిపేవారు ఉంటారు. కాబట్టి ప్రభుత్వమువారు ఏవి బాగుగా నడుస్తున్నవి, ఏవి బాగుగా నడవడములేదు అనేది ఎంక్వయిరీ చేయించి ఒక పాలసీ ప్రకారము ఈ అనాధ శరణాలయములో బిడ్డలను అందరినీ కూడా చేర్చుకోవాలి. అది ప్రభుత్వానికి సాధ్యము కాని విషయము అయినా అట్లా చేసిననాడే ఈ అనాధులకు మేలు చేకూర్చేవారం అవుతాము. నామిత్రులు శ్రీనివాసులురెడ్డిగారి దృష్టిలో కొన్ని వుంటాయి, వుంటే స్పష్టంగా చెప్పవచ్చు, వాకాడు అయి వుంటుంది, అక్కడ వుంటే వుండవచ్చు. ఆయన అథారిటీ, వాకాడు గ్రామములో వుంది అంటే దేశములో వున్న వాటిని అన్నింటిని ప్రభుత్వం చేతిలో పెట్టాలంటే, అది నడిపితే తిట్టడానికి పనికి వస్తుందేమో, అయితే నేను ఎంత కాలం వుంటానో చెప్పలేను, ఎవరు ఎంత కాలం వుంటారో చెప్పలేము. అయితే ఏ ఆర్ఫనేజ్ అయినా వ్యక్తుల చేతిలో వుండి దుర్వినియోగం చేయబడితే 11-40 a.m
ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే బాగుంటుంది, దేశములో చాలా వున్నవి. ఇది సంఘ సంస్కరణలకు సంబంధించినటువంటి విషయం. మంత్రిగారు నిష్పక్షపాతముతో చూస్తారు. ఆయన చెప్పినన్ని మాటలు నేను చెబితే ఆయనకు అనుమానం వస్తుంది. అది దృష్టిలో పెట్టుకొని ఎక్కడైతే అవి దుర్వినియోగం అవుతాయో వాటిని ప్రభుత్వం తీసుకోవలసి వుంటుంది. నూరో ఎన్నో వున్నాయని విన్నాము. వాటిలో కొన్ని సక్రమంగా నడిచేవి వున్నవి, క్రిస్టియన్ సొసైటీ నడిపేవి కొన్ని వున్నవి. అవి చెడ్డవి అనడానికి లేదు. ఒక దిక్కులేని పిల్ల వచ్చింది, గుంటూరు జిల్లాలో 8వ క్లాసు చదువుకుంది, పెద్దై ఎవరో దొంగిలించారు, కాకినాడకు వచ్చింది. ఆ దిక్కులేని పిల్ల నన్ను అడిగితే, నేను దిక్కులేని వాడిని, ప్రభుత్వానికి అప్పజెప్పుతామంటే, ప్రభుత్వం వద్దు అంది, అక్కడ క్రిస్టియన్ కాన్వెంట్ సొసైటీ ఆర్ఫనేజ్ వుంది, వారికి అప్పజెప్పితే వారు చదివించారు. ఆమె ఒకరోజు వచ్చి, రావుగారు, నేను డాక్టరును అయ్యాను అంది. నేను సంతోషించాను. అక్కడ అలాంటి ఆర్ఫనేజ్ వుంది. అవి అన్ని కూడ ప్రభుత్వ రంగములోనికి తీసుకురావాలంటే నిజానికి ప్రభుత్వం చాల పెద్ద యెత్తున చేయాలి. అవి తీసుకోవడమే గాకుండా ప్రతి జిల్లాలో ఎంతోమంది ఆర్ఫన్స్ వున్నారు. ఈ ఆర్ఫన్స్ అందరికి తిండి, బట్ట, చదువుసంధ్య నేర్పించాలని ఆ విధంగా బృహత్ప్రణాళిక వేసుకుంటే బాగుంటుంది. బాగా నడవని వాటిలో జోక్యం చేసుకోవాలి, బాగా లేనివారిని నచ్చచెప్పి దారిలో పెట్టాలి, దారిలోకి రానప్పుడు అవి బాగా లేవని ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుంది. మొత్తం అమాంబాపతు తీసుకోవాలంటే

నూరు అర్ఫనేజెస్‌ను ప్రభుత్వం తీసుకోవాలంటే బాగుండదు. అసలు ప్రభుత్వం చేతిలో వున్న మూడింటిని బాగుచేయాలి. మంత్రిగారి దృష్టికి తీసుకురాలేదు, కాకినాడ ఆర్ఫనేజ్ అధ్వాన్నంగా వుంది. దారివెంట పోతూ పిల్లలను చూస్తూ వుంటే జాలి వేస్తుంది, హృదయం కరిగిపోతుంది. తల్లిదండ్రులు పోవడం అంటే వారు ఏమి పాపం చేసుకోలేదు. సృష్టి, ఆస్తిపాస్తులు లేకపోవడం అంటే పాపం చేయలేదు, కొన్ని సౌకర్యాలు కలుగజేయాలి. రాజకీయ దృక్పథముతో చేయకూడదు. నేను ఎవరిని ఏమి అనడం లేదు. శ్రీనివాసులురెడ్డిగారు చాలా తెలివైనవారు, యువకులు, అనుభవజ్ఞులు, బుద్ధిమంతులు, శ్రద్ధ తీసుకునేవారు. వారి జిల్లాలో వున్నటువంటిదాని గురించే వారికి బాగా తెలుసు. ప్రతివారికి వ్యక్తిత్వం వుంటుంది. వాకాడు వ్యవహారం ఏమిటో కొంచం జోక్యం చేసుకుంటున్నారు. రెడ్డిగారి సంగతి తెలియదు. దారిలో పెట్టడానికి లోతుగా వెళ్ళడం మంచిది గాదు. వెళ్ళితే నా మిత్రుడిని నేను కొంచం ఎనలైజ్ చేసినట్లు అవుతుంది. వాకాడు ఆయనను మంత్రిగారు పిలిపించి చెప్పవచ్చు, అధ్వాన్నంగా వుంది, అది బాగు చేయాలి అని. మానవతా దృక్పథముతో కొంత మంది చేసేవారు వున్నారు, వారిని అనడానికి వీలు లేదు. ఈ దిక్కులేని పిల్లలను చూచేటటువంటి, వృద్ధాప్యములో చూచేటటువంటి వారున్నారు గదా, మరి అట్లా చూచేవారి చేతుల్లో నుండి వాటిని లాక్కుంటే, వారిని దిక్కులేనివారు చేసినట్లు అవుతుంది. లోపం వుంటే ప్రభుత్వం చర్య తీసుకోవాలి. నేను శ్రీనివాసులురెడ్డి గారితో ఏకీభవించే పాయింటు— అధ్వాన్న పరిస్థితులలో వుండి స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటూ డబ్బు మ్రింగే అర్ఫనేజెస్ వుంటే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. అయితే అన్ని అర్ఫనేజెస్‌ను తీసుకోవాలన్న శ్రీనివాసులురెడ్డిగారి పాయింటుతో ఏకీభవించడం లేదు. ప్రభుత్వం క్రింద మూడు ఆర్ఫనేజెస్ వున్నవి. వాటిని ఆదర్శవంతం చేస్తే యితరులు పాటించడానికి వుంటుంది. దుర్వినియోగం చేసేవారు వుంటే స్టడి చేసి దారిలో పెట్టడానికి ముందు యిండైరెక్టు కంట్రోలు పెట్టి అయినా బాగు కాకపోతే అప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ, నా మిత్రుడు దిక్కులేనివారి గురించి మాట్లాడడానికి యీ తీర్మానం ద్వారా అవకాశం కల్పించారు. ఆయన తీర్మానాన్ని ఆ విధంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు ప్రవేశ పెట్టినటువంటి రాష్ట్రములోని అనాథశరణాలయములను స్వాధీనము చేసుకొని నడప వలసినదిగా ప్రభుత్వమునకు ఈ సభవారు సిఫారసు చేయుచున్నారనే తీర్మానముతో ఏకీభవించలేకపోతున్నాను. నిజంగా మన దేశములో కొన్ని కొన్ని సంస్థలవారు యీ అనాథశరణాలయాలను స్థాపించి సక్రమంగా నడిపేవారు వున్నారు ప్రతి విషయానికి ప్రభుత్వంపైన బాధ్యత వేసి యీ అనాథశరణాలయాలు పూర్తిగా నడపాలంటే మన దేశములాంటి పేదదేశములో ఎంతవరకు సాధ్యం అవుతుందనేది చూడాలి. ప్రభుత్వం తాను చేయగలిగిన సహాయమంతా చేస్తూ వుండగా పైన వున్నటువంటి సంస్థలవారు శ్రద్ధ తీసుకొని సక్రమంగా నడిపినట్లయితే, వాటి గురించి అభ్యంతరం తీసుకోవలసిన అవసరం కన్పించడం లేదు. ప్రభుత్వం చేయగల్గింది చాలా తక్కువ అని మనకు తెలుసు. మొత్తం పాఠశాలలు అది తీసుకున్నప్పటికీ—యీ

సంవత్సరము మనము చూస్తున్నాము, అడ్మిషను కావాలంటే బయట స్కూల్స్‌కు వెళ్ళడం, వారిని ఏదో దేబిరించి అడగడం, ప్రభుత్వం అయినా, ప్రజా ప్రతినిధులు అయినా ఆఫీసర్లు అయినా ఎవరిని కూడా లెక్కపెట్టని విషయంగా జరుగుతున్నది అంటే అది సిగ్గుపడవలసిన విషయం. సక్రమంగా సమర్థవంతంగా నడిపే సంస్థలను మనము ప్రోత్సహించాలి గాని వాటిని పూర్తిగా కాదు అనే విషయం సరిగాదు. కాని ఒక విషయం ఒప్పుకుంటాను. ఏదైనా స్వార్థానికి వుపయోగించే, అక్రమంగా నడుపుతూ, వాటి వల్ల ఒక విధమైన లాభాన్ని ఆర్జించే అనాథశరణాలయాలు వుంటే వాటిని తప్పకుండా ప్రభుత్వం కనిపెట్టి వుండాలి, వాటిని మూసివేయించాలి. అవసరమైతే వాటిని తీసుకొని నడపాలి, షెడ్యూల్‌కాస్ట్సు హాస్టల్సు లాంటివి బలహీన వర్గాలకు ఏర్పాటు చేసే హాస్టల్సు ప్రభుత్వం చాలా ఎక్కువ పెంచుతున్నది. లోగడ గ్రాంటు తీసుకొని మిస్‌యూజ్ చేసినటువంటి విషయం మనం గమనించి అటువంటి హాస్టల్సును క్లోజ్ చేయించడం జరిగింది. ఇది షెడ్యూల్డ్ కాస్టు వారి కొరకు కాదని, అర్హత లేదని, దీనిలో స్థానం లేదని చెప్పినప్పుడు, ఎక్కడికి పోవాలి అనేది ఆలోచించినప్పుడు, ఏదో ధర్మసంస్థ ముందుకు వచ్చి సక్రమంగా నడుపుతూ విద్యా సౌకర్యము కల్పించడానికి వారు చర్యలు తీసుకున్నప్పుడు, అటువంటివాటిని గుర్తించి ప్రోత్సహించాలి. ప్రతి దానిని ప్రభుత్వమే తీసుకోవాలంటే ప్రభుత్వ సంస్థలలో జరుగుతున్నటువంటి అన్యాయాలను గురించి అనేకసార్లు విమర్శ చేయడం జరుగుతోంది ఈ సంస్థలు అన్ని ప్రభుత్వం తీసుకుంటే ఏ అన్యాయం జరగకుండా, ఏ అక్రమం జరగకుండా పూర్తిగా న్యాయం జరుగుతుందని చెప్పలేము. అనాథ శరణాలయాలు సక్రమంగా నడవాలంటే యింకా ఎక్కువ సంఖ్యలో కావాలంటే, ప్రైవేటు వ్యక్తులు గాని యితర సంస్థలు గాని ధార్మికంగా ముందుకు వచ్చి నడుపుతామంటే వాటిని ప్రోత్సహించి ఎక్కువ వచ్చేట్లు చేయాలి ఎవరైనా ధర్మకార్యానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేసి ఆధ్యాత్మికంగా మంచి చేయాలనే దృష్టితో అనాథ శరణాలయాలు ఏర్పాటు చేసి ఏదో సమాజములో వెనుకబడినటువంటివారికి పోషణ, ఉపాధి, విద్యాసౌకర్యాలు కలుగజేస్తామనుకున్నప్పుడు వాటిని మూసి వేయించి, ప్రభుత్వమే తీసుకుంటే, ప్రభుత్వం తీసుకోవడం ఏమిటో గాని అలాంటి వాటిని మూసి వేసి వుంచండి అని చెప్పడం అవుతుంది. అది తీర్మానం యొక్క ఆశయానికి విరుద్ధంగా వుంటుంది, నిజంగా ఆశించిన ఫలితం సాధించలేమని అర్థం అవుతుంది; అంతేగాకుండా అనేక సంస్థల మీద వేరే వారిపైన మనము యిక్కడ ఆరోపణలు చేసి విమర్శ చేస్తే, వారు వాటికి సమాధానము చెప్పుకోడానికి అవకాశం లేదు కాబట్టి యీ సభలో నిజంగా నిరూపణ చేసుకోడానికి అవకాశం లేని విషయాలు ఎత్తడం సమంజసంగా వుండదు. వాకాడ విషయంలో వచ్చినటువంటి అనేకమైన కంప్లయింట్సును మనం చూసాము. కలెక్టరుగారు వెళ్ళారు. కంప్లయింటు అనేది ఎవరైనా చేయవచ్చు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—వాకాడ విషయం నేను అసలు రిఫర్ చేయలేదు.

శ్రీ కె. రామనాథం :—క్షమించాలి. మీరు రిఫర్ చేసారనే విషయంగా నేను అనడం లేదు. నేనే రిఫర్ చేస్తున్నాను. మీరు రిఫర్ చేసారని చెప్పడం లేదు, ఏదైనా ఒక అనాధ శరణాలయం పైన ఏదైనా అభియోగం తెచ్చేట్లయితే దానిని విచారణ చేయడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తాము, అక్కడ కలెక్టరుగారి లాంటి వారు విచారణ చేయడం జరిగింది. తరువాత మన హౌస్ కమిటీ అనేకసార్లు వెళ్లి విచారణ చేయడం జరిగింది. వాటిలో అక్రమాలు లేవు, సరిగాఉందని చెప్పారు. ఏదో రాజకీయంగా ఉండేటటువంటి విభేదాలవల్ల కాని ఒకరిపై ఒకరికిఉండే ద్వేషాల వల్ల కాని వాటిపైన వచ్చే అభియోగాలను పూర్తిగా సత్యం అనే విషయంగా తీసుకోకుండా ఉండాలి. ప్రభుత్వం కావలసిన శ్రద్ధ తీసుకొని కావలసినటువంటి విచారణా సంఘాన్ని వేసో ఆఫీసర్సును పంపించో పూర్తిగా విచారణ చేయడం దానిలో ఉన్నటువంటి నిజాన్ని తెలుసుకొనడం, ఆ నిజాన్ని తెలుసుకున్న తరువాత అది సక్రమమైనది అయితే దానిని కొనసాగించడం కావాలి కాని ఊరికే ఒక కంప్లయింటు వచ్చినంతమాత్రాన ఒక అనాధ శరణాలయాన్ని మూసివేయడం కాని లేదా మనం ఈ అనాధ శరణాలయాలను పూర్తిగా నడపాలని అనుకోవడం కాని సమంజసంగా కనిపించదు అది మనం చేయగలిగినటువంటి పని కూడా కాదు. ఏదో పెద్ద ఎత్తున అనేకమైనటువంటి సంస్థలు కొన్ని హాస్టల్సును నడుపుతున్నాయంటే వాటిలో కొన్ని కొన్ని లోపాలు జరుగుతున్నాయి అన్నప్పుడు లేదా వాటిని పరాయి ప్రభుత్వాలే కాని ఇతరంగా ఉన్నటువంటివారే కాని ఒక సాధనంగా ఇక్కడ ఉపయోగించుకొంటున్నారన్నప్పుడు తప్పకుండా మనం వాటిని ఒక కంటి కనిపెడుతూ ఉండాలి. వాటి మీద తగిన చర్య తీసుకోవాలి. అంతేగాని అన్నీ ప్రభుత్వం తీసుకొని నడపాలనేటటువంటిది సాధ్యం అయ్యే విషయం కాదు. ఏదైనా సరిగా నడవడం లేదనే ఆరోపణ వచ్చినటువంటి అనాధ శరణాలయం ఉంటే దానిని మనం తప్పకుండా తీసుకొని నడపాలి కాని అన్నింటిని ప్రభుత్వం నడపాలనే విషయం సాధ్యం అయ్యే విషయంకాదు. ఈ అనాధలకు మనం ఆ సౌకర్యం కలుగజేయడానికి మారుగా వారికి ఉన్నటువంటి సౌకర్యాన్ని తీసివేసినవారం అవుతాము కనుక ఈ రిజల్యూషనును నేను బలపరచలేక పోతున్నానని, దీనిని వ్యతిరేకిస్తున్నానని మనవిజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

11-50 a. m. శ్రీ ఖాద్దం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, మిత్రులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి గారు ప్రతిపాదించిన తీర్మానం నేను బాగా చదివిన తరువాత వారి తాలూకు ప్రసంగం పూర్తి పాఠాన్ని బాగా అర్థం చేసుకున్న తరువాత ఈ తీర్మానం ప్రవేశపెట్టడంలో వారికి ఉన్నటువంటి సదుద్దేశాన్ని, సద్భావాన్ని హృదయపూర్వకంగా అంగీకరిస్తూ వారిని అభినందిస్తున్నాను. అనాధలను, నిర్భాగ్యులను, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకొని కొంత రక్షణ కల్పించవలసిన పూచి ఉందనేమాట ఎవరూ కాదనడానికి వీలులేదు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నమాట ఒకప్పుడు ఆచారంగా వచ్చినా ఇప్పుడు ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసి ఉంటుంది. వెల్‌ఫేర్ స్టేట్ కాన్‌సెప్టు మనం తీసుకున్న తరువాత శ్రేయోరాజ్యం లక్ష్యంగా స్వీకరించిన తరువాత ఇటువంటి వారిపట్ల ప్రభుత్వం ప్రత్యేకించి శ్రద్ధ వహించవలసి ఉంటుంది. నిర్లక్ష్యం పనికి రాదు, నిరాదరణ పనికిరాదు, అశ్రద్ధ పనికిరాదు, ఆలసత్వం పనికిరాదు. నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. ప్రభుత్వ బాధ్యతను నేను తగ్గించడానికి ఏమీ

ప్రయత్నం చేయడం లేదు. అయితే ఈ బాధ్యత ప్రభుత్వం తీసుకొని పనిచేయ డమేగాక, ప్రభుత్వం మాత్రమే చేయాలి ఇంకెవ్వరూ చేయకూడదని మనం నిర్ణయం తీసుకొని, ఆ రకంగా నిషేధం పెట్టి ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం భావ్యమా, సాధ్యమా ? అది కూడా ఈ సందర్భంలో మనవి చేయవలసి వుంటుంది. ఎవరైనా కొంతమంది ఇండివిడ్యువల్సు వారికున్నటువంటి హయ్యస్టు నోబుల్ మోటివేషన్సుతో ఇటువంటి నిరుపేదలకు ఒక రక్షణ కల్పించి ఆర్గనైజేషను పెట్టి చూసేటప్పుడు మనం దానిని కాదనాలా ? ఇదికూడా మనం చూసుకోవలసిన అవసరం ఉంది. మొట్ట మొదట ఇది నేను మిత్రులు శ్రీ శ్రీనివాసుల్ రెడ్డిగారి దృష్టికి, సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రభుత్వం ప్రవేశించనటువంటి రంగం ఉందని నేను అనుకోవడం లేదు. ప్రతి రంగంలో ప్రభుత్యం తాలూకు పూచీ ఉంటుంది బాధ్యత ఉంటుంది. ప్రవే శించాలి. వారి ఆదేశం ప్రకారంగా కొన్ని ఫలితాలు, సత్ఫలితాలు చూపించాలి. కాని ఈ సందర్భంలో అనుభవరీత్యా ఒకటి తెలుసుకోవాలి. ప్రభుత్వం పెట్టినటువంటి మాత్రాన ఏ రకమైన లోపం లేకుండా నూటికి నూరు శాతం పెర్ఫెక్టుగా నడుస్తున్నయా అనేదికూడా చూడాలి ఈ సందర్భంలో నేను ఒకమాట మనవిచేస్తున్నాను. ఈ వేళ రాష్ట్రంలో ప్రభుత్వం నడిపిస్తున్నవి 3 సంస్థలు ఉన్నాయి. కాని ప్రస్తుతం ప్రయివేటు ఇండివిడ్యువల్సు నడిపిస్తున్నవి 100 ఉన్నాయి. ప్రభుత్వంకన్న హెచ్చు సంఖ్యలో వారు నడిపిస్తున్నప్పుడు, మనం కోరకుండా వారే ముందుకువచ్చి ప్రయత్నం చేస్తున్నప్పుడు అటువంటి అవకాశం వారికి లేకుండా మనం చేయాలా ? ఈవేళ 100 ఉన్నాయి. రేపు ఇంకొక 100, 200 కావచ్చు. అందుచేత ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉండాలి. ఆ అవకాశంలేకుండా మనం ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందా ? సబబా ? ఎవరయినా ఉదారతతో, ప్రేమపూర్వకమైన దృక్పథంతో ఇటువంటి కార్యక్రమాన్ని కొనసాగించేప్పుడు వారికి ఆ అవకాశాలు దీనై చేయడం మంచిది కాదు. కాని ఇటువంటి ఉద్దేశాలను ప్రకటించి ఆచరణలో దానికి భిన్నమైన పద్ధతులలో చేస్తే, వారి స్వార్థానికి ఉపయోగించుకుంటే వాటి పై తగు చర్య తీసుకోవచ్చు. అప్పుడు మనం కలగజేసుకుంటాం. అప్పుడు శ్రీనివాసుల్ రెడ్డిగారి అభిప్రాయంతో నేను అంగీకరిస్తాను, అందులో ఊరుకొనడానికి వీలులేదు. క్షమించడానికి వీలులేదు. క్షంతవ్యం కాదు. తగినటువంటి చర్య. కఠినమైనటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఆ పూచీ ప్రభుత్వం తీసుకుంటుందనే దానితో నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. ఒక సంస్థ విషయంలో మనం అనుకున్న మేరకు జరుగకపోతే, ఏమైనా లోపం కనిపిస్తే వాటిపై చర్య తీసుకోవలసిందే, అందులో అనుమానం లేదు. ఇప్పుడు ప్రేమ సమాజంవారు ఉన్నారు. వారు ఇటు వంటి సంస్థను నడిపిస్తున్నారు. జీవకారుణ్య సంఘం వారు ఉన్నారు. వారు కూడా ఇటువంటి సంస్థను నడిపిస్తున్నారు. వారు నడిపించడానికి వీలులేదని మనం తీసు కోవాలా ? ఇప్పుడు క్రిష్టియన్ మెషినరీస్ ఉన్నాయి. వారు చాలా బాగా నడిపిస్తున్నారు. నేను అనేకం చూసాను, అవి చాలా ఆదర్శంగా ఉన్నాయి. అవి పనికిరావని చెప్పాలా ? వారు అవన్నీ నడిపించవలసిందే, వాటికి కావలసినంత ప్రోత్సాహం ఇవ్వ వలసిందే. మనం డబ్బు ఇస్తున్నామన్నమాట ఒక్కటే కాదు. ఆ మోటివేషనుతో పనిచేసే వాతావరణం అక్కడ. లేకపోతే ప్రయోజనమేమిటి ? ఇక్కడ హోం ఫర్

ది ఏజ్డు అండ్ డిజేబుల్డ్ ఉంది. దానిని ప్రభుత్వమే డైరెక్టుగా నడిపిస్తున్నది. ఎన్నో డిఫెక్ట్సు నేను చూసాను. దానిని బాగు చేయాలని ఎంతో ప్రయత్నం చేసాను. ఎంత అనుకున్నా దానిని సరిగా బాగుచేయలేక పోయాము. ఈవేళ సి.వి.కె. రావుగారు మాట్లాడుతూ కాకినాడ గురించి చెప్పారు. నేను తప్పకుండా ప్రయత్నం చేస్తాను. దానిలో ఏమీ 12-00 noon సందేహం లేదు. ఎంత ప్రయత్నంచేసినా ఒక ఉద్యోగం కోసం, ఒక వేతనంకోసం నియమింపబడినటువంటి ఉద్యోగిద్వారా యిది అఫీషియల్ రొటీన్, మెకానికల్ లైనులో యిటువంటి పేదలను నిరుపేదలను వారిని రక్షించడం. అభివృద్ధి పరచడం, పోషించడం వారి వల్లనే సాధ్యం అవుతుందా? అందువల్లనే కొంతమంది ఒక సద్భావముతో, ఒక వున్నతమైనటువంటి మానవతా దృక్పథంతో ఈ పని పూనుకోవడానికి ముందుకు వచ్చినవారిని కాదనడానికి వీలులేదు. కేవలం ఉద్యోగపరంగా అఫీషియల్ మెషిన్ పరంగా మాత్రమే ఆశ్రయం జరుగుతుందని అనే మాట కాదు. ఇందులో హైదరాబాదులో ఉన్నటువంటి 1, 2 సంస్థలగురించి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తాను. 1. మిసెస్ ధాగే నడుపుతున్న సంస్థకు వెళ్ళి చూసాను. ఇక్కడ ఒక రోజు బిడ్డలు లగాయితు నెల రోజులు వయస్సుగల బిడ్డలవరకు అనేకమ్ది పిల్లలను ఉయ్యాలలో పెట్టి పోషిస్తున్నారు. దానిలో మొత్తం జీవితం అంతా ఆ భార్యాభర్తలు దీనికి అర్పిస్తున్నారు. అందులో బాగా యుక్త వయస్సు వచ్చిన పిల్లలు అందరిని పెంచి వివాహం చేసి వారి జీవితాన్ని అంకితం చేసారు. అక్కడకు వెళ్ళినప్పుడు ఆవిడ చెప్పిన మాటలను యిందులో ఉదహరిస్తున్నాను. "ఆమె భర్త చనిపోయాడు. ఆమె మాత్రం మిగిలింది. ఇద్దరూ ఉన్నప్పుడు ఉన్నటువంటి ఉచ్ఛస్థితి యిప్పుడు దీనికి లేదు. యింకా అనేక బిడ్డలకు పెళ్ళిళ్ళు చేయాలి? చేయలేకపోతున్నాను అని ఆవిడ యేడుస్తూ "నా భర్త చనిపోయాడు. ముందు నేను చనిపోయి ఉంటే బాగుండేది. యీ సంస్థద్వారా నేను పోయినా ఆయన పెళ్ళిళ్ళు చేసేవారు. నేను లొంగిపోయాను. ఏమీ లేదు అని యీ విధంగా బాధతో యేడుస్తూ అన్న మాటలు నేను చెబుతున్నాను. అందుచేత ఆ రకంగా ఉన్నటువంటి ఉద్ధేశంతో ఉన్న సంస్థలు నడుస్తున్నాయి.

సికింద్రాబాదులో ఉన్న ఒక సంస్థను గురించి మనవి చేస్తున్నాను. ఆ సంస్థ పిల్లల సంగతి చూస్తే వారు మెంటల్లీ, రిటార్డెడ్ వారిని కొంత మందినిచూస్తే వారు మనుష్యులా, మృగాలా యే రకంగా చూడాలో, యేరకంగా సేవించాలో, మల మూత్రాలు విసర్జనకూడా తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఇక్కడ దీనిని క్రైస్తవ మెషినరీ వారు నడువుతున్నారు. ఇక్కడ వీరిని చూసినట్లుగా కన్న తల్లిదండ్రులు కూడా చూడరు. ఆ విధంగా వీరు వీరిని చూస్తున్నారు. సందేహం లేదు. యెంతో అప్యాయంగా చూస్తున్నారు. అనేకమంది రక్షణ యిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని పూనుకున్నటువంటి వాలంటరీ ఏఫర్ట్సుతో యెవరైనా వచ్చినవారుంటే దీనిని ప్రభుత్వ పరంగా ప్రిఫర్ చేస్తాను. కేంద్రప్రభుత్వం కూడా వాలంటరీ ఎఫర్ట్సుద్వారా యే కార్యక్రమం అయినా సాంఘిక సేవకు ప్రయత్నిస్తున్నటువంటి సంస్థలను వారు ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వం పెట్టినటువంటి యీ సంస్థలకు సహాయపడాలని, ప్రభుత్వం పెట్టిన పాలసీ ఉపయోగించుకొని వారి స్వార్థం పెంచుకొని, దురుద్దేశంతో వారు దీనిలో లాభం చేసుకుంటూ ఉంటే వారి మాట యేమిటి? ఇందులో ఉన్నటువంటి

సమస్య యిది. శ్రీనివాసులురెడ్డి గారు రైజ్ చేసినటువంటి విషయం వారిని ఊరు కోవడానికి, క్షమించడానికి వీలు లేదు. వారిని బయటపెట్టవలసిన అవసరం ఉంది. రెండవది వారిమీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. నేను రెండు విడదీసి చెబుతున్నాను. చర్య తీసుకోవడం ఒకటి, బయటపెట్టటం రెండవది. ఈ రెండు కలిపి జరగాలి. కనీసం ఒకటి అయినా జరుగుతుంది. ప్రజాస్వామ్యంలో ఏదీ జరగకుండా ఉండదని మనవిచేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఏదో కథ చెప్పుకుంటూ పైము కూడా లేదు. వేరేరిజల్యూషన్‌కూడా ఉంది. గవర్నమెంటు యే చర్య తీసుకోబోతోంది ? నేను కూడా వెళ్ళాను, చూసాను. ఏడ్చారు, ఏడ్చినవారిని తుడుస్తూనే ఉంటారు కాని అసలు యేమి చేశారో చెప్పమనండి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అది మమూలే. ఈవేళ దీనిని సీరియస్‌గానే తీసుకుంటున్నాను. ఎక్కడయినా సక్రమంగా నడవనటువంటి సంస్థ ఉంటే సీరియస్ మేటర్‌గా తీసుకుంటున్నాను. ఇంతవరకు మనము యిచ్చినటువంటి సహాయం నామ మాత్రమే. ఒక్కొక్క విద్యార్థికి 20 రూ.లు యిచ్చాము. 20 రూ.లతో ఒక్కొక్క బిడ్డను యెట్లా పోషిస్తారు ? కాని మ. ఉద్దేశం యేమిటంటే మేము యిచ్చింది 20 రూ.లు అయినా తాము కొంత పెట్టుకోవాలని యీ రెండు కలిపితే క్రియ అవుతుంది. కాని యిది చాలదంటే దీనిని డబుల్‌చేస్తూ 40 రూ.లు చేస్తూ యివ్వడం జరిగింది. ఇటువంటప్పుడు యిది సక్రమంగా జరగనప్పుడు, కొంతమంది స్వార్థపరులు జేబులు నింపుకోవడానికి దీనిని ఊరుకోవడానికి వీలులేదు. ఎవరయినా ప్రయివేటు యిండి విడ్యువల్ రికగ్నైషన్ కావాలని పెడితే దానికి ఒక ప్రొసీజర్ ఉంది. డిస్ట్రిక్టు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ వెడతారు. డి. ఇ. ఓ వెడతారు. వీరందరూ వెడతారు, ఇదయినా తర్వాత డి. పి. ఐ రికగ్నైషన్ పొందిన తర్వాత సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు డబ్బు మంజూరు చేస్తారు. పీరియాడికల్‌గా ఎవరు యినస్పెక్టుచేస్తే డి. ఇ. ఓ. వెడతారు. తహసిల్దార్ వెడతారు. ఈ రకంగా యీవేళ ఉన్నటువంటి యిన్‌స్పెక్షన్ పద్ధతి స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రయత్నం చేయాలి. ఇందులో యే లోపాలు ఉన్నాయో చెప్పారు. ఒక్క లోపము లేకుండా ఉండి ఆదర్శవంతంగా కొన్ని ఆర్ఫనైజులు ఉండే పద్ధతిలో కొంత ప్రయత్నం చేయాలి. ఈవేళ మనదగ్గర ఉన్న సమస్య యిదే అనుకుంటున్నాను. సిద్ధాంతరీత్యా ప్రభుత్వమే నడిపితే నాకు అభ్యంతరం లేదు. ప్రస్తుతంలో ప్రభుత్వం మాత్రం నడపడం యిది సాధ్యంకాదు. ప్రయివేటు ఎఫర్ట్సు వల్ల యిటువంటివి యేమైనా లోపాలు జరిగితే మాత్రం క్షమించకూడదు. ఇదే శ్రీనివాసులురెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానములో ప్రధానమైన భావం అని ఆ భావాన్ని పూర్తిగా అంగీకరిస్తూ యింత సదుద్దేశంతో యీ తీర్మానాన్ని ప్రవేశపెట్టి మొత్తం ప్రభుత్వం, మనందరి దృష్టిని మళ్ళించినందుకు దీనిలో ఉన్నటువంటి సంస్థలు ద్వారా అభివృద్ధి పెట్టేందుకు తప్పనిసరిగా యీ చర్చతో దోహదం చేస్తుందని మాట యిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, చాలామంది సభ్యులు పాల్గొనడం జరిగింది. ఒకరిద్దరు మినహా అందరూ కూడా యీ తీర్మానాన్ని బలపరచడం జరిగింది.

వారికి కృతజ్ఞతలు. తర్వాత కాంగ్రెస్ సంస్థ యొక్క ఉద్దేశ్యం వీలైనంతవరకు యిటువంటి సంస్థలన్నీ జాతీయం చేసుకుంటూ పోవాలనేది కాంగ్రెస్ యొక్క లక్ష్యం, సిద్ధాంతం ఖచ్చితంగా చెప్పాలి. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ లక్ష్యాన్ని ప్రభుత్వానికి నేను రికమెండ్ చేయడం అవసరం కనుక చేస్తున్నాను. కాంగ్రెస్‌యొక్క లక్ష్యాన్ని ఆచరణలో పెట్టమని అర్థిస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వమే కాదు, కాంగ్రెస్ లక్ష్యాలు, ఆదర్శాలు సిద్ధాంతాలతో సహా అమలు జరపవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉంది ఆ సిద్ధాంతపరంగానే సబ్సిడైజ్డు హాస్టల్సు పెట్టారు కాదంటారా? ఆ సిద్ధాంతపరంగానే రైల్వేలు అన్ని జాతీయం చేశారు కాదంటారా? సిద్ధాంతపరంగానే విమానసర్వీసులు, అన్నీ జాతీయం చేసారు కాదంటారా? బస్సు రూట్లు జాతీయం చేశారు కాదంటారా? ఇక అనాధశరణాలయాలు అన్నవి అనాధులు తల్లిదండ్రులు లేని వ్యక్తులు, అదేకాదు బ్రతకలేనటువంటి వ్యక్తులు నా అనేవాడు లేని వ్యక్తి, నా అనే ప్రభుత్వం వెనుక ఉంటే యెంత ధైర్యం వస్తుందో ఆలోచించండి. సిద్ధాంతపరంగా ఒక నిర్ణయం తీసుకోమని అర్థిస్తున్నాను. మనము వెనుకకు పోతామా, మరల యీ రైల్వేలు పెద్ద కంపెనీలకు యిస్తామా, మీరు సబ్సిడైజ్డు హాస్టల్స్‌కు సబ్సిడీ ఉపసంహరించి ప్రభుత్వపరంగా పెట్టిన హాస్టల్సు అంతా తిరిగి యీ హాస్టల్ మేనేజర్స్‌కు యిచ్చి వేస్తామంటారా? వెనుకడుగు ముందు, ముందడుగు వెనకకు వేస్తున్నామని మనము గుండెమీద చేయివేసుకొని ఆత్మపరిశీలన చేయవలసిన అవసరం లేదంటారా? ఒక సభ్యుడు చాలా విచారకరంగా, యీ తీర్మానాన్ని పెట్టినటువంటి సదుద్దేశం, మరి దురుద్దేశం నాకు ఆపాదించినట్లు యెక్కడో నాకు కనిపించింది. ఏ రాజకీయవాదినో యీ దృష్టిలో పెట్టుకొని యీ తీర్మానాన్ని నేను ప్రతిపాదించినట్లు యెవరో యెక్కడో యీ సభలోనే అన్నట్లుగా ప్రతిబింబం గోచరిస్తోంది.

12-10 p.m. కాంగ్రెసు సిద్ధాంత పరంగా ప్రతిపక్షం నుంచి ఇంత మంచి తీర్మానాన్ని ప్రతిపాదిస్తే దానికి ఏదో దురుద్దేశాన్ని ఆపాదించడం సహించరాని విషయం, ఎక్కడో వాకాడను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రం అంతా జాతీయం చేయాలనో లేక ఉపసంహరించమనో, క్రొత్తగా ప్రభుత్వం ఆర్ఫనేజెస్ పెట్టమనో తీర్మానం పెట్టారనుకోవడం కేవలం ఈ సభను మభ్యపెట్టడం కోసం, ఈ తీర్మానం ఉద్దేశాన్ని గొడ్డలిపెట్టు పెట్టడం కోసం చేసిన ప్రయత్నం, వేణుగోపాల్‌గారు యిచ్చిన రిపోర్టు ఏమయింది? అందులో రాజకీయ ఉద్యమం అనికూడా వుంది, ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు సెక్రెటరీ శంకరంగారు హానెస్టు ఆఫీసరు, వారిని వేయండి. శ్రీ వెంగళరావుగారు, శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగార్లు సరైన నిర్ణయాలు తీసుకుంటున్న వ్యక్తులు. ఈనాడు ఎడ్మినిస్ట్రేషన్ బ్రహ్మాండంగా వున్నదని పేరు తెచ్చుకున్న వ్యక్తులు, సాహసోపేతమైన ఒక చర్య తీసుకోమని అడుగుతున్నాను. జాతీయ భావంతో ప్రతిపాదించిన తీర్మానం యిది. వేణుగోపాల్‌గారి రిపోర్టు శంకరం గారికి యిచ్చి ఎంక్వయిరీ చేయమనండి, వారి రిపోర్టు తీసుకోండి దానిలో వున్న మంచిచెడ్డలు ఆలోచించి చేయండి కేవలం ఒక వ్యక్తిని దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదించిన తీర్మానం కాదు యిది. మంత్రిగారు ఎవరో కొద్దిమంది మంచి సంస్థలు నడుపుతుంటే మనం తీసుకోవడం మంచిది కాదు అన్నారు. ఎవరో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వాన్ని ప్రతిఫలం కోరకుండా

కేవలం సేవాదృక్పథంతో సమాజానికి సేవచేయాలని, తల్లిదండ్రులు లేని పసిబిడ్డలను పైకి తీసుకురావాలని, వారి భవిష్యత్తుకు మన సంస్థలలో నాందీప్రస్తావన కావాలని ప్రభుత్వం యిచ్చే 40 రూపాయలు అడగకుండా, జీవకారుణ్య సంస్థలుగా పది ఎకరాలు దాని పేర వ్రాసిపెట్టో, ఒక ట్రస్టు ఏర్పాటుచేసో, బ్రహ్మాండంగా నడిపితే, క్రమశిక్షణతో నడిపితే మంచిదే. అలాంటి సంస్థలు లేవని అనను ఎవరో ఒకరిద్దరు తప్పు చేసినంత మాత్రాన నూటికి నూరు సంస్థలు తప్పు చేస్తున్నాయని ఎవరూ అనరు కాని తప్పు చేసే వాళ్ళ మీద మనం ఏమి చర్య తీసుకోవాలి, చర్య తీసుకోకుండా ఉంటే ఎంతవరకు భావ్యంగా ఉంటుంది. సక్రమంగా నడవని వాటిని తీసుకుంటారా ? ఒకే గ్రామంలో మూడు అనాథ శరణాలయాలు వున్నాయంటే అవి కేవలం వ్యాపార సంస్థలుగా పెట్టుకున్నవే. ఒక్కొక్క గ్రామానికి వ్యక్తిని బట్టి 3 సంస్థలు యివ్వడం సమంజసమా అన్న విషయం క్లారిఫై చేయమని కోరుతున్నాను వేణుగోపాల్‌గారి రిపోర్టు పరిశీలించేందుకు శంకరంగార్ని వేస్తారా.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— శ్రీ శ్రీనివాసులురెడ్డిగారికి నేను ఒక హామీ యిస్తున్నాను. వారి ఉద్దేశాన్ని నేను శంకించలేదు చేసిన ప్రసంగంలో ధ్వని మాత్రంగా వారికి కనిపిస్తే మాత్రం దానిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం లేదు. వారు ఏ విశాల దృక్పథంతో, మానవతా దృష్టితో ఈ తీర్మానం తీసుకువచ్చారో ఈ చర్చనుకూడా దానికి మాత్రమే పరిమితం చేయాలి. ఏ సంస్థనయినా బాగా నడవక పోతే వాటిని తీసుకుంటాము. మొత్తం అన్నీ తీసుకోవడం అంటే బాగుండదు

శ్రీ జె. వెంగళరావు :— ప్రభుత్వం తీసుకుంటే బాగుంటాయి అనుకున్నాం ఒకసారి. విజయవాడ రోడ్డుమీద విక్టోరియా ఆర్ఫనేజి ఒకటి వుంది నిజాం కైమునుంచి వుంది ప్రభుత్వం నడుపుతున్నది. మనవాళ్లంతా కమిటీ సభ్యులే. మీరు ఒకసారి చూసిరండి. ఎంక్వయిరీ చేయాలన్నప్పుడు ముందు గవర్నమెంటు మేనేజ్మెంటు మీద కూడా ఎంక్వయిరీ చేయవలసి వుంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మూడు ఆర్ఫనేజస్ ఒక ఊరిలో ..

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— 3, 4 అన్నది విషయం కాదు. ఏదైనా ఒక ఆర్ఫనేజి బాగుందా లేదా, బాగా లేనప్పుడు చర్య తీసుకుంటారా అన్నది ప్రశ్న

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— విక్టోరియా ఆర్ఫనేజి నేను చూశాను. అదే పద్ధతిలో ప్రభుత్వం నడిపించాలని కోరుతున్నాను. అందులో ముస్లింలకు మసీదు, హిందువులకు మందిరం వున్నాయి. వాళ్లకు పెళ్లిళ్లు చేసి యిస్తున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— మీరు చూసి చాలా రోజులైంది. నేను ఇటీవలనే చూశాను. దానికన్నా ప్రయివేటువి బాగా నడుస్తున్నాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— మిమ్మల్ని తీసుకోమని అడగడం లేదు. సక్రమంగా నడవకపోతే వాటి సంగతి చూడమంటున్నాము.

శ్రీ జె. వెంగళరావు :— సక్రమంగా నడవకపోతే తప్పకుండా చర్య తీసుకొంటాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఈ పిల్లలు పెద్ద అయ్యాక వాళ్లకు పెళ్లిళ్లుకూడా చేసి, తర్వాత ఒక సంవత్సరంవరకు సుఖంగా ఉండేటట్లుగా అన్ని యిచ్చి పంపించాలి. పొరపాటు జరిగితే మీరు నడిపించాలని కాదు. ఒక కంక్లూజన్‌కు రమ్మని కోరుతున్నాము. ఆ పిల్లలు ఎలా వున్నారు. ఏమి చేస్తున్నారు. కొంత చూడండి. అవకతవకలు వుంటే చర్య తీసుకొనడానికి ప్రభుత్వం వప్పుకుంటే బాగుంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—ఎక్కడ పొరపాటు వున్నా ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను

12-20 P.m. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు యిచ్చిన హామీని పురస్కరించుకొని ఉపసంహరించుకొనే ముందు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మూడు ఆర్ఫనేజెస్ ఒక ఊరికే యిచ్చి మిగిలిన అనాధ బిడ్డల నోళ్లు కొట్టడం మంచిది కాదు. అవి ఉండాల్సిన చోట ఉండేటట్లు చేయండి వ్యాపారస్థులకు అవకాశం యివ్వవద్దని మనవి చేస్తున్నాను. మూడు ఆర్ఫనేజెస్ ఒకటి చేసే బదులు, నాలుగు తట్టుల తరలించండి అని విజ్ఞప్తి చేస్తూ నా అనధికార తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకుంటున్నాను.

Sir, I beg to move :

"That leave be granted to withdraw Non-official Resolution" which states that this House recommends to the Government to take over and run orphanages in the State".

Chairman : Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to withdraw the Non-Official Resolution", which states : "That this House recommends to the Government to take over and run orphanages in the State".

The Motion was adopted and the Resolution was with drawn

Non-Official Resolution (2)

re : Extending all Concessions to the Neo-Budhists on par with the Scheduled Castes :

Smt. J. Eshwari Bai :—Sir, I beg to move:

"That this House recommends to the Government to extend all concessions to the Neo-Budhists on par with the Scheduled Castes, in matters relating to education, job opportunities and assignment of Government lands".

Chairman :—Resolution **Moved,**

శ్రీమతి జె. ఈశ్వరీబాయి .— ఆంధ్రప్రదేశ్‌లో చాలమటుకు నియోబుద్ధిస్టుస్ ఉన్నారు. బుద్ధిజం అనేది ఒక రిలిజియన్ కాదు, క్రిస్టియానిటీ, హిందుయిజమ్, ఇస్లామ్ మాదిరి కాదు. ఈ నాడు మనము హరిజనులు హరిజనులు అని మనం పాట పాడుతూ ఉంటాము. చిన్న బిడ్డలు అయినా కూడ హరిజనులు అని దూరంగా ఉండాలి. పల్లెటూళ్లలో హరిజనులు దూరంగా ఉండాలి. 2500 సంవత్సరాల క్రితం బుద్ధుడు రివోల్ట్ ఎగైనెస్టు కాస్టిజమ్, అప్పుడు ప్రివెయిలింగ్‌గా ఉన్నదాని మీద తీసుకువచ్చాడు. హిందూయిజంకు దెబ్బ తగిలే లాగా ఉన్నదని దానిని అణగద్రొక్కారు. ఇపుడు అది హిందూ దేశంలో క్షీణించి పోయింది. కాని ఒకప్పుడు ప్రపంచంలో బుద్ధిజమ్ బాగా వ్యాపించింది. బాబాసాహెబ్ డా. అంబేద్కర్ కాస్టిజమ్ పోవాలి అని చాల స్ట్రగుల్ చేశారు. ఈ కాస్టిజమ్ పోగొట్టడానికి ఆయన ఏమి చేసినారంటే ఆయన స్వయంగా బుద్ధిజం తీసుకొన్నారు. హిందూయిజమ్‌లో ఉండి త్యాగం చేశారు. కాన్‌స్టిట్యూషన్ వ్రాసి మీ చేతిలో పెట్టారు. He is the architect of the Constitution. That is not an ordinary thing. He is a Buddhist. కాన్‌స్టిట్యూషన్‌లో రైట్స్ యిచ్చారు. ఆయన ఎంత స్ట్రగుల్ చేసినా కాస్టిజమ్ పోకుండా యున్నది. బుద్ధిజమ్ తీసుకొన్నారు. హిందువుగా పుట్టాము, బుద్ధిస్టుగా చచ్చిపోతాను అన్నారు. ఆయన ఉన్నప్పుడు బౌద్ధులు లక్షలలో ఉండేవారు. ఇప్పుడు మహారాష్ట్రలో కోట్ల ప్రజలు బౌద్ధమతం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నియోబుద్ధిస్టుస్ ...

శ్రీ జె. వెంగళరావు :— ఈ మధ్యలో ఎవరైనా తీసుకొన్నారా ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— వారు ఆ విధంగా ప్రామిస్ చేసేటట్లయితే ఈ అసెంబ్లిలో చెపుతున్నాను I am a Buddhist. వీరు ఎకానమికల్‌గా బాక్‌వర్డు కాబట్టి మహారాష్ట్ర గవర్నమెంటు దీనిని ఒప్పుకొన్నది. వారికి కన్‌సెషన్స్ యిస్తున్నది.

శ్రీ జె. వెంగళరావు:—కన్‌సెషన్ యిస్తే నేను కూడ తీసుకోడాని సిద్ధంగా ఉన్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఈ ప్రభుత్వం కూడ యివ్వాలి. మహారాష్ట్ర గవర్నమెంట్ అన్ని ఫెసిలిటీస్ యిస్తున్నది. ఎకనమికల్‌గా చాల వెనుకబడి ఉన్నారు. ఇప్పుడే పైకి వస్తున్నారు. నేను ఈ తీర్మానం ప్రభుత్వం ఒప్పుకుంటుందనే పెట్టాను, దీనిని ఒప్పుకుంటే చాల బాగా ఉంటుంది.

శ్రీ జె. వెంగళరావు :— ఇతర స్టేట్స్‌కు గవర్నమెంట్ ఆవ్ యిండియాకు వ్రాసి అక్కడ ఏ ఫెసిలిటీస్ యిస్తున్నారో తెప్పిస్తాము. అవి చూసిన తరువాత చేస్తాము. ఇప్పుడు విత్‌డ్రా చేసుకోండి. పెందలాడే వెళ్లిపోదాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— మహారాష్ట్రలో జరుగుతున్నది. అక్కడ ఏ [illegible] యిస్తున్నారో, షెడ్యూల్ కాస్టు వారికి ఏవిధంగా యిస్తున్నారో, యూనిఫార్మ్‌గా అన్ని కన్‌సెషన్స్ యివ్వాలి.

శ్రీ జె. వెంగళరావు :— గవర్నమెంట్ ఆఫ్ యిండియాకు వ్రాశాము. మహా
12-30 P.m. రాష్ట్ర గవర్నమెంట్‌కు వ్రాశాము. మేము దానికి వ్యతిరేకం కాదు. అవి వచ్చిన తరువాత చూద్దాము. ఇప్పుడు విత్‌డ్రా చేసుకోండి. పెండలాడే వెళ్లి పోదాము.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్ష మహాశయా, ఇది చాల చిన్న తీర్మానం, హిందు మతం ప్రకారం చిన్న కులాలు పెద్ద కులాలు చాల ఉన్నాయి. బౌద్ధ మతం ప్రకారం కులాలు లేవు. చాల కాలం క్రితం బుద్ధుడు ఆ కాలంలో ఉన్నటువంటి అక్రమాలను ఎదుర్కోడానికి తాను ఈ మతాన్ని సృష్టించాడు. అది బౌద్ధమతం, ఇండియాలోనే కాకుండా ప్రపంచంలో చాల భాగం వ్యాప్తి చెందినది, చాల విప్లవాత్మకమైనటువంటి దృక్పథం. ఆ రోజులలో ఆ మాట ఉపయోగించారో లేదో తెలియదు గాని బౌద్ధ మతం విప్లవాత్మకంగా బ్రహ్మాండమైన మార్పు. హేతువాదంతో కూడిన మార్పు కోరే ఉద్దేశ్యంతో తెచ్చారు. మనిషియొక్క సత్ప్రవర్తన మీద ఆధారపడిన మతం బౌద్ధ మతం. అన్ని మతాలలోను ఇది ఇమిడి ఉన్నప్పటికి బౌద్ధ మతంలో ఇది ప్రధానమైన విషయం. మనిషి సత్ప్రవర్తకుడుగా ఉండాలని చెడ్డ చేయకుండా మంచినే చేస్తూ ఆదర్శవంతంగా ఉండాలని మనస్సులోను వాక్కులోను ఆచరణలోను మంచిగా ఉండాలనేది బౌద్ధ మతం బోధిస్తుంది. తెలియని విషయాలు గురించి కాని మూఢ విశ్వాసాలు గురించి కాని చాందస భావాలు కాని లేకుండా బౌద్ధ మతం ప్రబోధించినది. చాందస భావాలతో కూడిన హిందూ మతాన్ని సంస్కరించాలనే ఉద్దేశంతో వచ్చిన మతం బౌద్ధ మతం. కాలక్రమేణా మతాలు వాటి స్వరూప స్వభావాలు మారిపోయాయి. రాజకీయ వ్యవస్థలు, రాజకీయ దృక్పధాలు ఏర్పడ్డాయి. మనిషి మరొక మనిషిని పాడు చేయకూడదని కించపరచకూడదనే భావాలు వచ్చాయి. ఇంకా పై స్థాయికి వెళ్ళి మానవుల మధ్య అంతరాలు లేకుండా చేయాలనే ధోరణులు వచ్చాయి. హిందూ మతం చాలామందిని మానవత్వం నుంచి దూరం చేసింది. కొందరిని తక్కువ కులాల వారిగాను అంటరాని వారిగాను చేసి ఎవరో దైవాంశ సంభూతలే మా మతంలో ఉండాలన్నట్లు హిందూ మతం వ్యవహరించింది. వాస్తవానికి చూస్తే ఆస్థిపాస్తులు లేనివారందరూ అంటరాని వారే. డబ్బున్న వారి చేతులలో మెలిగేవారే అది అట్లా ఉండగా, కులంపేరుతో అంటరానివారిని కొందరిని ఏర్పరచి వారికి నికృష్టమైన జీవిత విధానాన్ని ఏర్పాటు చేసినది హిందూ మతం, దీనిపై మార్పు రావలసి ఉంది. ముఖం మీద ఉమ్మి వేస్తే అయ్యో, పాపం అన్నట్లు ఏవో కొన్ని కన్సెషన్సు ఇస్తున్నాం. ఇదేదో రాజకీయ ధోరణిలో చేస్తున్న పనులు. అట్టడుగున ఉన్న వారికి కన్సెషన్సు ఉండ వలసిందే. కాదని కాదు, ఎంత చదువుకున్నా ఎంతటి ఉన్నత పదవిలోనికి వెళ్ళినా, తక్కువ కులం వాణ్ణి అని ఈసడించుకునే పరిస్థితి ఇంకా పోలేదు. మిగతా వాళ్ళతో సమానంగా భావించినా అదికూడా కన్సెషనుగా భావిస్తున్నారనే బాధ తప్పడం లేదు. ఇటువంటి దురదృష్టకరమైన వాతావరణంలో మనం ఉన్నప్పుడు కొంత మంది హిందూ మతం నుంచి క్రైస్తవ మతానికో మరొక మతానికో వెళ్ళటం జరిగింది. హిందూ మతంలో ఉన్న క్రూరత్వాన్ని తప్పించుకుని మానవత్వం కోసం బౌద్ధం వెళ్ళిన ఈ ప్రయత్నం నేను హర్షిస్తున్నాను రాజకీయంగా ఆలోచించి అట్టడుగున

ఉన్న వారికి కన్సెషన్స్ ఇస్తున్నాము మనం ఎంత కాలం బ్రతుకుతామో తెలియదు కాని ఒక మంచి ఉద్దేశంతో కులతత్వాలు, వ్యత్యాసాలు లేని సమాజం వచ్చేలోపుగా తాత్కాలికంగానైనా ఉపశమనం కలగడానికి జబ్బు చేసిన వారికి మందు వేసినట్లు ఈ కన్సెషన్స్ ఇస్తున్నాం. సదుద్దేశంతో జరుగుతున్న విషయం. నేను కాదనను. ఇంకా దీనిని ఎక్స్‌టెండ్ చేయాలని అడుగుతున్నాం. లక్షాధికారి కావచ్చును, కోటీశ్వరుడు కావచ్చును, మంత్రి గావచ్చును, శాసన సభ్యుడు కావచ్చును — ఎవరైనా కులం యొక్క మచ్చను అనుభవిస్తున్నాడు. చాలా సందర్భాలలో నేను సభలో మాట్లాడినప్పుడు ఈ సంస్కరణ గురించి మీకు తెలియదు. మార్క్సిజం చెప్పడానికి దీనికి తేడా ఉంది. దీనిని అవగాహన చేసుకోవాలని చెప్పడం జరిగింది. కుల తత్వం ముద్ర అంతా బలంగా ఉంది. డా. అంబేడ్కర్ మహా నాయకుడు హిందూ మతాన్ని సంస్కరించడం వల్ల లాభం లేదని ఆయన అనుకున్నాడు అట్టడుగున ఉన్న వారు, కులం పేరుతో అంటరానివారుగా నికృష్ట జీవితం గడుపుతున్నారు. హిందూ మతంలో అగౌరవం పొందుతున్నవారు ఇటువంటివారందరూ బౌద్ధ మతం స్వీకరించాలని అన్నారు అదికూడా మంచిదే ~~ఆ ...~~ మనిషికి ఆత్మ గౌరవం పోతున్నది అనుకునేటప్పుడు, ఏ మనిషికైనా ఎక్కడ ఉన్న వారికైనా ఆత్మ గౌరవం ~~...~~ ప్రధానమైనది కనుక దానిని రక్షించుకోడానికి ఇతరులకు హాని కలుగకుండా ఏర్పాటు చేసుకునే విధానం అది. చాలామంది షెడ్యూల్డు కులాలవారు బౌద్ధులు అవుతున్నారు ఆర్థికంగా అట్టడుగునవున్న షెడ్యూల్డు కులాల వారికి ప్రభుత్వం కన్సెషన్సు ఇస్తున్నది. ప్రభుత్వం ఇన్ని ఆర్డినెన్సులు చేస్తున్నదికదా ఒక ఆర్డినెన్సు ఎందుకు చేయకూడదు? హిందూ మతాన్ని రద్దు చేసామని ఒక ఆర్డినెన్సును, ఈ ఎమర్జెన్సీలో ఎన్ని ఎమర్జెన్సీలు ఉన్నా ... కావలెందే అనుకుంటాను. చేసినట్లయితే చాలా సంతోషిస్తాను. బాబాలు, ఋషులు దేశాన్ని అధోగతికి తెస్తున్నప్పుడు దానికి ఎదురు చూసి ప్రయోజనం లేదు. రాజకీయ వాదులను ఒక బ్రహ్మాండమైన సమస్య ఎదుర్కొంటున్నది. మానవుడు మానవునిగా చూడబడడానికి ఈ తీర్మానాన్ని అంగీకరించాలని కోరుతున్నాను. ఆత్మ గౌరవం నిలుపుకోడానికి బౌద్ధులుగాను క్రైస్తవులుగాను వెళ్ళిన షెడ్యూల్డు కులాల వారికి ఆ కులాలలో ఉంటున్న వారికిచ్చే సౌకర్యాలు ఎక్స్‌టెండు చేయాలని కోరుతున్నాను. బహు బౌరవ గలిగిన వెంగళరావుగారు ఇటువంటి వారందరికి బాక్‌వర్డు క్లాసెస్‌కు ఇచ్చే సౌకర్యాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— వారిని బాక్‌వర్డు క్లాసెస్ క్రింద గుర్తించాలంటారా?

శ్రీ సి. వి. కె. రావు :— ఈశ్వరీబాయి గారికి ఏది అంగీకారమైతే అది చేయండి.

కుమారి ఎమ్. కమలమ్మ :— నేను ఉపన్యాసం చేయదలచుకోలేదు. ఒక్క ... అడుగదలచుకున్నాను. కుల భేదాలు పోవాలనే విషయంలో ఇప్పుడు మాట్లాడిన వారెవ్వరికి మేము తీసిపోము. మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాం. మన ఆంధ్ర ప్రదేశ్‌లో బౌద్ధులుగా మారిన షెడ్యూల్డు కులాల వారి సంఖ్య ఎంత మంది ఉంటుందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానంతో సరిపోతుంది. వారిని దయచేసి తీర్మానం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—మహారాష్ట్రలో ఉన్న పద్ధతి ఏదో తెలుసుకుని దానిని బట్టి చేస్తాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, సోషల్ వెల్ఫేరు మంత్రిగారు మహారాష్ట్రలో ఏ విధంగా చేస్తున్నారో తెలుసుకుని బౌద్ధులకు ఆ విధంగా ఇక్కడ షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి చేస్తామని ఒప్పుకున్నారు కనుక అక్కడ వారు ఇస్తున్నప్పుడు వీరు కూడా ఇస్తారు కనుక నేను నా తీర్మానాన్ని ఉపసంహరించుకునేందుకు పర్మిషన్ కోరుతున్నాను.

Smt. J. Eswari Bai :—I beg to move:

"That leave be granted to withdraw the following non-official resolution.

"That this House recommends to the Government to extend all concessions to the Neo Budhists on par with the Scheduled Castes, in matter relating to education, job opportunities and assignment of Government lands".

Mr. Chairman :—Motion moved.

The question is:

That leave be granted to withdraw the following non-official resolution:

"That this House recommends to the Government to extend all concessions to the Neo-Budhists on par with the Scheduled Castes, in matters relating to education, job opportunities and assignment of Government lands".

The Motion was adopted and leave granted to withdraw the Non-official resolution.

12-40 p.m. Mr. Chairman :—The House now stands adjourned till 8-30 a.m. on Monday, the 26th July, 1976.

(The House, then adjourned till 8-30 a.m. on Monday, the 26th July, 1976).